సంపుటి : 78 సంచిక : 27 పుటలు : 52

జాగృతి

కలి 5128 - శ్రీ పరాభవ వైశాఖ శుద్ధ తదియ
20-26 ఏప్రిల్ 2026
వెల : ₹20/-

సమాజానికి స్ఫూర్తి కందకుర్తి

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

కందకుర్తిలో డాక్టర్ మోహన్ భాగవత్

స్కంద, విఠలేశ్వర, కేశవ మందిరాల సందర్శన

ఆర్ట్ గ్యాలరీ పరిశీలన



సందర్శకుల పుస్తకంలో
తన అభిప్రాయలను రాస్తున్న దృశ్యం

కందకుర్తి సభా ప్రాంగణంలో అశేష జనవాహిని

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి :	అసోసియేట్ ఎడిటర్	-
సబ్ ఎడిటర్ :	సంప్రదింపులకు	9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

సనాతన స్ఫూర్తి ఒక సాంస్కృతిక సైన్యమై ఆవిర్భవిస్తే, భారతీయ ప్రాచీనత ఆధునిక యుగంలో పల్లె పల్లెలో పరిమళిస్తుంది. డాక్టర్ కేశవ బలిరామ్ హెడ్గేవార్ నవ నాగరికత పేరిట పశ్చిమ దేశాలు మన దేశంపై రుద్దిన విధ్వంసక నాగరికతను సవాలు చేశారు. రాక్షస మూకలైన అనేక జాతులతోపాటు ధర్మగంటలు మోగని దుర్గం వంటి బ్రిటీష్ వలసవాదాన్ని నిరసించారు. అది ఏర్పరచిన విషబీజాల ద్వారా మొలకెత్తిన విఘటన భావాలను తుదముట్టించే పరుసవేదిని కనిపెట్టారు అగ్నిసరస్సులో వికసించిన విద్యుత్‌తేజం హెడ్గేవార్. ప్రళయ సమానమైన వలసవాదాన్ని పద్ధతిగా నిర్మూలించాలని తన అనుభవం ఆధారంగా ఒక దీర్ఘకాలిక పథక రచన చేసిన ధన్యజీవి హెడ్గేవార్.

ఉద్యమాలు, హింసామార్గాన్ని ఆశ్రయించి వలసవాద ప్రభుత్వాన్ని తరిమేయవచ్చు లేదా అదే పలాయనం చిత్తగించేలా చేయవచ్చు. కానీ, అది వదిలిపోయే విషతుల్యమైన సాంస్కృతిక వలయాన్ని ఛేదించడం అసాధ్యమని ఆనాడే గ్రహించగలిగిన ద్రష్ట హెడ్గేవార్. దూరదృష్టి, ఖచ్చితమైన అంచనా, సామాజిక జీవితంపై అవగాహన పుష్టిగా ఉన్న తపస్వి డా. కేశవ బలిరామ్ హెడ్గేవార్.

యవ్వన ప్రాయంలో బాల గంగాధర్ తిలక్ ప్రభావంతో జాతీయోద్యమంలో దూకినా... కలకత్తాలో విప్లవోత్తేజంతో యువ విప్లవకారులతో చురుగ్గా పనిచేసినా... తర్వాత కాలంలో... రాజకీయ, విప్లవ ఉద్యమాలకు ఉన్న పరిమితిని గుర్తించి సరికొత్త మార్గాన్వేషణకు బయలుదేరిన రుషితుల్యులు డాక్టర్ హెడ్గేవార్. ఎన్నడూ ఎవరి పొగడ్తను, ప్రచారాన్ని హెడ్గేవార్ కోరుకోలేదంటారు... హెడ్గేవార్ జీవిత కృషిపై పుస్తకం రాసిన రాకేష్ సిన్హా పదహారేళ్ల ప్రాయంలోనే స్వదేశీ 'దేశబంధు సమాజ్' పేరిట ఒక సంవాద బృందాన్ని ఏర్పాటు చేసి వర్తమాన రాజకీయ స్థితిగతులను చర్చించారాయన.

ఏ వ్యక్తికైనా జీవితం సార్థకత అతను ఎంత కాలం జీవించారన్నదానిపై ఉండదు. ఏమి సాధించారన్న దానిపైనే ఉంటుంది. డాక్టర్‌జీ తన ఆలోచనల ద్వారా తన పనుల ద్వారా, ఎంచుకొన్న జీవన విలువల ద్వారా మన దేశాన్ని, మన సంస్కృతి

శాలివాహన 1948 శ్రీ పరాభవ వైశాఖ శుద్ధ తదియ

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

సమాజానికి స్ఫూర్తి కందకుర్తి

ధారావాహిక నవల

32 **గణపతిదేవుడు**

- మత్తి భానుమూర్తి

20లో

ముఖాముఖి

భారతీయ విలువల్లో ఉన్నతులు వనవాసీలు

28లో

జాగృతి

సంపాదకీయం

యుగద్రష్టకు వినమ్ర ప్రణామం

నాగరికతలను దానికి గుర్తింపునిచ్చే విలక్షణమైన అంశాలను సంఘటన అనే సూత్రంలో అభివ్యక్తం చేశారు. దానికి ఆయన ఆర్ఎస్ఎస్ అని పేరు పెట్టారు. సంఘాన్ని ప్రారంభించాక కేవలం 15 సంవత్సరాలే జీవించినా దేశహితానికి, సంఘకార్యానికి మధ్య సజీవ సంబంధాన్ని ఆయన నెలకొల్పారు. అందువలననే సంఘం ప్రారంభించాక కూడా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. ఆయన జీవితంలోని ఈ శ్రేష్ఠత్వాన్ని, ఆలోచనలలోని పవిత్రతను, సమర్పణ భావాన్ని ఈ సమాజానికి అందించారు. మృత్యువు ఆయన నశ్వరమైన ఈ శారీరాన్ని మాత్రమే విడదీయగలిగింది. కాని ఆయన ఆలోచనలు మూర్తిత్వాన్ని సంతరించుకొన్నదై సంఘ శక్తి రూపంలో సమాజ జీవితంలోనూ విడదీయరాని అంశాలుగా రూపుదిద్దుకొన్నాయి. అవి నానాటికీ వృద్ధి చెందుతూ ప్రభావవంతంగా వెలుగొందడం ఈ శతాబ్ది వేళ సమాజమంతా గమనిస్తున్నది.

హెడ్గేవార్ పుట్టింది నాగ్‌పూర్‌లో అయినా...వారి పూర్వీకులది నిజామాబాద్ జిల్లాలోని గోదావరి నదీ (త్రివేణి సంగమ) తీరంలో గల చారిత్రక గ్రామం కందకుర్తి. ముస్లిం దండయాత్రలను, వారిని ప్రతిఘటించిన దేశభక్త పాలకులను చూసిన గ్రామమది. ఛత్రపతి శివాజీ మహారాజ్, ఆయన ఆధ్యాత్మిక గురువు సమర్థ రామదాసు కూడా కందకుర్తి గ్రామాన్ని సందర్శించారని చరిత్ర చెపుతుంది. రాణీ అహల్యాబాయి హోల్కర్ కొంతకాలం కందకుర్తిలో విడిది చేశారని ప్రతీతి.

కందకుర్తి గ్రామ చారిత్రక ప్రాధాన్యతను మన పాలకులు గుర్తించలేదు. అక్కడి చరిత్ర ఆధారాలను నిర్లక్ష్యం చేశారు. స్థానిక ప్రజలు, స్వయంసేవకుల పూనికతో 32 సంవత్సరాల క్రితం డా. కేశవ బలిరాం హెడ్గేవార్ పూర్వీకులకు చెందిన చిన్నపాటి స్థలంలో వారి పేరుతో స్మృతిమందిరం నిర్మించారు. ఐచ్ఛికంగా నిర్మించిన స్మారక కేంద్రాన్ని మరింత విస్తారించాలని ఆర్ఎస్ఎస్ సంకల్పించింది.

కేవలం స్వయంసేవకులే కాదు దేశ ప్రజలు స్మారక పొందేలా, హెడ్గేవార్ చేసిన సేవలు తెలుసుకునేలా, మన సాంస్కృతిక గతాన్ని అవగతం చేసుకునేలా ఓ మహత్తర స్మారక కేంద్రాన్ని నిర్మించాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్ణయించడంతో సేవాభారతి ఆధ్వర్యంలో ఈ నిర్మాణ కార్యక్రమం కొన్నేళ్ల క్రితం మొదలై ఈ ఏప్రిల్ 11న పూర్తయింది.

కందకుర్తి గ్రామంలో నిర్మించిన కేశవ స్మారక మందిరాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్‌సంఘచాలక్ శ్రీ మోహన్ భాగవత్ ప్రారంభించారు. భవిష్యత్ తరాలకు డా. హెడ్గేవార్ చరిత్ర-కృషి తెలియాలని మోహన్ భాగవత్ ఈ సందర్భంగా అన్నారు. భాష, కులం, ప్రాంతం అనే భేదభావాలను తొలగించాలని పిలుపునిచ్చారు.

ఈ స్మారకమందిరం భారతీయ యువతకు ఏకైక ఆలంబన.

ఉగ్రవాదం, తీవ్రవాదం, విశృంఖలత పేట్రేగిపోతున్న వేళ డా. హెడ్గేవార్ భారత విద్యార్థి, యువతకు ఏకైక ఆలంబన. ఒక సాంస్కృతిక ఆశ్వాసన, సనాతన స్మారక, జాతీయ భావనల మేళవింపుగా హెడ్గేవార్ కృషి కొత్త తరానికి అర్థం కావడంలో కందకుర్తిలోని కేశవ స్మారక మందిరం విశేషమైన పాత్ర పోషిస్తుంది. గాఢమైన జాతీయవాదాన్ని, ప్రబలమైన దేశభక్తిని, సమున్నతమైన సమరసత సందేశాన్ని అందించి, దేశ యువతను..సేవాభావం వైపు నడిపించగలిగేదిగా ఈ మందిరం నిలుస్తుంది. సంఘ శతాబ్ది వేళ రూపుదిద్దుకొన్న ఈ మందిరం కేవలం ఒక పర్యాటక ప్రదేశంలా కాకుండా... మన ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లో దేశభక్తి తాదాత్మ్యాన్ని పెంపొందిస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

40లో

కథ

పురస్కారం

- పైడిపాల



చొరబాటుదార్లకు భారత్ ధర్మసత్రం కారాదు (జాతీయం) - 12
భాగ్యనగరంలో లవ్ జిహాద్ (తెలంగాణ) - 14
వికసిత భారత్ బీజేపీ పరమ లక్ష్యం (ఆంధ్రప్రదేశ్) - 16
పశ్చిమాసియాలో మరింత సంక్షోభం తప్పదా? (అంతర్జాతీయం) - 24
చందన ప్రియుడికి వేనవేల జోతలు (ప్రత్యేక వ్యాసం) - 26
అవసరమైన చెడుతో అనర్థాలు (హితవు) - 32
గ్రామ చరిత్రలే దేశ సమగ్ర చరిత్రకు మూలం (గళమెత్తిన గతం) - 34
నక్సల్ రహిత భారత్ సాకారం (సౌరమానం) - 36
ఐపీఎల్‌లో 'సూర్యవైభవం'...! (క్రీడ) - 43
నిరాశపర్చిన 'డెకాయిట్' (సినిమా) - 50

సమాజానికి

కందకుర్తిలో కేశవ స్మృతి మందిరం ప్రారంభోత్సవంలో డాక్టర్ మోహన్ భాగవత్ ప్రసంగం..

నాగపూర్‌లో జన్మించి యుగాలకు సరిపడ కార్యాన్ని ప్రారంభం చేసినటువంటి డాక్టర్ కేశవ బలిరాం హెడ్గెవార్ (డాక్టర్జీ) పూర్వీకుల గ్రామం కందకుర్తి అని మనందరికీ తెలుసు. వారు నాగపూర్‌లో జన్మించి, అక్కడే సంఘకార్యాన్ని ప్రారంభించారు. మొదటగా సంఘ కార్యకర్తలను అక్కడే తయారుచేశారు. కనుక అక్కడ స్మృతి మందిరం ఉంది. అదేవిధంగా కందకుర్తి డాక్టర్జీ పూర్వీకుల గ్రామం కాబట్టి ఇక్కడ కూడా వారి స్మారక మందిరం ఉండాలని అనుకోవడం ఇక్కడి ప్రజలకు, స్వయంసేవకులకు కూడా సహజమే. అందుకే 32 సంవత్సరాల క్రితం సంకల్పించుకొని సరిగ్గా ఇదే తేదీన (ఏప్రిల్ 11) చిన్న స్మృతిమందిరం నిర్మాణం చేశారు. అదేవిధంగా దాన్ని పునర్నిర్మాణం చేసుకున్నటువంటి రోజు కూడా ఏప్రిల్ 11 కావడం యాదృచ్ఛికమే.

మరో విషయం కూడా ఇక్కడ యాదృచ్ఛికంగా అనిపిస్తుంది. ఈ స్మారక మందిరంలోని ఆర్ట్‌గ్యాలరీలో ఓ చిత్రాన్ని చూశాను. అందులో గరుత్మంతుడు తన తల్లి అయిన వినతను దాస్యం నుండి విముక్తి చేయడానికి అమృతం తీసుకువచ్చి ఉంచిన ప్రదేశం కందకుర్తి అని ఇప్పుడే తెలిసింది. పురాణాన్ని అనుసరించి గరుత్మంతుని సవతి తల్లి కద్రువ పన్నిన ఒక కపట పన్నాగంవల్ల తల్లి వినత కద్రువకు దాసిగా మారుతుంది. కొంతకాలం తపస్సు అనంతరం వారిరువురికి దేవుడు వరాలివ్వడం జరిగింది. కద్రువు తనకు వెయ్యి మంది సంతానం కావాలని కోరుతుంది. ఆ కోరిక ఫలించి వెయ్యి గుడ్లను పొదుగుతుంది. ఆరు నెలల్లో అవి సర్పాలుగా భూమిపై సంచారం చేయడం మొదలుపెట్టాయి. అదే విధంగా ఇటువైపు వినత కేవలం తనకు గొప్పవారుగా ఉండే ఇద్దరే సంతానం చాలని వరమడుగుతుంది. ఆ విధంగానే వరం పొందిన వినత సంతానం పొందలేదు (గుడ్లు అంత త్వరగా పొదగలేదు). శిశువు త్వరగా బయటికి రాకపోవడంతో వినత బలవంతంగా ఒక గుడ్డుని చీల్చే క్రమంలో అందులో ఉన్నటువంటి సంతానం అంగవైక్యల్యంతో జన్మించినా గొప్ప తేజస్సుతో ఉన్నాడు. ఆ తదుపరి అతడు పెరిగి పెద్దయి సూర్యుని రథసారథిగా మారాడు. కానీ తల్లి వినతకు సందేశాన్ని ఇస్తూ నేను సూర్యభగవానుడికి సారథిగా ఉంటూ నా బాధ్యతను నిర్వహిస్తాను. కానీ తర్వాత వచ్చేటటువంటి నా సోదరుడు నిన్ను దాస్యం నుండి విముక్తి చేస్తాడు, తొందరపడి గుడ్డును విచ్ఛిత్తి చేయద్దు అని అంటాడు. అలా 12 సంవత్సరాల తర్వాత రెండవ సంతానంగా పుట్టినటువంటి వాడే గరుత్మంతుడు. ఈయన బలవంతుడు. ఆకాశంలో విహరించే సామర్థ్యం కలిగిన వాడు. ఇతను పెరిగి పెద్దాయ్యాక తల్లి దాస్యాన్ని కనుక్కొని కద్రువతో

ప్రసంగిస్తున్న పరమ పూజనీయ సర్‌సంఘచాలక్ శ్రీ మోహన్ భాగవత్, ముఖ్య అతిథి Executive Chairman of Cyient బీవీఆర్ మోహన్‌రెడ్డి, ఎన్‌సీసీ డైరెక్టర్ ఏవీఎన్ రాజు, సీబీఆర్ ప్రసాద్, క్షేత్ర సంఘచాలక్ దూసి రామకృష్ణ, కేశవ స్మృతి మందిర్ అధ్యక్షులు చామకూర సుధాకర్‌రెడ్డి

స్మృతి కందకుర్తి

దాస్యానికి నివారణోపాయాన్ని అడుగుతాడు. ఆమె అసాధ్యమైనటువంటి కోరికను వెలిబుచ్చుతూ, అమృతకలశం తెచ్చి ఇచ్చినట్లయితే నీ తల్లి దాస్యాన్ని విముక్తం చేస్తాను అని చెబుతుంది. వెంటనే తల్లి కొరకు స్వర్గానికి వెళ్లి దేవతలతో పోరాడి అమృత కలశాన్ని భూమి పైకి తీసుకొచ్చి ఉంచిన స్థలమే మన కందకుర్తి. అలా తీసుకొచ్చిన తర్వాత తన సవతి తల్లి కద్రువకి ఇచ్చి తల్లికి దాస్య విముక్తి గావించాడు. ఈ పోరాటంలో అమృతాన్ని తీసుకొచ్చే క్రమంలో చివరకు విష్ణుమూర్తి కూడా ఈయన పోరాట పటిమను గమనించి తనకు వాహనంగా చేసుకొంటాడు.

అదేవిధంగా దాస్య శృంఖలాల నుండి భరత మాతను విముక్తి చేయాలని సంకల్పించుకున్నటువంటి వ్యక్తి డాక్టర్ కేశవరావు బలిరామ్ హెడ్గేవార్. వీరు పెరిగి పెద్దయ్యాక ఆనాడు తల్లి (భారతమాత) దాస్య విముక్తి కోసం జరుగుతున్న అన్ని మార్గాల్లో ప్రయాణించసాగారు. తదనుగుణంగా ఆనాటి విప్లవ వీరులతో కలిసి చురుకుగా పనిచేశారు. స్వాతంత్ర పోరాటం కోసం జరిగిన ఇతర ఉద్యమాలలో నిర్విరామంగా కృషి చేశారు. వారి ఆసక్తి, శ్రద్ధ, దేశం పట్ల ఉన్నటువంటి సత్యనిష్టను అందరూ గుర్తించడం మొదలుపెట్టారు. ఏ ఉద్యమంలో పనిచేసినా అత్యంత ప్రామాణికతతోనే పనిచేశారని, ఎక్కడికి వెళ్లినా, ఎవరిని అడిగినా వాళ్లందరు డాక్టర్జీ సద్గుణమైన ప్రామాణికత గురించే మొదట చెప్పేవారు. డాక్టర్జీ కాలంనాటి స్వయంసేవకులు వారి స్నేహశీలత గురించి గొప్పగా చెప్పుకునేవారు. ఇదే విషయాన్ని గుర్తుచేస్తూ, కలకత్తాకు చెందిన రాస్‌బిహారీ బసు అనే రచయిత తను రాసిన మూడు పుస్తకాలలో డాక్టర్జీ గురించి వ్రాస్తూ : 'హెడ్గెవార్ అనే యువకుడు నాగపూర్ నుండి వచ్చాడని, అత్యంత ప్రామాణికతతో పనిచేసే కార్యకర్త' అని ఉటంకించాడు. ఏ పనిని చేపట్టినా తను, మన, ధన పూర్వకంగా డాక్టర్జీ పనిచేసేవారు.

మన దేశంపైకి ఆంగ్లేయులే కాదు, అంతకు ముందు అనేకమంది దండెత్తి వచ్చారు. వారు మనల్ని బానిసలుగా చేసి దోచుకున్నారు. స్వాతంత్ర్యం ఏదో రకంగా, తప్పనిసరిగా వస్తుంది కానీ స్వాతంత్ర్యం అనంతరము తిరిగి మనం దాస్యంలోకి వెళ్లకుండా ఏ విధంగా జాగ్రత్తపడాలి అనేటటువంటి ఆలోచన

ఏ ఉద్యమంలో పనిచేసినా అత్యంత ప్రామాణికతతోనే పనిచేశారని, ఎక్కడికి వెళ్లినా, ఎవరిని అడిగినా వాళ్లందరు డాక్టర్జీ సద్గుణమైన ప్రామాణికత గురించే మొదట చెప్పేవారు. డాక్టర్జీ కాలంనాటి స్వయంసేవకులు వారి స్నేహశీలత గురించి గొప్పగా చెప్పుకునేవారు. ఇదే విషయాన్ని గుర్తుచేస్తూ, కలకత్తాకు చెందిన రాస్‌బిహారీ బసు అనే రచయిత తను రాసిన మూడు పుస్తకాలలో డాక్టర్జీ గురించి వ్రాస్తూ : 'హెడ్గెవార్ అనే యువకుడు నాగపూర్ నుండి వచ్చాడని, అత్యంత ప్రామాణికతతో పనిచేసే కార్యకర్త' అని ఉటంకించాడు.

డాక్టర్ హెడ్గెవార్ మనసులో నిరంతరం మెలుగుతూ ఉండేది. ఇదే ఆలోచనలో నుండి పుట్టినదే ఆర్ఎస్ఎస్.

మన సమాజం భిన్నత్వంలో ఏకత్వాన్ని అనుభూతి చెందుతూ వచ్చింది. మన దేశంలో వేషభాషల్లో, పూజాపద్ధతులలో, ఆహారపు అలవాట్లలో భిన్నత్వం ఉన్నప్పటికీ మనమందరం ఒకటే అనే అనుభూతిని చెందుతూ వచ్చాం. కాలక్రమంలో భాష, ప్రాంత, కులభేదాలతో ఐకమత్యాన్ని కోల్పోయాం. ఈ బేధాలను తొలగిస్తూ అందరినీ ఏకం చేసేటటువంటి సూత్రం హిందుత్వం మాత్రమేనని తెలుసుకొని హిందువులమందరం ఐక్యంగా ఉండాలని చెప్పే మన మూలసూత్రం గురించి ప్రయత్నం కొన సాగించడం ప్రారంభించారు డాక్టర్జీ.

మనం కోట్లాదిమంది ఉన్నప్పటికీ విదేశీయుల ద్వారా దెబ్బలు తిని ఒంటరివారమయ్యాం. అలాంటి సమాజం భయానికి లోనవుతుంది కాబట్టి బల సంపన్నులుగా మారాలి అనుకున్నప్పుడు ఐకమత్యంతో కూడిన సమాజం కావాలి. ఈ బలసంపన్నతతో వారు కలిసి ఉండాలి కానీ ఇతరులను బయటపెట్టటానికి కాదు. అందుకనే శీల సంపన్న సమాజం తయారు కావాలి. అటువంటి మేటి సమాజాన్ని నిర్మాణం చేయాలని డాక్టర్జీ దృఢదీక్షను పూనారు. దీని కోసం జ్ఞానం కావాలి. దానిని సంపాదించడానికి డాక్టర్జీ తపస్సు చేశారు. ఇది త్వరగా పూర్తయ్యే పని కాదు, సమయం పడుతుంది. అయితే నిరంతర తపస్సు వల్లే సమాజాన్ని పూర్తిస్థాయిలో పరిపుష్టంగా నిర్మాణం చేయాలని అనుకున్నారు. వారిలో అంతటి దూరదృష్టి వల్లనే నేడు ఇదంతా సాధ్యమవుతున్నది. డాక్టర్జీ కీర్తిశేషులు కావడానికి ముందుగా ఆదర్శమైన హిందూ సంఘటనా స్వరూపాన్ని నిర్మాణం చేసే విధంగా సంఘప్రార్థనలో ఐదు గుణాలను నిక్షిప్తం చేశారు. సంఘ కార్యక్రమాల ద్వారా, సంఘ శాఖల ద్వారా ప్రార్థనలోని ఐదు గుణాలు స్వయంసేవకులకు ప్రాప్తిస్తాయి. డాక్టర్జీ ఈ కార్యాన్ని తమ భుజస్కంధా

4వ సర్‌సంఘచాలక్ ప్రొ. రాజేంద్ర సింహ గారు మార్చి 30, 1998లో కందకుర్తిని దర్శించుకుని డాక్టర్జీ వంశస్థుల కులదైవమైన కేశవ మూర్తికి అర్చన చేస్తున్న దృశ్యం

లపై మోస్తూ సమాజ నిర్మాణం చేశారు. భారత మాతకు దాస్య సంస్కృతి నుండి విముక్తి కలిగించారు. భీతిలేని శక్తి సంపన్నులు అయ్యే విధంగా చేశారు. శీలసంపన్నమైనటువంటి సమాజాన్ని నిర్మాణం చేయాలని కోరారు. వీరవ్రతుల సమూహాన్ని తయారు చేశారు. చేపట్టిన పని మధ్యలో ఆపకూడదు. ఆ విధంగా వారు ధ్యేయనిష్ఠతో పనిచేశారు. ఇప్పుడు ఇది దేశ నలుమూలల్లో కనపడుతుంది. వినత మొదటి సంతానం ఎంతో తేజస్వి, బలశాలి, పరాక్రమవంతుడైనప్పటికీ కాళ్లు లేవు కనుక తల్లి దాస్యవిముక్తి పనిని తమ్ముడిపై వదిలిపెట్టి సూర్యుని సేవకు రథసారథిగా వెళ్లిపోయినట్లుగానే, మన దేశంలో డాక్టర్జీ కాలంలో అనేకమంది పెద్దలు వివిధమైన పనులలో నిమగ్నమై తీరిక లేకుండా ఉన్నారు. కనుక ఆ భారాన్ని డాక్టర్జీ ఎత్తుకొని పనిచేశారు. దాని ఫలస్వరూపమే సంఘ ఆవిర్భావం. ఎవరిపైన విరోధం నుండి సంఘం ఆవిర్భవించలేదు. ఎవరిపైన దండెత్తడానికి కాదు, మన తల్లి వైభవం కోసం తను, మన, బుద్ధిపూర్వకంగా దాస్య విముక్తిని గావించి, శీలసంపన్న, బలసంపన్న, వైభవసంపన్న సమాజాన్ని తయారుచేసే పనిని డాక్టర్జీ చేపట్టారు. ఎలాంటి పరిస్థితిలోనైనా ముందుకెళ్లగలిగే వీరవ్రతధారులై ఉండి, ఎవరి ధ్యేయనిష్ఠ తీవ్రతరం అవుతుందో అటువంటి తరుణ కార్యకర్తల సమూహం నేడు దేశమంతటా తగినంత సంఖ్యలో నిలిచి ఉంది. గరుత్మంతుడు తల్లిదాస్య విముక్తి కోసం అమృతాన్ని స్వయంగా తీసుకొచ్చినప్పటికీ తాను అమృతంలో ఒక్క బొట్టు కూడా స్వీకరించలేదు. సరికదా తల్లి దాస్యాన్ని విముక్తం చేసి తాను విష్ణువుకు వాహనమై తన జీవితాన్ని చరితార్థం చేసుకున్నాడు.

అదేవిధంగానే ఈ మట్టి (కందకుర్తి)లోని గుణాలను ఆపాదించుకొని జన్మించిన డాక్టర్‌జీ ఏనాడు ప్రసిద్ధిని గానీ, అధికారాన్నిగానీ కోరుకోలేదు. సంఘాన్ని కూడా ఆ విధంగానే పెంచారు. సంఘానికి అధికారం అవసరం లేదు, ప్రసిద్ధి అవసరంలేదు. కేవలం దేశ హితం, సమాజ సంఘటితం కావాలని ప్రతి స్వయంసేవకుడు కోరుకుంటాడు. మా జీవితం ఈ భూమి మీద స్వల్పకాలమే కావచ్చు కానీ తల్లి భారతి నీకు జయము సదా వర్ధిల్లుగాక! అని ప్రార్థిస్తూ ఉంటాము. ఈ మట్టి (కందకుర్తి) నుండే డాక్టర్‌జీకి స్ఫూర్తి పరంపరాగతంగా లభించింది. ఈ నేలలో పౌరాణికమైనటువంటి ఇతిహాసం ఉంది. ఛత్రపతి శివాజీ, రాణీ అహల్యాబాయి హోల్కర్ వంటి గొప్పవారు ఈ నేలని స్పృశించారు. అంటే ఈ నేలలోనే దైవకార్యం కనిపించడం యాదృచ్ఛికం కాదు. ఇది విధి నిర్ణయం. కేశవ స్ఫూర్తి మందిర నిర్మాణం ద్వారా దేశభక్తి స్ఫూర్తిని కలిగించాలి. సమాజాన్ని ఆరాధించే తత్వం మనలో కలగాలి. అందుకే కేశవ స్ఫూర్తి మందిరం కేంద్రంగా తను, మన, ధన రూపేణా గుణాత్మకమైన ఆరాధన జరగాలి. సమాజాన్ని దైవంగా భావించి ఉపాసన చేయటానికి ఈ నేల కణ-కణం స్ఫూర్తినిస్తుంది. ఈ నేల స్వభావమే అలాంటిది. ఈ కేంద్రం ద్వారా పేదలకు సేవా కార్యక్రమాలు జరగాలి. సేవ పొందినవారిలో కూడా తిరిగి సమాజానికి ఎంతో కొంత ఇవ్వగలిగే స్థితిని తయారుచేయాలి. మనమంతా సెలవు దినాలలో, ఇతర పండగల సమయంలో మన కుటుంబాన్ని ఈ స్ఫూర్తి కేంద్రానికి తీసుకురావాలి. అప్పుడే ఇక్కడి చరిత్ర మన సంతానానికి తెలుస్తుంది. ఈ ఆర్ట్ గ్యాలరీలోని చిత్రాల ద్వారా డాక్టర్‌జీ జీవితం, వారి కృషి, వారి సమర్పణ కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నది. గరుత్మంతుడు ఇక్కడివాడే, డాక్టర్‌జీ కూడా ఇదే నేలకు చెందినటువంటి వారే అని అందరికీ తెలియాలి. భారతీయులందరూ ఈ స్ఫూర్తి కేంద్రాన్ని దర్శించుకోవాలి. పురాణాలు, చరిత్రలు పూజించుకోవడానికి, స్మరించుకోవడానికి మాత్రమే కాదు. వాటి ద్వారా మనము ప్రేరణ పొందాలి. మనకొరకు కాదు, పరులకు అమృతాన్ని పంచే విధంగా స్ఫూర్తినిచ్చే అనేక కార్యక్రమాలు ఇక్కడ కొనసాగాలి. ఇటువంటి కేంద్రాన్ని దర్శించుకున్న మనమంతా ఆ స్ఫూర్తిని నింపుకుంటూ ముందుకు వెళ్లాలని ఆశిస్తున్నాను.

కందకుర్తిలో నైపుణ్య శిక్షణ: తెలంగాణ సేవాభారతి సంఘటన మంత్రి వాసు

అంతకుముందు తెలంగాణ సేవాభారతి సంఘటన మంత్రి వాసు మాట్లాడుతూ కందకుర్తిలో 32 సంవత్సరాల క్రితం ప్రారంభమైన కేశవ సేవాసమితి ద్వారా కేశవ శిశుమందిర్ పాఠశాల నడుస్తున్నదని, దీనిద్వారా ప్రతి వేసవిలో కంప్యూటర్

కందకుర్తిని సందర్శించిన బాలాసాహెబ్ దేవరస్

సెప్టెంబర్ 17, 1995న కందకుర్తిలోని స్మృతి మందిరాన్ని ఆర్ఎస్ఎస్ మూడవ సర్‌సంఘచాలక్ బాలాసాహెబ్ దేవరస్ సందర్శించారు. ఆ సందర్భంగా ఇక్కడి కేశవమూర్తి విగ్రహానికి అభిషేకం చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. అనారోగ్య స్థితిలో మాట్లాడలేని కారణంగా వారి వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ శ్రీకాంత్‌జోషి చదివి వినిపించారు. అందులో "కందకుర్తి గ్రామవాసులు, బంధువులు, మాతృమూర్తులు, ఉపస్థితులైన స్వయంసేవక బంధువులారా! మీ అందరితో ప్రత్యక్షంగా కలిసే అదృష్టం ఈ రోజు నాకు లభించినందుకు చాలా సంతోషిస్తున్నాను. గత కొన్ని సంవత్సరాలుగా కందకుర్తి రావాలని నాకు కోరికగా ఉన్నా, ఆరోగ్యం సహకరించలేదు. కాబట్టి నేను రాలేకపోయాను. సంఘ సంస్థాపకులు డాక్టర్‌జీ పూర్వీకుల గ్రామం ఇది. 1989లో డాక్టర్‌జీ శతజయంతి కార్యక్రమం భారతదేశమంతటా చాలా ఉత్సాహంతో జరిపారు. ఆ సమయంలోనే కందకుర్తి రావాలని మనసులో కోరిక కలిగింది. అప్పటి నుండి మనస్సులో ఉన్న ఈ కోరిక ఈ రోజు పూర్తవుతున్నది. చాలా

వేదికపై మధ్యలో వీల్ చైర్‌పై తృతీయ సర్‌సంఘచాలక్ శ్రీ బాలాసాహెబ్ దేవరస్

సంతోషంగా ఉంది. డాక్టర్‌జీతో అత్యంత సమీప సాన్నిధ్యం కలగటం నా జీవితంలో ఒక అద్భుత అనుభవం. వారిది రాష్ట్ర సమర్పిత జీవితం.

పక్షిరాజైన గరుత్మంతుడు తన తల్లి దాస్య విముక్తి కోసం స్వర్గలోకం వెళ్లి ,దేవతలతో పోరాడి, అమృత కలశాన్ని తెచ్చి, దానిని ఈ మూడు నదుల (గోదావరి, మంజీరా, హరిద్ర) సంగమ స్థలంలో ఉంచి తల్లి దాస్యాన్ని విముక్తం చేసినట్లుగానే, డాక్టర్‌జీ ఇదే స్థలానికి చెందిన హెడ్గెవార్ వంశంలో జన్మించి, హిందూ సమాజాన్ని బానిస సంకెళ్ల నుండి విముక్తం చేయడానికి రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ అనే అమృత కలశాన్ని మన సమాజానికందించారు. ఇటువంటి పరిస్థితుల్లో సామాన్య ప్రజల్లో స్వాభిమానం, స్వావలంబనం నిర్మాణంచేసి, అన్ని రకాల కుల, ప్రాంత, భాష, ఉచ్చనీచ భావాలను, రాజకీయ విభేదాలను దూరంచేసి ఏకాత్మ సమరసత, సంఘటిత రాష్ట్ర జీవనాన్ని నిర్మించేందుకు ఆర్ఎస్ఎస్ చేస్తున్న ఈ మహా కార్యంలో సమస్త భారతీయ సమాజం శీఘ్రాతిశీఘ్రంగా పాలుపంచుకోవాలని కందకుర్తిలో జరుగుతున్న ఈ కార్యక్రమం ద్వారా నేను పిలుపునిస్తున్నాను. ప.పూ. డాక్టర్‌జీ జన్మశతాబ్ది సమయంలో భారతదేశంలో వెనుకబడిన దళిత, శోషిత సమాజం సర్వాంగీణ వికాసం కోసం సంఘ కార్యకర్తలు అనేక సేవా కార్యక్రమాలు ప్రారంభించాలని నిర్ణయం చేశారు. ప.పూ. డాక్టర్ హెడ్గేవార్‌జీ స్వంత గ్రామంలో స్వయంసేవక బంధువులు శ్రీ కేశవ సేవాసమితి ద్వారా ఒక స్మృతిమందిరం నిర్మించారు. శ్రీ కేశవ శిశుమందిరం పేరిట ఒక ప్రాథమిక పాఠశాలను నిర్వహిస్తున్నందుకు సంతోషిస్తున్నాను. ఈ సుదూరమైన కందకుర్తి గ్రామంలో జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొనేందుకు అనేక సమస్యలనెదుర్కొంటూ మీరంతా ఇక్కడికొచ్చారు. కానీ నా ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో నేను స్వయంగా మాట్లాడలేక పోతున్నాను. కాబట్టి మనస్సులో బాధగా ఉంది. మీరందరూ ఈ విషయంలో నన్ను క్షమిస్తారని కోరుతున్నాను" అని అన్నారు.

– సెప్టెంబర్ 25, 1995 జాగృతి నుంచి

ప్రశిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే ఏడాదిలోగా పాఠశాల భవనం పునర్నిర్మాణంతోపాటు నైపుణ్య శిక్షణ కేంద్రం కోసం భవనాలు ప్రారంభమవుతాయని అన్నారు. కందకుర్తి చుట్టుపక్కల 50 గ్రామాల్లో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేశవ స్మార్తికేంద్రంగా కేశవ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించే నైపుణ్య శిక్షణలో ప్రధానంగా రైతులకు ఉపయోగపడే విధంగా శిక్షణ ఉంటుంది. అలాగే ఉపాధి అవకాశాలను సంపాదించుకొనే దిశలో పర్యావరణ పరిరక్షణ గురించి నైపుణ్య ప్రశిక్షణ కోసం యోజన జరుగుతున్నదని తెలియ జేశారు. ఈ కేశవ స్మార్తిమందిర నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులతోపాటు కందకుర్తి ప్రజల సహకారం మరువలేనిదని వాసు అన్నారు.

కందకుర్తి తల్లి దాస్యాన్ని విముక్తం చేయడానికి గరుడ్మంతుడు అమృతాన్ని తెచ్చి ఉంచిన పవిత్ర త్రివేణి సంగమ స్థలం (గోదావరి, మంజీరా, హరిద్ర నదులు కలిసే చోటు). స్కందమందిరం వెలసిన గ్రామం. వనవాసంలో శ్రీరామచంద్ర భగవానుడి పాదధూళితో పవిత్రమైన భూమి, హైందవ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ వచ్చిన నేల, ముష్కరుల చేతిలో ధ్వంసమైన పురాతన శివాలయాన్ని పునర్నిర్మించడానికి వచ్చిన అహల్యాబాయి హోల్కర్ దర్శనంతో ధన్యత నొందిన ఈ ఊరిపేరే స్కందపురి. కాలక్రమంలో కందకుర్తిగా నేడు పిలువబడుతున్నది. ఇంతటి ఆధ్యాత్మిక, చారిత్రక నేపథ్యం కలిగిన కందకుర్తిలో ఏప్రిల్ 11వ తేదీన త్రివేణి సంగమ పరిసరాలలో, మనసుకు ఆహ్లాదాన్నిచ్చే సాయం సంధ్య వేళలో, కేశవ స్మార్తి మందిరం ప్రారంభం కేవలం కందకుర్తి పరిసర వాసులకే కాకుండా యావత్ హిందూ సమాజానికి ఒక శుభసంకేతమని భావించాలి.

స్మార్తిమందిరం ప్రారంభంకన్నా ముందుగానే పక్కనే ఉన్న స్కందమందిరాన్ని, రుక్మిణిసమేత విఠలేశ్వర మందిరాన్ని, డాక్టర్జీ కులదైవమైన కేశవ మందిరాన్ని డాక్టర్ మోహన్‌జీ దర్శించుకున్నారు.

సాయంత్రం ఐదున్నర గంటలకు మోహన్‌జీ భాగవత్ స్మార్తిమందిరం ప్రారంభించారు. ఆ తరువాత వారు మందిరంలోకి ప్రవేశించి భారత మాత, డాక్టర్జీ విగ్రహాలను దర్శించుకున్నారు. ఈ రెండు విగ్రహాలు అయోధ్యలో బాలరాముడి విగ్రహాన్ని తయారుచేసిన అరుణ్ యోగిరాజ్ చేతుల్లో రూపుదిద్దుకొని ప్రాణం ఉట్టిపడినట్లు దర్శనమివ్వడం విశేషం. అనంతరం మోహన్‌జీ ఆర్ట్‌గ్యాలరీని పరిశీలనగా వీక్షించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అందులో శ్రీరామచంద్రుడు, శివాజీ, అహల్యాబాయి హోల్కర్ మొదలగువారు ఈ భూమిలో అడుగిడిన సంఘటనలతో పాటు డాక్టర్జీ బాల్యం నుండి దేశభక్తితో ప్రేరేపితమైన సంఘటనలు, సంఘం ప్రారంభించాక జరిగిన సంఘటనలను ఇక్కడ చిత్రీకరించారు. దీనిని చిత్రీకరణ అనలేం. ఆ సంఘటనలు మన కళ్లముందు జరుగుతున్నాయా అన్నంతగా చిత్రాలు కనువిందులు చేస్తుండటం ఇక్కడి విశేషంగా చెప్పుకోవచ్చు. ఎంత చూసినా తనివి తీరనంత గొప్పగా చిత్రీకరించారనడంలో అతిశయోక్తి లేదు. తర్వాత జరిగిన సభా కార్యక్రమంలో స్మార్తిమందిర నిర్మాణానికి సహకరించిన ఇంజనీర్ల వంటి పెద్దలతో పాటు భవన నిర్మాణంలో పనిచేసిన మేస్త్రీలను కూడా వేదికమీద సన్మానించడం విశేషం. సాయంత్రం ఐదున్నర నుంచి సభా కార్యక్రమం పూర్తయ్యేంత వరకు సభలో పాల్గొన్నవారి ముఖాలలో ఎంతో ఆనందం వెల్లివిరిసింది. అలాగే కందకుర్తి గ్రామ వాసుల ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు. డాక్టర్జీ పూర్వీకుల గ్రామం కావడం, గొప్ప స్మార్తి మందిరం వెలియడం, ఆర్ఎస్ఎస్‌కు నేతృత్వం వహిస్తూ, హిందూ సమాజానికి స్మార్తి కలిగిస్తున్న పరమపూజనీయ సర్‌సంఘచాలక్ మోహన్‌జీ భాగవత్ విచ్చేయడంతో గ్రామస్తులు మురిసిపోయారు.

వనవాసంలో శ్రీరామచంద్ర భగవానుడి పాదధూళితో పవిత్రమైన భూమి, హైందవ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ వచ్చిన నేల, ముష్కరుల చేతిలో ధ్వంసమైన పురాతన శివాలయాన్ని పునర్నిర్మించడానికి వచ్చిన అహల్యాబాయి హోల్కర్ దర్శనంతో ధన్యత నొందిన ఈ ఊరిపేరే స్కందపురి. కాలక్రమంలో కందకుర్తిగా నేడు పేరు తెచ్చుకున్నది.

– బూర్ల రవీందర్,
కందకుర్తి నుంచి, జాగృతి ప్రతినిధి

సంఘ శతాబ్ది స్ఫూర్తితో హిందూ సమ్మేళనాలు

హిందువుల కోసం, హిందువుల చేత, హిందువులే ఎంచుకున్న వేదికలుగా హిందూ సమ్మేళనాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. హిందుత్వం మతం కాదు, అదో ఆదర్శనీయ జీవన విధానం. హిందూ ధర్మం సనాతనం. హిందూ ధర్మానికి కేంద్రం సుందర సుమధుర సువిశాల భారతం. పరమత సహనానికి ప్రతీక అయినప్పటికీ అహింసో పరమోధర్మః ధర్మహింస తథైవచ దేశాన్ని పరాయి మతాలకు చెందిన పాలకులు వందల సంవత్సరాలు పాలించినా హిందూ ధర్మం చెక్కుచెదరని అపూర్వ నిధి. ప్రపంచంలో హిందూ ధర్మం అత్యంత పురాతనం. హిందూ ధర్మానికి ఆది అంతం లేదు, అది ఓ శాశ్వత విశ్వాస మార్గం. ధర్మ పునాదులపై నిలబడిన హిందూ నాగరికత అత్యంత పురాతనం. ఐకమత్యమే దాని బలం.

నేటి హిందూ ధర్మంలో కుల వివక్ష ఒక సవాలుగా నిలుస్తూ హిందువుల ఐక్యతకు అడ్డు పడుతున్నది. హిందూ సమాజంలో కుల వివక్షను తొలగించి అందరు హిందూ బంధువులను ఏకం చేయడానికి ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోంది. "హిందువుల కోసం, హిందువుల చేత, హిందువులే ఎంచుకున్న ఐక్యవేదికలుగా హిందూ సమ్మేళనాలు" నిలుస్తూ హిందూ ఐక్యత కోసం శంఖారావం పూరిస్తున్నాయి. మనందరి ఐక్యతకు నిదర్శనంగా ఒకే దేవాలయం, ఒకే మంచి నీటి బావి, ఒకే శ్మశానం కావాలని పిలుపు ఇవ్వడం ఈ సమ్మేళనాల ముఖ్య ఉద్దేశంగా కనిపిస్తున్నది.

వేలాదిగా హిందూ సమ్మేళనాలు

హిందువుల మూలాలను గౌరవించుకుంటూ, హిందూధర్మం పట్ల అవగాహన కల్పించడంతో పాటు ఐకమత్యమే నినాదంగా ముందడుగు వేయాల్సిన సమయం ఆసన్నమైందని గమనించిన హిందూ సంస్థలు పెద్ద ఎత్తున "హిందూ సమ్మేళ నాలను" దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తు న్నాయి. ప్రస్తుతం కులాలు, పార్టీలకు అతీతంగా హిందు పౌరసమాజం మాత్రమే దేశవ్యాప్తంగా ఊరు, వాడ, బస్తీల్లో 40 వేలకు పైగా హిందూ సమ్మేళనాలను నిర్వహిస్తున్నారు. హిందూ ధర్మం పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడమే కాకుండా నేటి సమాజాన్ని కుదిపేస్తున్న ఐదు అంశాల పట్ల "పంచ పరివర్తన్" పేరుతో ప్రచారం చేస్తున్నారు. పంచ పరివర్తన్ సూత్రాలుగా "సామాజిక సమరసత లేదా హిందూ ఐక్యత, కుటుంబప్రబోధన్, పౌర విధులు, స్వదేశీ, పర్యావరణ పరిరక్షణ" అనే ఐదు సూత్రాల పట్ల పౌర సమాజంలో బలమైన మార్పు జరగాలనే లక్ష్యాలతో హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. వీటిని ఈ సమ్మేళనాల్లో ఆధ్యాత్మిక వేత్తల ఉపన్యాసాలు, హిందూ జన జాగరణ కార్యక్రమాలు కూడా తోడు అవుతున్నాయి.

గడప లోపల కులం - గడప వెలుపల హిందూ బంధువులం

కులం, ఉప కులం, వర్గం, ప్రాంతం, భాష పేరుతో విడిపోకూడదనే లక్ష్యంతో "గడప లోపల కులం-గడప వెలుపల హిందూ బంధువులం" నినాదం ఇంటి ఇంటిలో ప్రతిధ్వనించాలనే ప్రయ త్నాలు జరుగుతున్నాయి. మనలో దాగిన అంతరాలు, విద్వేషాలు, విభజనలు, భేదాభిప్రాయాలను వీడి ఒకరికొకరు తోడు నీడగా నిలుస్తూ సమసమాజ స్థాపన జరపాలనే కృషి జరుగుతున్నది. మన రాజకీయ పార్టీలు, మన ప్రాంతాలు వేరు కావచ్చు.

"హిందువుల కోనం, హిందువుల చేత, హిందువులే ఎంచుకున్న ఐక్యవేదికలుగా హిందూ సమ్మేళనాలు" నిలుస్తూ హిందూ ఐక్యత కోసం శంఖారావం పూరిస్తున్నాయి. మనందరి ఐక్యతకు నిదర్శనంగా ఒకే దేవాలయం, ఒకే మంచి నీటి బావి, ఒకే శ్మశానం కావాలని పిలుపు ఇవ్వడం ఈ సమ్మేళనాల ముఖ్య ఉద్దేశంగా కనిపిస్తున్నది.

మన భాషలు వేరు కావచ్చు. కాని మనమంతా హిందువులం అనే భావన ప్రతి హిందూ బంధువు రక్తంలో ప్రవహించాలి. భిన్నత్వంలో ఏకత్వం సాధించాలి. మనల్ని పువ్వులుగా కలిపే దారం మన హిందూ మతం కావాలి. హిందూ ధర్మ సముద్రంలో మనమంతా చిన్న చిన్న (ధర్మ గంగ) బిందువులం అనే భావన నరనరాల్లో జీర్ణించుకోవాలి. అన్ని బిందువులు కలిసి మహా ప్రవాహంగా ప్రవహించాలి. ఈ ప్రవాహమే మన మహోన్నత సంస్కృతిని, సంప్రదాయాలను భావి తరాలకు అందిస్తుంది. మనదైన హిందూ సంస్కృతి బలహీనత కాదని, అదే మన మహాశక్తిగా మారాలని హిందూ సమ్మేళనాలు ప్రతిధ్వనిస్తున్నాయి. మన బలమైన హిందూ మూలాల మీద విలువలు, ఆచారాలను క్రమశిక్షణతో తీర్చి దిద్దాలి. దేవాలయాలు సాధారణ కట్టడాలు కాదని, అవి మన ఆత్మగౌరవ ప్రతీకలని, ప్రార్థనలు చేసే పరమ పవిత్ర దైవ క్షేత్రాలని తెలుసుకోవాలి. మన పండుగలు కేవలం వేడుకలు కావని, అవి మన ఐక్యతకు, సంస్కృతి సంప్రదాయాలకు, సమగ్రాభి వృద్ధికి నిదర్శనాలని తెలుసుకోవాలి.

హిందూ సమ్మేళనాలు ఒకే తాటిపైకి తెచ్చే మహా ఐక్యవేదికలని రుజువు అవుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా హైందవ ప్రత్యేకతను చాటడం, మన ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడం, మనమంతా బక్కటే అనే భావనను వ్యాప్తి చేయడంలో హిందూ సమ్మేళనాలు ఉపయోగపడుతున్నాయి. హిందూ సంస్కృతి గతం కాదని, నిత్య నూతనమైన వర్తమాన సజీవ ప్రవాహమని ప్రపంచానికి చాటే వేదికలుగా హిందూ సమ్మేళనాలు నిలుస్తున్నాయి. హిందూ ధర్మ శక్తిని చాటుకుంటా మనమంతా ఒక్కటే అని రుజువు చేస్తున్న హిందూ సమ్మేళనాలు ప్రతి బస్తీలో విజయ వంతం కావడం ఓ శుభ పరిణామం. సామాజిక అంతరాలను అంతం చేస్తూ, దేశాభివృద్ధిలో హిందువులు తమ వంతు కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని కోరుకుందాం.

డా. బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

చొరబాటుదార్లకు భార

"దేశ రక్షణకు ముప్పు కలిగించే అక్రమ వలసదారులను కఠినంగా శిక్షించి దేశం నుండి బహిష్కరించాలి. శత్రువులకు లేదా విదేశీయులకు ఆశ్రయం కల్పించడం దేశ క్షేమానికి, సుస్థిరతకు హానికరం. చట్ట విరుద్ధంగా ప్రవేశించిన వారిని అనుమతించడం బలహీనమైన పాలనకు సంకేతంగా భావిస్తారు.." అని రాజనీతిజ్ఞుడు చాణక్య చెప్పిన నూక్తులను తప్పకుండా అమలు చేయాల్సిన వాతావరణం దేశంలో ప్రస్తుతం కనిపిస్తుంది. చాణక్యుడి వలే కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కూడా అస్సాం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. "భారత్ ధర్మసత్రం కాదు. అక్రమ చొరబాటుదారులకు ఇక్కడ ప్రవేశం లేదు. బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో చొరబడిన వారందరినీ వారి దేశాలకు తరిమేస్తాం.." అని అమిత్ షా తీవ్రంగా హెచ్చరించారు. అక్రమ వలసదారులపై నాడు చాణక్యుడు, నేడు అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఆచరణలో పెట్టాల్సిన పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి.

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025' ప్రకారం అక్రమ వలసదారులకు ఏడేళ్ల కారాగార శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశాలుండడంతో దేశంలోని కుహనా సెక్యులరిస్టులు కలత చెందారు. ఈ బిల్లును తమ రాష్ట్రాల్లో అమలు చేసేది లేదని పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ వంటి నేతలు ప్రకటించారు. ఆ రాష్ట్రంలో చొరబాటుదార్ల సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వారిని అరికట్టేందుకు కేంద్రం చేపట్టిన భారత్- బాంగ్లాదేశ్ సరిహద్దులో 450 కిలోమీటర్ల మేర కంచె నిర్మాణం నిలిచిపోయింది. అక్కడ కంచె నిర్మించడానికి ప్రయత్నిస్తున్న ప్రతిసారీ ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు మతపరమైన నినాదాలతో అలజడి సృష్టిస్తూ చొరబాటుదార్లపై ఆ పార్టీకున్న ప్రేమాభిమానాలు ప్రదర్శిస్తుండడంతో కంచె ఏర్పాటు పెండింగ్‌లో ఉండిపోయిందని అమిత్ షా స్వయంగా మార్చి 27, 2025న లోక్‌సభలో ప్రకటించారు. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పాత్రను అస్సాంలో కాంగ్రెస్ పోషిస్తోంది. అక్కడ అక్రమ చొరబాటుదారులను తొలగించే క్రమంలో కొన్ని వర్గాలు చేపట్టిన నిరసన కార్యక్రమాలకు కాంగ్రెస్ నేతలు మద్దతుగా నిలిచారు. జాతీయ స్థాయి పార్టీ అయిన కాంగ్రెస్ దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి అక్రమ వలసదారులతో చేతులు కలిపింది.

ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం భారత్‌లో 50 లక్షలకుపైగా విదేశీ వలసదారులు ఉన్నారు. వీరిలో 3 లక్షల మంది శరణార్థులున్నారు. అస్సాంలో చేపట్టిన ఎన్ఆర్‌సీ ప్రక్రియలో 19 లక్షల మందికి పైగా తమ వివరాలు చెప్పకుండా తప్పించుకున్నారంటే వారి అక్రమాలు అర్థమవుతున్నాయి. అక్రమ వలసదారుల వివరాలపై పలు సంస్థలు నిర్వహించిన అధ్యయనాల్లో విస్తుగొలిపే అంశాలు వెలుగు చూశాయి. క్రైస్ట్ యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం భారత్‌లో 2కోట్లకుపైగా అక్రమ వలసదారులున్నారు. వీరిలో అత్యధికంగా బాంగ్లాదేశ్ నుండి వచ్చిన వారున్నారు. మనోహర్ పారికర్ ఇనిస్టిట్యూట్ 'ఐడీఎస్ఏ' పరిశోధన ప్రకారం దేశంలో కోటిన్నర మందికిపైగా చొరబాటుదారులున్నారు. ఉత్తరాంచల్ యూనివర్సిటీ 2025లో చేపట్టిన పరిశోధన ప్రకారం దేశంలో అక్రమ చొరబాటు దారుల సంఖ్య అధికంగా ఉందని తేలింది. 1997లో బాంగ్లాదేశ్ నుండి అక్రమంగా వచ్చిన వలసదారుల సంఖ్య ఒక కోటి ఉండగా, 2016 నాటికి అది 2 కోట్లకు చేరిందని హోం శాఖ వర్గాలు ఉటంకిస్తున్నా ఈ సంఖ్య మరింత భారీగా ఉంటుందని పలు సంస్థలు తెలిపాయి.

ప్రధానంగా ఈశాన్య రాష్ట్రాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం అస్సాం రాష్ట్రంలో ముస్లిం జనాభా 34.22 శాతానికి ఎగబాకింది. 2001లో కంటే ఇది 4 శాతం అధికం. ఇక 2026 నాటికి వీరి జనాభా పెరుగుదల అంచనాలకు అందదు. ప్రభుత్వ లెక్కల ప్రకారం అస్సాంలో నిర్వహించిన ఎన్ఆర్‌సీ ప్రక్రియలో 1.37 లక్షల అక్రమ వలసదారులను గుర్తించారు.

పశ్చిమ బెంగాల్‌లో 70 లక్షలకుపైగా అక్రమ వలసదారులు ఉన్నారని ఒక మీడియా సంస్థ అధ్యయనంలో తేలింది. ఆ రాష్ట్రంలో ఇటీవల మూడు వేల మందికి పైగా బాంగ్లాదేశ్ చొరబాటు దారులను బీఎస్ఎఫ్ భద్రతా దళాలు వెనక్కి పంపాయి. త్రిపురలో 10 లక్షల మంది, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్‌లో 5 లక్షల మంది ఉన్నారు. జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ గణాంకాల ప్రకారం ఢిల్లీలో 15 లక్షల మందికి పైగా బాంగ్లా దేశీయులు, రోహింగ్యాలు ఉండగా 2025లో మూడు వేలకుపైగా వలసదారులను ఇక్కడి నుండి పంపించి వేశారు. కొన్ని నివేదికల ప్రకారం మహారాష్ట్ర మురికివాడల్లో 10 లక్షల మందికిపైగా, బెంగుళూరులో 5 లక్షలకు పైగా, తమిళనాడులో 3 లక్షలకుపైగా, యూపీలో 5 లక్షలకుపైగా, హరియాణా, పంజాబ్‌లలో 3 లక్షలకుపైగా అక్రమ వలసదారులు ఉన్నారు. జమ్మూకశ్మీర్‌లో 40 వేలకుపైగా రోహింగ్యాలున్నారు. ఇక్కడ శాంతి భద్రతల ఉల్లంఘనలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారు. దక్షిణాదిలోని కేరళంలో 2 లక్షల మంది ఉండగా, ఏపీలో చొరబాటు దారుల సంఖ్య నామమాత్రంగా ఉంది.

తెలంగాణలో ప్రధానంగా భాగ్యనగరంలో అక్రమ చొరబాటుదారుల సంఖ్య ముఖ్యంగా రోహింగ్యాల సమస్య తీవ్రంగా ఉంది. వారు దాదాపు 2 లక్షలకుపైగా ఉండవచ్చనే పలు అధ్యయనాలు చెబుతున్నా, దీనిపై అధికారిక లెక్కలు లేవు. తెలంగాణ హైకోర్టులో ఒక కేసు సందర్భంగా నగరంలో సుమారు 7000 మంది అక్రమ వలసదారులున్నట్టు ప్రస్తావన వచ్చింది. వీరిలో రోహింగ్యాలు, బాంగ్లాదేశీయులు ఉన్నారు. కొన్ని మీడియా నివేదికల ప్రకారం ఈ సంఖ్య 30 వేలకు పైగానే ఉంటుంది. కోర్టులో ఏడు వేల మంది ప్రస్తావన వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకొని, వెనక్కు పంపించేందుకు సాహసించడం లేదు. దీనికి ప్రధాన కారణం ఒకవైపు వారంటే భయం, మరోవైపు వారి బుజ్జగింపు ఓట్ల రాజకీయాలు అడ్డుపడుతున్నాయి. హైదరాబాద్ నగర శివార్లలో పాతబస్తీకి ఆనుకొని ఉన్న బాలాపూర్ పరిసర ప్రాంతాల్లో అక్రమ వలసదారులు కాలనీలు నిర్మించినా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోగా, స్థానిక మజ్లీస్ నేతల ఒత్తిడితో చొరబాటుదారులకు పలు గుర్తింపు కార్డులివ్వడమే కాకుండా, అక్రమంగా వెలిసిన ఆ కాలనీలకు విద్యుత్, తాగునీరు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంతో రోహింగ్యాల అక్రమాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. రోహింగ్యాలు వంటి చొరబాటుదారులను తిప్పి పంపించాలని కోరుతూ గత జనవరి నెలలో 'జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్' పేరిట బాలాపూర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. అక్రమ చొరబాటుదారుల పైశాచికత్వంతోనే నగరంలో పలు చోట్ల ఇటీవల వరుసగా హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయి.

దేశంలోని పలు రంగాలపై అక్రమ చొరబాటు దారుల ప్రభావం పడుతోంది. వీరితో నిరుద్యోగం

త్ ధర్మసత్రం కారాదు

పెరగడమే కాకుండా కార్మికులకు ఉపాధి కూడా కరవవుతోంది. ప్రభుత్వం ప్రతి సంవత్సరం సంక్షేమ పథకాల కోసం ఖర్చు చేస్తున్న లక్షల కోట్ల రూపాయలు అనర్హులకు కూడా దక్కుతుండడంతో అర్హులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. ఇవన్నీ ఒక ఎత్తయితే దేశ శాంతి భద్రతలపై చొరబాటు దారుల ప్రభావం అధికంగా ఉంటుంది. పలు గణాంకాల ప్రకారం పలుచోట్ల బాంబు దాడులు, దేవాలయాలపై దాడులు, ఇతర అల్లర్లలో అక్రమ చొరబాటుదారుల హస్తం ఉంటుందని పలు ఘటనల్లో నిరూపితమైంది. నకిలీ గుర్తింపు పత్రాలు పొందిన వీరు పలు నేరాలకు పాల్పడుతున్నారు. మానవ అక్రమ రవాణా, డ్రగ్స్ రవాణా, నకిలీ కరెన్సీ వంటి కేసులు తీవ్రమవుతున్నాయి.

సరిహద్దులో ఉన్న బాంగ్లాదేశ్, పాకిస్తాన్ భారత్‌లోకి అక్రమ చొరబాటుదారులను ప్రోత్సాహించి మన దేశాన్ని అస్థిర పర్చాలని నిత్యం కాచుకొని కూర్చొని ఉంటాయి. అస్సాం, పశ్చిమబెంగాల్‌లో అగ్గిని రాజేసుందుకు కుట్రలు పన్నే బాంగ్లాదేశ్‌కు ఇప్పుడు పాకిస్తాన్ కూడా తోడయ్యింది. పశ్చిమబెంగాల్ రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తామని పాక్ రక్షణ మంత్రి ఇటీవల భారతదేశాన్ని హెచ్చరిస్తూ ప్రకటన చేశారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం బాంగ్లా దేశ్‌తో సరిహద్దు కలిగి ఉంది. అదే సమయంలో పాకిస్తాన్‌కు ఆ రాష్ట్రంతో ఎలాంటి సరిహద్దు లేదు. అయినా పాకిస్తాన్ ఇలాంటి కుట్రపూరిత ప్రకటన చేసిందంటే బాంగ్లా, పాక్ రెండు దేశాలు మన దేశానికి వ్యతిరేకంగా చేతులు కలుపుతున్నాయని నిరూపితమవుతోంది. నేరుగా మనపై యుద్ధం చేసే ధైర్యం లేని ఈ రెండు దేశాలు పశ్చిమ బెంగాల్‌లో అక్రమ వలసలను ప్రోత్సాహించి భారతదేశాన్ని అస్థిర పర్చాలని చూస్తున్నాయని ఈ ప్రకటనతో తేటతెల్ల మైంది. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఎన్నికలను కొన్ని రాష్ట్రాల్లో అక్రమ చొరబాటుదారులు నకిలీ గుర్తింపు కార్డులతో శాసిస్తున్నారు. ఇలాంటి అక్రమ ఓటర్లను తొలగించేందుకు ఎన్నికల కమిషన్ 'సర్' ప్రక్రియ చేపట్టి పశ్చిమబెంగాల్‌లో కోటికి పైగా, అస్సాంలో రెండున్నర లక్షలకు పైగా ఓట్లను తొలగించింది.

2017-22 గణాంకాల ప్రకారం 15 వేలకు పైగా చొరబాటుదారులను వారి దేశాలకు తిప్పి పంపారు. చొరబాటుదారులను గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్‌సీ నిర్వహించడంలో భాగంగా అస్సాంలో చేపట్టిన ప్రక్రియపై రాజకీయ దుమారం రేగినప్పుడు సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని ఆ రాష్ట్రంలో అక్రమ వలసలను ఒక దాడిగా పేర్కొంది. అక్కడి ఎన్ఆర్‌సీ ప్రక్రియను పర్యవేక్షించిన కోర్టు ప్రభుత్వానికి అక్రమ చొరబాటుదారులను నియంత్రించే బాధ్యత ఉందని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో 2013-14లో ఎన్ఆర్‌సీ ప్రక్రియ ప్రారంభమైనా 2019లో బీజేపీ ప్రభుత్వం చొరవతో అస్సాంలో చివరి జాబితా విడుదల చేశారు. ఎన్ఆర్‌సీని దేశవ్యాప్తంగా నిర్వహించాల్సి ఉంది. సీఏఏ బిల్లును పార్లమెంట్ 2019లో ఆమోదించింది. 2024-25లో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ రెండు చట్టాలతో పాటు 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025' కూడా పూర్తి స్థాయిలో చేపడితే దేశంలో అక్రమ వలసదారులను కట్టడి చేసే అవకాశాలున్నాయి.

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అక్రమ చొరబాటుదారులపై చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తుంటే ప్రతిపక్షాలు దీన్ని తప్పుపడుతూ శరణార్థులను ప్రభుత్వం వేధిస్తుందంటూ విమర్శిస్తున్నాయి. శరణార్థులకు, అక్రమ వలసదారులకు మధ్య వ్యత్యాసం ఉంటుంది. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చొరబడేవారు అక్రమ వలసదారులయితే, ప్రభుత్వం అనుమతితో ఆశ్రయం కోసం వచ్చిన వారు శరణార్థులు. భారతదేశానికి అధికారికంగా టిబెట్ నుండి శరణార్థులు, శ్రీలంక నుండి తమిళులు పెద్ద ఎత్తున వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. బాంగ్లాదేశ్, పాకిస్తాన్, నేపాల్ దేశాల నుండి కూడా వచ్చి భారత్‌లో శరణార్థులుగా ఉంటున్నారు.

హోం మంత్రి అమిత్ షా చెప్పినట్టు భారత దేశం 'ధర్మసత్రం' కాదు అనే భావనను ఆచరణలో పెట్టాల్సిన ఆవశ్యకత ఉంది. దేశంలో బుజ్జగింపు రాజకీయాలకు అలవాటు పడిన కుహనా సెక్యులరిస్టులు ఇలాంటి విప్లవాత్మక చర్యలను తప్పుపడుతూ ఎలాగూ ముందుకు రారు. ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమం కార్యరూపం దాల్చడానికి జాతీయవాదులే నడుంకట్టి అక్రమ వలసదారుల నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. దేశ ప్రజల దీర్ఘకాలిక కలలైన అయోధ్యలో రామాలయం నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు, త్రిబుల్ తలాక్ రద్దు, సీఏఏ అమలు వంటి కీలక నిర్ణయాలు తీసుకున్న ప్రస్తుత నరేంద్ర మోదీ ప్రభుత్వం అదే చొరవతో ఇప్పుడు అక్రమ చొరబాటుదారులను అడ్డుకోవాలి. పుణ్యభూమి అయిన భారత్‌ను విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నే ద్రోహులను వెళ్లగొట్టి మన దేశం చొరబాటుదారులకు 'ధర్మసత్రం' కాదని నిరూపించాలి. అదే సమయంలో సనాతన ధార్మిక విశ్వాసాలకు నెలవైన భారత్ సనాతన ధార్మిక దేశంగా ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని ఆశిద్దాం. ఇంతకాలం బుజ్జగింపు రాజకీయాలతో ముష్కరులకు దేశాన్ని ధర్మసత్రంగా మార్చిన విధానాలకు ఇకపై ముగింపు పలకాలని కోరుకుందాం.

– శ్రీపాద

లవ్‌జిహాద్. అప్పుడప్పుడూ ప్రకంపనలు రేపుతోన్న మహమ్మారి. దేశవ్యాప్తంగా చాపకింద నీరులా విస్తరిస్తోన్న భూతం. మతం పేరిట మహిళలను ఆట బొమ్మలుగా మారుస్తూ, కన్నవాళ్లకు గుండెకోత మిగులుస్తూ, నమ్మిన వాళ్లను అత్యంత క్రూరంగా మోసం చేస్తూ పబ్బం గడుపుకునే నయా గేమ్. ఈ పేరుతో జీవితాలతో ఆడుకుంటోన్న ఒక మతం వాళ్ల దుర్మార్గపు కోరల్లో చిక్కుకుంటోన్న అమాయకపు అమ్మాయిల జీవితాలు నరకప్రాయం అవుతున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో చోటు చేసుకున్న ఘరానా మోసం దేశవ్యాప్తంగా చర్చను లేవనెత్తింది. జాతీయస్థాయిలో మహిళా కమిషన్‌ను కదిలించింది. పోలీసులకు ఆదేశాలు జారీ చేసేందుకు కారణమయ్యింది.

భాగ్యనగరంలో

హైదరాబాద్‌లో చోటు చేసుకున్న ఈ సంఘటన పక్కా వ్యూహంతో పరాయి మతానికి చెందిన అమ్మాయిని చెరబట్టేందుకు చేసిన ప్రణాళిక అని స్పష్టంగా అర్థమయ్యింది. ఆ అమ్మాయికి అతను ప్రేమించే మనిషిలా కనిపించాడు. అతను చెప్పిన మాటలు నమ్మింది. చూపించిన సర్టిఫికెట్లు నిజమే అనుకుంది. దుర్మార్గుడని అర్థమైనా.. తన ప్రేమ కోసమే అన్నీ చేశానని అమాయకుడిలా నటిస్తే.. సరేనని తలవంచుకొని తాళి కట్టించుకుంది. వాడు కట్టిన తాళి తన జీవితాన్ని నిలబెడుతుందని ఆశ పడింది. కానీ, పెళ్లయిన మొదటి రోజే ఆ నమ్మకం అంతా నీరుగారిపోయింది. వాడి అసలు బండారం బయటపడింది. ఇక, తన జీవితం చీకటిమయమే అని అర్థమయ్యింది. అయినప్పటికీ కన్నతల్లి, కుటుంబసభ్యులు కుమిలిపోతారన్న ఆలోచనతో అన్నింటినీ మౌనంగా భరించింది. చివరకు వాడు కనిపించకుండా పోయేసరికి ధైర్యం తెచ్చుకొని తన బాధలన్నింటినీ చెప్పుకుంది. తనకు భరోసా కావాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

అయితే, ఇది కేవలం అనుకోకుండా జరిగిన మోసం కాదు. ఇది ఒక క్రమపద్ధతిలో, పథకం ప్రకారం అమలు చేసిన మోసం అని అర్థమయ్యింది. దేశంలో "లవ్ జిహాద్" పేరుతో బట్టబయలవుతోన్న బండారాల్లో ఇది మరో భయంకరమైన అధ్యాయంగా నిలుస్తోంది.

రెంటల్ వెబ్‌సైట్ ద్వారా మొదలైన వ్యూహం

కూకట్‌పల్లిలో ఒక సాధారణ కుటుంబం. తల్లి, ఇద్దరు కుమార్తెలు. ఆ ఇంట్లో ఒక గది అదనంగా ఉంది. ఆర్థిక అవసరాల కోసం ఆ గదిని అద్దెకు ఇవ్వాలని రెంటల్ వెబ్ సైట్ అయిన నోబ్రోకర్ డాట్ కామ్‌లో ప్రకటన పెట్టింది ఆ తల్లి. ఆ ఒక్క ప్రకటన.. ఆ కుటుంబం జీవితాన్ని తలకిందులు చేసింది. ఆ ఇంటి పెద్ద కూతురు జీవితాన్ని నాశనం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాకు చెందిన షేక్ నవాజ్ అనే 28 ఏళ్ల యువకుడు ఆ రెంటల్ ప్రకటన చూసి ఇల్లు అద్దెకోసం వెతుకుతున్నట్లు నటించాడు. ఆ తల్లీ కూతుళ్లను నమ్మించి వాళ్లింట్లో ఖాళీగా ఉన్న గదిని అద్దెకు తీసుకున్నాడు. మొదట్లో అన్నీ సాధారణంగా కనిపించాయి. కానీ, నవాజ్ వచ్చింది ఆ గది అద్దె కోసం మాత్రమే కాదని అతని చేష్టల్లో అర్థమయ్యింది. కొద్ది రోజుల్లోనే ఇంటి పెద్ద కూతురుతో పరిచయం పెంచుకున్నాడు. మాటలు కలిపాడు. మెల్లగా అవి ప్రేమగా మారాయని నమ్మింప చేశాడు. నిన్ను ప్రేమిస్తున్నాను అన్నాడు. ఆ అమ్మాయి వెంటనే ఒప్పుకోలేదు. "మీరు మా మతం కాదు" అని సున్నితంగా తిరస్కరించింది. కానీ, నవాజ్ అన్ని పరిస్థితులనూ ఎదుర్కొనేందుకు, సమాధానాలు చెప్పేందుకు సిద్ధమై వచ్చాడు. తాను గతంలో వేరే మతం అయినా ఇప్పుడు మీ మతంలోకి మారానని మతమార్పిడి సర్టిఫికెట్లు చూపించాడు. అవి నకలీవో, నిజమైనవో తెలియదు.. కానీ ఆ కాగితాలు ఆ అమ్మాయి మనసులో సందేహాన్ని తగ్గించాయి. నవాజ్‌పై నమ్మకాన్ని పెంచాయి. అయితే, ఆమెకు అప్పుడు అర్థం కాలేదు. అది లవ్ జిహాద్ వ్యూహంలో మొదటి అడుగు అని. మత మార్పిడి నటించడం, సర్టిఫికెట్లు సిద్ధం చేసుకోవడం, మహిళను నమ్మించడం అనేవి యాదృచ్ఛికంగా జరగవు. ఇవన్నీ ఒక సుదీర్ఘ వ్యూహంలో భాగం. ఇదే లవ్ జిహాద్ మోడస్ ఆపరెండీ అని విశ్లేషకులు అంటున్నారు.

పెళ్లికి ముందే కుతంత్రం

తన ప్రేమను అమ్మాయి నమ్మిందని నిర్ధారించుకున్న నవాజ్ పెళ్లి విషయం అప్పుడే తీయలేదు. పెళ్లికి ముందే తన అసలు స్వరూపం బయట పెట్టాడు. బేగంపేట్ ప్రకాశ్‌నగర్‌లో ఒక ఫ్లాట్ అద్దెకు తీసుకున్నానని, అది చూపిస్తానని ఒకరోజు అమ్మాయిని తీసుకెళ్లాడు. అక్కడ కూల్‌డ్రింక్‌లో మత్తుమందు కలిపి ఇచ్చాడు. స్పృహ కోల్పోయిన ఆమెపై తన స్నేహితులతో కలిసి సామూహికంగా లైంగిక దాడికి తెగబడ్డాడు. మరోసారి మొయినాబాద్‌కు తీసుకెళ్లి కూడా తన ఫ్రెండ్స్‌తో కలిసి అమ్మాయిపై దుర్మార్గానికి ఒడిగట్టాడు. స్పృహలోకి వచ్చిన తర్వాత ఏం జరిగిందో అర్థమైనప్పటికీ ఆమెను నోరు విప్పకుండా చేశాడా దుర్మార్గుడు. ఈ విషయం ఎవరికైనా చెబితే, ఆమె తల్లిని, చెల్లినీ చంపేస్తానని హెచ్చరించాడు. ఆ హెచ్చరిక వాడికి బలంగా పనిచేసింది. బాధితురాలు ఏమీ చేయలేక, ఎవరికీ చెప్పుకోలేక తనలోతానే కుంగిపోయింది.

పెళ్లి పేరుతో బిగుసుకున్న ఉచ్చు

ఈ పరిణామాలతో అమ్మాయిలో అనుమానం పెరుగుతోందని గ్రహించిన నవాజ్.. మరో కొత్త కథను చెప్పాడు. తనను నిజంగా ప్రేమిస్తున్నానని, పెళ్లికి మీ వాళ్లు ఎక్కడ కాదంటారో, నువ్వు ఎక్కడ వద్దంటావో అన్న ఉద్దేశ్యంతోనే అలా చేశానని.. తనను తప్పుగా అర్థం చేసుకోవద్దని నమ్మించాడు. మరోసారి ఆ నయవంచకుడి మాటలు నమ్మింది. పెళ్లి అయితే అన్నీ సర్దుకుంటాయని ఆశపడింది. జూలై 28, 2025న కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చట్టబద్ధంగా ఇద్దరూ పెళ్లి చేసుకున్నారు. కానీ, ఆ కాగితాలు ఆమెకు రక్షణ కాలేదు. పైగా ఆమెకు ఉచ్చు మరింత బిగుసుకుంది. పెళ్లయిన తర్వాత మొదటి రాత్రి ఆమెకు జీవితంలో అత్యంత పవిత్రమైన రాత్రిగా ఉండాల్సింది. తాళి కట్టిన చేతులు, జీవితాంతం తోడుం టానని ఇచ్చిన

ో లవ్ జిహాద్

మాటలు.. అన్నీ నిజమే అనుకుంది. భర్తతో కలిసి కొత్త జీవితం మొదలవుతుందని ఆశపడింది. ఇక తన జీవితంలో అంతా పూలపాన్పూ అనుకుంది. కానీ, ఆ రాత్రి వేచి ఉన్నది ఆమె జీవితంలో వేరే చీకటి. ఆమె సర్వస్వం అనుకొని నమ్మిన వాడే ఆ చీకటిని సృష్టించాడు. ఆమె ప్రేమించిన మనిషే ఆ నరకానికి తెరతీశాడు. పెళ్లయిన మరుసటి రోజు నవాజ్ బేగంపేటలో గది అద్దెకు తీసుకున్నాడు. పెళ్లి వేడుక పేరుతో తన ఐదుగురు స్నేహితులను పిలిపించాడు. ఆ రాత్రి సంబరాల పేరుతో అందరూ మద్యం తాగారు. ఆమెకు వద్దంటున్నా బలవంతంగా మద్యం తాగించారు. స్పృహ కోల్పోయిన తర్వాత భర్త, అతని ఐదుగురు స్నేహితులు కలిసి ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అలా.. ఆమె జీవితంలో చీకటి తొలిరాత్రి నుంచే మొదలయ్యింది. బాధితు రాలు స్పృహలోకి వచ్చిన తర్వాత మరోసారి ఆమె తల్లినీ, చెల్లెలినీ చంపేస్తామని బెదిరించడంతో ఆ దుర్మార్గాన్ని మౌనంగా భరించింది.

నెలల తరబడి నరకం.. ఆపై మోసం

పెళ్లి తర్వాత కూడా నవాజ్ హింస ఆగలేదు. అతనితో పాటు.. అతని స్నేహితులు, సోదరులు కూడా వలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కుటుంబ సభ్యులను ఏమైనా చేస్తాడన్న భయంతో వాడి ఆగడాలను మౌనంగా భరించినట్లు వాపోయింది. అంతేకాదు, తరచూ బెదిరిస్తూ.. లక్షలాది రూపాయలతో పాటు బంగారం కూడా పుట్టింటినుంచీ పలు దఫాలుగా తెప్పించాడు నవాజ్. వాడి దుర్మార్గం ప్రేమ పేరుతో మొదలై, పెళ్లి పేరుతో కొనసాగి, లూటీతో ముగిసింది. అయినప్పటికీ బాధితురాలు నెలల తరబడి ఒంటరిగా ఆ బాధను తనలోనే దిగమింగుకుంది. తల్లికి చెప్పలేదు. సోదరికి చెప్పలేదు. తనలో తానే ఏడ్చింది. లోలోపలే కుంగిపోయింది. తన నోటికి తాళం వేసుకుంది.

ఇంత జరిగిన తర్వాత ఈ యేడాది జనవరిలో నవాజ్ హఠాత్తుగా మాయమైపోవడంతో వాడి బండారం మొత్తం బయటపడింది. నవాజ్ ఏమయ్యాడో తెలియదు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేశాడు. అడ్రస్ తెలియదు, దీంతో, బాధితురాలు అతని ఆచూకీ గురించి వెతికే ప్రయత్నం చేసింది. ఆ ప్రయత్నంలో ఒక భయంకర మైన నిజం తెలిసింది. నవాజ్‌కు ఇంతకుముందే మూడు పెళ్లిళ్లు జరిగాయి. ఈ అమ్మాయిని నాలుగో పెళ్లి చేసుకున్నాడు. అప్పటికీ గానీ, ఆమెకు అర్థం కాలేదు. అది ప్రేమ కాదని, ఒక పద్ధతిగా అమలు చేసిన వంచన అని.

ఫిర్యాదు, అరెస్టు

నెలల తరబడి మౌనంగా ఉండి.. వాడి దుర్మా ర్గాలకు గురైన బాధితురాలు వాడి గురించి పూర్తిగా అర్థం చేసుకున్నాక.. చివరకు ధైర్యం కూడగట్టుకుంది. కుటుంబ సభ్యులకు జరిగిన విషయ మంతా చెప్పింది. వారి సహాయంతో కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అక్కడ జీరో ఎఫ్ఐఆర్ నమోదైంది. ప్రధాన నేరం బేగంపేటలో జరిగి నందున ఆ కేసు బేగంపేట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయింది. విచారణ ప్రారంభ మయ్యింది. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. ప్రధాన నిందితుడైన నవాజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న స్నేహితుల కోసం గాలింపు కొనసాగుతోంది.

జాతీయ మహిళా కమిషన్ సీరియస్

సంఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. జాతీయ మహిళా కమిషన్ ఈ కేసును Deeply Disturbing అంటే అత్యంత కలవరపెట్టే ఘటనగా అభివర్ణించింది. కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ సుమోటోగా ఈ కేసును స్వీకరించి, తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు కీలకమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వెంటనే సంబంధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, నిందితులందరినీ వెంటనే అరెస్టు చేయాలని, విచారణ నిర్ణీత గడువులోగా, వేగంగా, నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని, అలాగే, నిందితుల నుండి బాధితురాలికి ఎలాంటి ప్రాణహాని కలగకుండా తగిన రక్షణ కల్పించాలని, బాధితురాలికి వైద్య సహాయం, కౌన్సెలింగ్, న్యాయ సహాయం అందించాలని, అంతేకాకుండా.. ఏడు రోజుల్లోగా వివరణాత్మక కార్యాచరణ నివేదిక సమర్పించాలని జాతీయ మహిళా కమిషన్ తెలంగాణ పోలీసులను ఆదేశించింది. అంతేకాదు.. నూతన వధువుపై ఆమెకు అత్యంత సన్నిహితులే దాడి చేసిన ఈ ఘటన గౌరవానికి, శారీరక స్వేచ్ఛకు, వివాహ పవిత్రతకు తీవ్రమైన భంగం కలిగించడమే అని కమిషన్ స్పష్టంగా ప్రకటించింది. మహిళలపై జరుగుతున్న ఇలాంటి పైశాచిక దాడులను తాము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించే ప్రశ్నే లేదని కమిషన్ తేల్చి చెప్పింది.

నేరస్తులు ఏరూపంలో వస్తారో తెలియదు. కాబట్టి అత్యంత జాగ్రత్తగా ఉండాలి. ఏ బెదిరింపు వచ్చినా భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలి. న్యాయం కాస్త ఆలస్యం కావచ్చు.. కానీ చివరకు గెలుస్తుంది. అలాంటి న్యాయం కోసం ఇప్పుడు మనం చెవ్వుకున్న భాగ్యనగరం బాధితురాలు ఎదురుచూస్తోంది.

వ్యూహాత్మక దుర్మార్గం

ఈ వ్యవహారంలో ఒక విషయం మాత్రం స్పష్టంగా అర్థమవుతోంది.. ఇది హఠాత్తుగా జరిగిన ఘటన కాదు. ఇది వ్యవస్థీకృతంగా, దశల వారీగా అమలు చేసిన వ్యూహాత్మక నేరం.

మొదటి దశ: వెబ్‌సైట్ ప్రకటన చూసి పరిచయం చేసుకోవడం.

రెండవ దశ: ప్రేమ నాటకమాడడం, మత మార్పిడి సర్టిఫికెట్లు చూపించి నమ్మించడం.

మూడవ దశ: మత్తు మందు ఇచ్చి పెళ్లికి ముందే అత్యాచారం చేయడం, బెదిరింపులతో నోరు మూయించడం.

నాలవ దశ: వివాహం చేసుకుని చట్టపరమైన రక్షణ పొందడం.

ఐదవ దశ: పెళ్లి తర్వాత కూడా స్నేహితులతో కలిసి పలుమార్లు అత్యాచారం చేయడం.

ఆరవ దశ: నగదు, బంగారం వసూలు చేయడం.

ఏడవ దశ: మాయమైపోవడం.

సుజాత గోపగోని
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

వికసిత భారత్

భారతీయ జనతా పార్టీ (బిజెపీ) తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఒక అద్భుతమైన మైలురాయిని చేరుకుంది. ఏప్రిల్ 6,2026 నాటికి పార్టీ 46 వసంతాలు పూర్తి చేసుకుని 47వ ఏట సగర్వంగా అడుగుపెట్టింది. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఆవిర్భావ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుకున్నాయి. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే రోజు గుంటూరు జిల్లా తాడికొండలోని మోతడక గ్రామంలో 'మన ఊరు – మనజెండా' కార్యక్రమం ప్రారంభించారు. జనసంఘ్ నుంచి బిజెపీ దాకా ఏడున్నర దశాబ్దాల సైద్ధాంతిక ప్రయాణాన్ని, సాధించిన విజయాలను, పార్టీ ముందున్న భవిష్యత్ లక్ష్యాలను ఆయన వివరించారు. ఇదే స్ఫూర్తితో, రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని క్షేత్రస్థాయికి తీసుకెళ్లే బృహత్తర లక్ష్యంతో 'మన ఊరు – మన జెండా' అనే నూతన కార్యక్రమానికి రాష్ట్ర శాఖ శ్రీకారం చుట్టింది. మాధవ్ ప్రసంగం ఇలా సాగింది....

ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తే వారి వెన్నులో వణుకు పుట్టేలా కాకుండా, ఒక 'విశ్వ గురువు' స్థానంలో ఉంచి ఎంతో శ్రద్ధతో, గౌరవంతో చూసేలా దేశాన్ని తీర్చిదిద్దాలన్నది భారతీయ జనతా పార్టీ సిద్ధాంతమని పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మాధవ్ అన్నారు. అదే సమయంలో, ఈ దేశాన్ని ఆక్రమించుకోవాలనో, బానిసగా చేసుకోవాలనో దుస్సాహసం చేసే వారిని తరిమికొట్టే 'శక్తిశాలి భారత్'గా ఆవిర్భవించాలన్నది కూడా పార్టీ సిద్ధాంతమయని, 'దేశం ముందు, పార్టీ తర్వాత, వ్యక్తిగతం చివర'("నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్") అనే నినాదంతో పార్టీ కార్యకర్తలు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు..

జాతి పునర్నిర్మాణమే పరమావధి

సుమారు వెయ్యి సంవత్సరాల పాటు పరాయి పరిపాలనలో మగ్గిన దేశాన్ని, ఆ బానిసత్వపు జాడ్యాల నుంచి పూర్తిగా విముక్తి చేసి, శక్తిమంతమైన దేశంగా తీర్చిదిద్దాలనేదే బీజేపీ ఆవిర్భావ లక్ష్యమని మాధవ్ చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో, కేవలం మతం ఆధారంగా జరిగిన దేశ విభజన, దానివల్ల రగిలిన మతవిద్వేషాల కారణంగా జరిగిన అపార నష్టం నష్టం వంటివి పునరావృతం కాకూడదని పార్టీ పటిష్టమైన పునాదులు వేసుకుందని అన్నారు. 'దేశమంతా ఒకటే, ప్రజలంతా ఒకటే, దేశానికొకటే చట్టం' అనే ఉన్నతమైన నినాదంతో, ప్రాంతీయ, కుల, మత, భాషా వైషమ్యాలకు తావులేకుండా ఐక్య భారతాన్ని నిర్మించడమే పార్టీ ప్రధాన అజెండా అని వివరించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన ప్రసంగం ఇలా కొనసాగింది..

బలిదానాలు, పోరాటాలతో నిర్మితమైన పునాదులు

దేశభద్రతకు ముప్పువాటిల్లినప్పుడు, విపత్కర పరిస్థితులలో అప్పటి ప్రభుత్వాలు తీసుకున్న దేశ వ్యతిరేక నిర్ణయాలను ప్రతఘటిస్తూ, వీధుల్లోకి వచ్చి అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర బీజేపీ సొంతం. సరిహద్దుల్లో సైనికులు పోరాడితే, పురవీధుల్లో కార్యకర్తలు దేశం కోసం పోరాడారు. కశ్మీర్ పూర్తి స్థాయిలో భారతదేశంలో అంతర్భాగం కావాలని 'చలో కశ్మీర్' పేరిట చేసిన ఉద్యమంలో, పార్టీ తొలి అధ్యక్షుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ చేసిన బలిదానం ప్రతి కార్యకర్తకూ స్ఫూర్తిదాయకం. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజపేయి లాంటి మహనీయుల అలుపెరగని కృషితో పార్టీ దశదిశలా విస్తరించింది.

గోవా విముక్తి: పోర్చుగీసు పాలనలో మగ్గుతున్న గోవా విముక్తి కోసం అఖిల భారత ప్రధాన కార్యదర్శి జగన్నాథరావు జోషి నేతృత్వంలో జనసంఘ్ కార్యకర్తలు ప్రాణాలకు తెగించి పోరాడారు. ఆ ఉద్యమంలో 14 మంది కార్యకర్తలు పోర్చుగీసు తూటాలకు బలయ్యారు. వారి త్యాగఫలితంగానే 1961లో గోవా భారత్ లో విలీనమైంది. బేరుబారి, కచ్ వంటి సున్నితమైన ప్రాంతాలను పోరుగు దేశాలకు ధారాదత్తం చేయడాన్ని పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది.

యుద్ధ సమయాల్లో దన్ను: 1962 చైనా యుద్ధ సమయంలో ఢిల్లీ ట్రాఫిక్ నియంత్రణ నుంచి రక్తదాన శిబిరాల వరకు ఆర్ఎస్ఎస్, జనసంఘ్ కార్యకర్తలు విశేష సేవలందించారు.

1965 పాకిస్తాన్ యుద్ధంలో లాహోర్‌పై దండయాత్ర చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి, యుద్ధ విజయానికి పరోక్షంగా కారణమయ్యారు. దేశ భద్రత కోసం 'అణుబాంబు' ఆవశ్యకతను తొలుత గుర్తించి డిమాండ్ చేసిన ఏకైక పార్టీ జనసంఘ్.

సుదీర్ఘ పోరాటాల అనంతరం దేశంలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిన బిజెపీ 1996లో తొలిసారి అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1999లో సంపూర్ణ మెజారిటీతో ఏర్పడిన ప్రభుత్వం, 'సుపరిపాలన'కు అసలైన అర్థం నేర్పింది. పోఖ్రాన్ అణు పరీక్షలతో దేశాన్ని అణ్వస్త్ర శక్తిగా నిలపడం, కార్గిల్ యుద్ధంలో శత్రువులను మట్టికరిపించడం వాజపేయి ప్రభుత్వ ఘనతలు.

బీజేపీ పరమ లక్ష్యం

అత్యయిక స్థితిపై పోరాటం

1975లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యయిక స్థితి (ఎమర్జెన్సీ) విధించిన ప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజీలేని పోరాటం చేసింది కేవలం జనసంఘ్ మాత్రమే. ఇతర ప్రతిపక్షాలు లొంగి పోయినా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, భారతీయ జనసంఘ్, అఖిల భారత విద్యార్థి పరిషత్‌లు 19 నెలల పాటు నిర్విరామంగా ఉద్యమించాయి. సుమారు 50 వేల మంది కార్యకర్తలు జైళ్లలో మగ్గారు. మరో 20,000 మంది దేశవిదేశాల్లో

అజ్ఞాతంలో ఉండి పోరాడారు. ఈ పోరాట ఫలితమే దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ. ఇది ఆధునిక భారత చరిత్రలో రెండవ స్వాతంత్ర్య పోరాటంగా నిలిచిపోయింది.

అటల్‌జీ నుంచి మోదీ వరకు సుపరిపాలన

సుదీర్ఘ పోరాటాల అనంతరం దేశంలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిన బీజేపీ 1996లో తొలిసారి అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1999లో సంపూర్ణ మెజారిటీతో ఏర్పడిన ప్రభుత్వం, 'సుపరిపాలన'కు అసలైన అర్థం నేర్పింది. పోఖ్రాన్ అణు పరీక్షలతో దేశాన్ని అణ్వస్త్ర శక్తిగా నిలపడం, కార్గిల్ యుద్ధంలో శత్రువులను మట్టికరిపించడం వాజపేయి ప్రభుత్వ ఘనతలు.

తదనంతరం, గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా మూడు సార్లు అందించిన అభివృద్ధి నమూనా యావత్ దేశాన్ని ఆకర్షించింది. ఆయన నాయకత్వంలో 2014లో పార్టీ 282 స్థానాలతో చారిత్రాత్మక విజయం నమోదు చేసింది. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ఎన్నో జటిలమైన సమస్యలకు మోదీ ప్రభుత్వంలో శాశ్వత పరిష్కారం లభించింది. అవి: జమ్మూ కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో భవ్యమైన రామ మందిర నిర్మాణం, ఉమ్మడి పౌర చట్టం దిశగా అడుగులు. అంత్యోదయ నినాదం స్ఫూర్తితో చిట్టచివరి వ్యక్తికి కూడా ఫలాలు అందేలా సుమారు 168 సంక్షేమ పథకాల అమలు, దేశంలో విద్యుత్ లేని గ్రామం, కుళాయి నీరు, మరుగుదొడ్డిలేని ఇల్లు ఉండ కూడదనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం పని చేస్తోంది. ఈ అంకితభావమే 2024లో ముచ్చటగా మూడోసారి పార్టీని అధికార పీఠంపై కూర్చోబెట్టింది. అంతేకాకుండా, ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ ద్వారా దేశ సార్వభౌమాధికారాన్ని రక్షించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని శత్రువులకు స్పష్టమైన సందేశం వెళ్లింది. నేడు ప్రపంచంలో ఏ యుద్ధ సంక్షోభం వచ్చినా (రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయెల్, ఇరాన్) తలొగ్గకుండా, స్వతంత్ర విదేశీ దౌత్యంతో దేశ ప్రయోజనాలను, వాణిజ్య నౌకలను కాపాడుకుంటున్న ఘనత మోడీ ప్రభుత్వానిదే.

అభివృద్ధి దేశంగా 'వికసిత్' లక్ష్యం

దేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి, అంటే 2047 కల్లా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనేది 'వికసిత భారతం' లక్ష్యం. 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' నినాదంతో ప్రతి పౌరుడినీ దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయాలి. ఈ మహోన్నత లక్ష్యాన్ని రాష్ట్రంలో ప్రతి గడపకూ తీసుకెళ్లేందుకే పార్టీ రాష్ట్ర శాఖ 'మన ఊరు – మన జెండా' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉన్న ఈ తరుణంలో, బీజేపీ తన ఉనికిని ప్రతి గ్రామానికి విస్తరించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ కార్యక్రమం ద్వారా నిర్దేశించిన ప్రధాన లక్ష్యాలు:

1.రాష్ట్రంలోని ప్రతి పల్లెలో, ప్రతి కూడలిలో భారతీయ జనతా పార్టీ జెండా సగర్వంగా ఎగరాలి. ప్రతి కార్యకర్త పార్టీ కండువా కప్పుకోవడం గర్వంగా భావించాలి.

2. నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం, మౌలిక సదుపాయాల కల్పన కోసం చేస్తున్న కృషిని ప్రజలకు కళ్లకు కట్టినట్లు వివరించాలి.

3.అర్హులైన ప్రతి పేదవాడికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వారికి సహాయపడాలి. ఆ తద్వారా ప్రజల మద్దతును కూడగట్టాలి.

రాజకీయాలు బీజేపీకి కేవలం అధికారానికి సాధనం కాదు. ఇదొక జాతీయ నిర్మాణ యజ్ఞం. డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ లాంటి మహనీయుల త్యాగాలను స్మరిస్తూ, త్రికరణశుద్ధిగా 'మన ఊరు – మన జెండా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. వికసిత భారతం, వికసిత ఆంధ్రప్రదేశ్, వికసిత గ్రామాలు అనే ఉన్నత లక్ష్యంతో ప్రతి కార్యకర్త అంకితభావంతో ముందుకు సాగాలి' అని పిలుపునిచ్చారు.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

47వ సంఖ్య విశిష్టత

ఆధ్యాత్మికంగా, పౌరాణికంగా 47 అనే సంఖ్యకు ఒక ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. నిష్కామ కర్మతో, ప్రతిఫలాపేక్ష లేకుండా కష్టపడి పనిచేసే వారికి ఈ సంఖ్య అద్భుతమైన ఫలితాలను అందిస్తుందని ప్రగాఢ విశ్వాసం. అలాగే, ఒక గొప్ప పరివర్తనకు, మార్పుకు నాంది పలికే సమయంలో ఈ సంఖ్యను వాడుతుంటారు. ఆ విధంగా, భారతీయ జనతా పార్టీ 47వ ఏట అడుగుపెడుతున్న ఈ తరుణం దేశ, ప్రపంచ చరిత్రలో ఒక గొప్ప మార్పుకు సంకేతంగా నిలుస్తోంది. అక్టోబర్ 21,1951న డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ నేతృత్వంలో 'భారతీయ జనసంఘ్'గా ప్రారంభమైన ఈ సైద్ధాంతిక ప్రస్థానం నేటికి సరిగ్గా 75 వసంతాలు పూర్తి చేసుకుంది. తదనంతరం, ఏప్రిల్ 6,1980 న 'భారతీయ జనతా పార్టీ'గా రూపాంతరం చెంది, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా, భారతదేశపు గతిని మార్చే శక్తిగా ఎదిగింది. -మాధవ్

భాగం-32



నాగరికత నిర్మాణం

నాగరికత నేర్చుకున్న మానవుడు రాజ్యనిర్మాణం చేసుకున్నాడు. తాను నిర్మించుకున్న రాజ్యాన్ని తానే అనేకసార్లు కూల్చివేసుకుంటూ వచ్చాడు. భీష్ముడు చెప్పిన మత్స్యన్యాయం రాజ్య నిర్మాణానికి కారణమైంది. శ్రీకరపాత్రీ స్వామి ఈ వ్యాసంలో మహాభారత ధర్మసూత్రాలను పరిచయం చేస్తున్నారు.

శక్తి ఉన్నదనే గర్వం కంటే వేరే గొప్ప మదం మరొకటి లేదు అని చాణక్యుడు సమంజసంగా చెప్పాడు. తులసీదాస్ కూడా, 'ప్రభుతా పాయీ కాహీ మద్ నహీ' అని చెప్పడం అన్ని వ్యవస్థలకూ చక్కగా సరిపోతుంది. 'దేనిలో రాజ్య మనేది ఉండదో అదే రామరాజ్యం; ఎందుకంటే అది ధర్మనియంత్రణలో ఉన్న పాలనా వ్యవస్థ. సాధువులు, సత్పురుషులను సేవించని వారు రాజ్యమదాన్ని పొంది మత్తులై నశిస్తారు.

జో అచపంత్ నృప మాతహిం తేయీ
నాహిన్ సాధుసభా జేహిం సేయీ

భరతుని వంటి సాధుపురుషులకు హరిహర బ్రహ్మాది పదవులు వశమైనా కూడా మదం తలకెక్కదు. ఒక చిన్న మజ్జిగ చుక్క ఎప్పుడైనా ఏకంగా పాల సముద్రాన్నే విరిచేయగలదా?

భరతాహి హోయి న రాజమదు బిధి హరి హర పద్ పాయీ
కబహుం కి కాంజీ శీకరని క్షీరసింధు బినాశాయి

అస్తు! ధర్మహీనమైన సోవియట్ పాలనా వ్యవస్థను శక్తిమదాన్ని పొందడానికి మినహాయింపుగా చెప్పలేం. సామ్యవాద వ్యవస్థలో ఆర్థిక అంతరాలైతే సమసిపోయాయి. కానీ శ్రామికవర్గం అధినాయకత్వంలో రాజనీతి, సామాజిక సత్తా అంతమైపోలేదు. కొత్తగా పాలనలోకి వచ్చినవారు శక్తిమదం తాలూకు ఉచ్చులో పడరని చెప్పలేం. విప్లవం అనంతరం శక్తిశాలురుగా మారిన వ్యక్తులు తమ స్థానాల నుంచి వైదొలగడానికి ఇష్టపడరు. ఫలితంగా అక్కడ ప్రజాస్వామ్యం సాధ్యం కాదు. అలాగని రాజ్యం అదృశ్యమయ్యే అవకాశమూ లేదు. 'జాతీయత అనే భావన కూడా పెట్టుబడిదారీ వ్యవస్థ పరిణామ ప్రభావమే. శ్రామికవర్గం చేపట్టిన విప్లవంతో అన్నిరకాల అణిచివేతలూ సమసిపోతాయి. జాతీయ భావాన్ని అణచివేసే ప్రయత్నాలు కూడా ఆగిపోతాయి' అని మార్క్సువాదులు చెబుతుంటారు.

అయితే సోవియట్ రష్యాలో అన్నిరకాల అణిచివేతలూ ఆగిపోయాయా? ఇప్పుడు అక్కడ జాతీయ భావన పెట్టుబడిదారీ వ్యవస్థ ఆధారంగా పెరగడం లేదా? మార్క్సువాదుల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా విప్లవం పూర్తయిన తరువాత కూడా రాజ్యం అవసరం ఉండనే ఉంటుంది. అప్పుడు ఈ రాజ్యాల మధ్య పరస్పర సంబంధాలు ఎలాంటి పరిణామాలకు లోనవుతాయి? మధ్యయుగ చరిత్రలో పోప్ లేదా చక్రవర్తితో సమానుడైన ఒకే ఒక అధినాయకుడు లేదా పాలనా సంచాలకుడు ఉన్నట్లుగానే... వారికి బదులుగా, ధర్మనియంత్రణకు లోబడిన రాముడి వంటి సార్వభౌముడు లేదా రాజ్యాన్ని ధర్మనియంత్రితమైన ప్రతినిధులతో కూడిన సభ ద్వారా సంచాలనం జరిగితే హాని ఏం కలుగుతుంది?!

మహాభారతం శాంతిపర్వంలో అంపశయ్యపై ఉన్న భీష్ముడు ధర్మాన్ని గురించి, రాజధర్మాలను గురించి యుధిష్ఠిరునికి ఉపదేశించాడు. అందులో భాగంగా అరాజకతను మహా పాపంగా చెప్పాడు.

రాజ్యస్థాపన చేయగలిగిన సమర్థుడైన బలవంతుని ఎదుట మిగిలిన వారంతా అణుకువగా ఉండాలి. అరాజక రాజ్యాన్ని దస్యులు నష్టపరుస్తారు. 'అనింద్రమ బలం రాజ్యం దస్యవో2భి భవంత్యుత' అరాజకత్వంతో రాజ్యం నిర్వీర్యమై, నష్టమైపోతుంది. అరాజకత్వం కంటే పెద్దపాపం లేదు అని చెప్పాడు.

మార్క్సిజం-శ్రీరామరాజ్యం

భీష్ముడు వర్ణించిన మత్స్యన్యాయాన్ని కొందరు హాబ్స్ చెప్పిన ప్రాకృతిక స్థితితో సమన్వయిస్తారు. మానవులు ప్రాకృతిక జీవనం గడుపుతూ ఉండే కాలాన్ని 'స్టేట్ ఆఫ్ నేచర్' (ప్రాకృతిక దశ) అని పిలిచారు. అలాంటి ప్రాకృతిక యుగపు బంధనాల నుంచి ముక్తులై సామాజిక జీవనంలో ప్రవేశించడాన్ని 'స్టేట్ ఆఫ్ సొసైటీ' అని పిలిచారు. అప్పుడే రాజ్యనిర్మాణం చేసి రాజనీతిలో మానవులు ప్రవేశించారు. ఆ దశను, 'స్టేట్ ఆఫ్ పొలిటికల్ సొసైటీ' అని చెప్పారు. పెద్దచేప నిర్బలమైన చిన్నచేపను మింగివేసినట్లే..బలవంతులైన మానవులే నిర్బలులైన తోటి మానవుల నుంచి డబ్బును, కళత్రాదులను దోచుకుంటారు. హత్యలు చేస్తుంటారు.

దీనినే లాజిక్ ఆఫ్ ఫిష్ (మత్స్యన్యాయం) అని పిలుస్తారు. మత్స్యన్యాయంతో పీడితులైన మానవులు ఏకీకృతమై సదాచార సంబంధమైన కొన్ని నియమాలను ఏర్పరిచారు. కఠినమైన మాటలు పలకడం, పర స్త్రీని, పర ధనాన్ని దోచుకోవడం వంటి వాటిని విడిచిపెట్టేలా నియమాలు రూపొందాయి. వీటివల్ల కామం, క్రోధం, లోభం, మోహం మొదలైన వాటినుంచి విముక్తి లభిస్తుంది. ఇంకా మానవులకు నరకయాతనామయంగా కనిపించే భయభీతుల నుంచి సందేహాల నుంచి కూడా విముక్తి లభిస్తుంది. క్షణిక జీవనం నుండి విడుదలై సభ్యజీవనంలోకి ప్రవేశిస్తారు.

హాబ్స్ కూడా 'స్టేట్ ఆఫ్ నేచర్'ను (ప్రాకృతిక రాజ్యం) ఇదే విధంగా వర్ణించాడు. కానీ హాబ్స్ ప్రకారం మానవులలో భయప్రవృత్తి మాత్రమే ఉంది. ఆ భయం నుంచి తమను తాము రక్షించుకోవడానికి స్వార్థపూరిత ప్రవృత్తితో రాజ్యాన్ని నిర్మించుకున్నారు. కానీ భీష్ముని ప్రకారం అరిషడ్వర్గాలు అసురీ ప్రవృత్తులే మత్స్యన్యాయానికి కారణమవుతున్నాయి. అందువల్ల వీటన్నింటి నుంచి విముక్తిని పొందడమే సామాజిక జీవన నిర్మాణం చేయడానికి వెనుక ఉన్న ముఖ్యోద్దేశ్యం ఇలాంటి ప్రవృత్తులపై విజయాన్ని సాధించడమే నాగరికత.

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

ఈ వేగవంతమైన జీవితంలో పని ఒత్తిడి, బాధ్యతలు, నిరంతర స్క్రీన్ వినియోగం మధ్య మనం కోల్పోతున్న ముఖ్యమైన అంశాల్లో నిద్ర ఒకటి. చాలామంది నిద్రను కేవలం విశ్రాంతిగా భావించినప్పటికీ, వాస్తవానికి అది మన శరీరం, మనస్సుకు అత్యంత ముఖ్యమైన జీవ ప్రక్రియ. ఉదయం లేవగానే అలసటగా అనిపించడం, రోజంతా ఏకాగ్రత లోపించడం వంటి సమస్యలు సరైన నిద్ర లేకపోవడాన్ని సూచిస్తాయి. నిద్ర మన శరీరానికి పునరుజ్జీవం అందించే అత్యంత సహజమైన, కీలక ప్రక్రియ. ఈ సమయంలో మెదడు రోజంతా సేకరించిన సమాచారాన్ని క్రమబద్ధీకరించి నిల్వ చేస్తుంది. దాంతో జ్ఞాపకశక్తి, అభ్యాస సామర్థ్యం గణనీయంగా మెరుగుపడతాయి. ఇదే సమయంలో రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. గుండె ఆరోగ్యం బాగుంటుంది. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. హార్మోన్ల సమతుల్యం కొనసాగడం వల్ల బరువు నియంత్రణలో కూడా నిద్ర కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా, సమృద్ధిగా నిద్రపోవడం మనసుకు ప్రశాంతతను అందించి ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది.

నిద్రకు దగ్గరవుదాం

ఈ నేపథ్యంలో మన దేశంలో నిద్ర సమస్యలు క్రమంగా పెరుగుతున్నాయి. ఒక సర్వే ప్రకారం, గతంలో సుమారు 59 శాతం మంది రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోయేవారని వెల్లడైంది. తాజా గణాంకాలు ఈ సంఖ్య 46 శాతానికి తగ్గిందని సూచిస్తున్నప్పటికీ, ఈ మెరుగుదల పరిమితంగానే ఉంది. ఇంకా గణనీయమైన జనాభా సరిపడ నిద్ర పోకపోవడం ఒక ఆందోళనకర వాస్తవం. ఈ గణాంకాలు కేవలం సంఖ్యలు మాత్రమే కాకుండా, నిద్రపై మన సమాజ దృక్పథాన్ని కూడా ప్రతిబింబిస్తున్నాయి. నిద్రను ఇప్పటికీ చాలామంది విలాసంగా భావించడం ఈ సమస్యకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అయితే, నిద్రను ఒక ఎంపికగా కాకుండా, ఆరోగ్యానికి అత్యవసరమైన అవసరంగా గుర్తించడం సమాజానికి అత్యంత అవసరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పెద్దవారు రోజుకు 7 నుండి 9 గంటల నిద్ర పొందడం అత్యవసరం. అంతే కాకుండా, ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్ర పోవడం, లేవడం వంటి అలవాట్లు మన జీవ గడియారం సక్రమంగా పనిచేయడానికి సహాయ పడతాయి.

నిద్రలేమి అనేది కేవలం అలసటకు మాత్రమే కారణం కాదు. అది అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే కీలక అంశం. ప్రస్తుతం Insomnia, Sleep Apnea, Restless Leg Syndrome, Narcolepsy వంటి నిద్ర సంబంధిత వ్యాధులు విస్తృతంగా పెరుగుతున్నాయి. మనదేశంలో సుమారు 25 నుంచి 33 శాతం మంది Insomnia సమస్యతో బాధపడుతుండగా, దాదాపు 37 శాతం వరకు ప్రజలు Sleep Apnea లక్షణాలను ఎదుర్కొంటున్నారని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

గురక పెట్టడం, రాత్రి మధ్యలో తరచూ లేవడం, పగటి సమయంలో అధిక అలసట అనుభవించడం వంటి లక్షణాలను సాధారణంగా తీసుకోవడం ప్రమాదకరం. ఇవి గాఢ నిద్రలో లోపం లేదా గంభీర మైన నిద్ర వ్యాధులకు సూచనలుగా ఉండవచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో Polysomnography వంటి నిద్ర పరీక్షలు సమస్యలను ఖచ్చితంగా నిర్ధారించ డంలో సహాయపడతాయి.

మంచి నిద్ర కోసం జీవనశైలిలో చిన్న మార్పులు చేయడం ఎంతో అవసరం. నిద్రకు ముందు స్క్రీన్ వినియోగాన్ని తగ్గించడం, సాయంత్రం తర్వాత కాఫీ తీసుకోవడం తగ్గించడం, ప్రతిరోజూ ఒకే సమయా నికి నిద్రపోవడం వంటి అలవాట్లు నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయి. ఈ సందర్భంలో "10-3-2-1-0" నియమం ఒక సులభమైన మరియు ఉపయోగకరమైన మార్గదర్శకం. ఈ నియమం ప్రకారం, నిద్రకు 10 గంటల ముందు కాఫీని మానడం, మూడు గంటల ముందు భారమైన ఆహారం తీసుకోకపోవడం, రెండు గంటల ముందు మానసికంగా ఒత్తిడిని కలిగించే పనులను ఆపడం, ఒక గంట ముందు స్క్రీన్లను దూరంగా పెట్టడం, ఉదయం స్నూజ్ బటన్‌ను నొక్కకపోవడం వంటి అలవాట్లు శరీరాన్ని సహజంగా నిద్రకు సిద్ధం చేస్తాయి.

ప్రస్తుతం 'Sleepmaxxing" అనే భావన ప్రాచుర్యం పొందుతోంది. ఇది నిద్రను మరింత మెరుగుపరచాలనే ఉద్దేశంతో, వ్యక్తులు తమ నిద్ర వాతావరణం ,అలవాట్లను క్రమబద్ధం చేయడానికి ప్రయత్నించే ఒక జీవనశైలి ధోరణి. ఇందులో నిద్రకు ఉపక్రమించే ముందు గది ఉష్ణోగ్రతను తగ్గించడం, చీకటి వాతావరణం కల్పించడం, శబ్దాన్ని తగ్గించడం, గాలి నాణ్యతను మెరుగుపరచడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తారు. అయితే, ఇది పూర్తిగా శాస్త్రీయంగా నిర్ధారితమైన పద్ధతి కాకపోయినా, ఇందులో సూచించే మార్పులు ఇప్పటికే జనామోదానికి నోచుకున్న "sleep hygiene" సూత్రాలకు దగ్గరగా ఉంటాయి. ఈ విధమైన ధోరణులు నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో వాతావరణం, అలవాట్ల ప్రాధాన్యాన్ని ప్రముఖంగా చేస్తున్నాయి. ఇవి కొత్తగా కనిపించినప్పటికీ, వాస్తవానికి ఇవి మనకు ఇప్పటికే తెలిసిన మంచి నిద్ర అలవాట్ల విస్తరణ మాత్రమే.

నిద్ర జీవశాస్త్ర పరంగా ఒక అవసరం అయినప్పటికీ, ఆధునిక జీవనశైలిలో అది విలాసంలా కనిపిస్తోంది. ఇది మన దృక్పథం మారాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. సరైన అవగాహనతో పాటు చిన్న అలవాట్ల మార్పులను స్వీకరిస్తే, ఆరోగ్యకరమైన నిద్రను తిరిగి సాధించ వచ్చు. నిద్రను ప్రాధాన్యంగా తీసుకోవడం అంటే ఆరోగ్యాన్ని ఆహ్వానించడమే అవుతుంది.

బాగా నిద్రపోండి - ఆరోగ్యంగా జీవించండి!

డా. కృష్ణ కుమార్ వేపకామ్మ
ప్రొఫెసర్ & ప్రిన్సిపాల్ (రిటైర్డ్)

బయట ఏదో కలకలం.. గణపతిదేవుని అంగరక్షకులు ఒక్క ఉదుటన ఓ మహిళను లోపలికి విసిరేశారు. ఆమె వచ్చివచ్చి గణపతిదేవునికి, కేయూరకు మధ్య ముద్దలా పడింది.

కేయూర వెనక్కు తగ్గగా.. గణపతిదేవుడు కాళ్లు వెనక్కు తీసుకున్నాడు.

ఆమె కవ్వల.. బాల కవ్వల!!

చివ్వున లేచింది. లిప్తకాలంలో నడుములో దోపిన చురకను చివ్వున లాగింది. ఒక్క ఉదుటన గణపతిపైకి శివమెత్తిన కాళికలా లంఘించింది. "రేయ్.." అంటూ పెద్దపెట్టున అరచింది.

అంతే.. లిప్తలకాలంలో ఆరుగురు లెంకలు ఆమెను దోమను పట్టినట్లు పట్టి చుట్టుముట్టి గణపతిదేవుని నుండి పక్కకు లాగారు. ఆ చురకను గుంజి.. కర్రముక్కలా ప్రక్కకు గిరాటేశారు. నిజానికి ఆమె మహిళ కాబట్టి ఆ మాత్రం కనికరం చూపారు. లేకుంటే ఆమె వేలితోనే ఆమె మెడవద్ద నరాలను నొక్కి ఊపిరి ఆపేస్తారు. ఒక్కొక్క అంగమూ విరుస్తూ ముక్కలు ముక్కలు చేసి అటూ ఇటూ గిరాటేస్తారు. ఇదంతా లిప్తల కాలంలోనే చేసేస్తారు.

గణపతిదేవునికి కాలం స్తంభించినట్లయ్యింది. తనపైకి లంఘించిన మహిళ ఎవ్వరో లిప్తకాలంలో గుర్తుపట్టాడు.

బాలకవ్వల!!

కర చరణాలు స్తంభించిపోయాయి. నిలువుగుడ్లు వేసుకుని రెప్పవేయకుండా ఆమెనే చూడసాగాడు. అంగరక్షకులు కాళ్ల మధ్య ఆమె. పెనుగులాడుతోంది.. వికటాట్టహాసాలు చేస్తూ అరుస్తోంది.

అదంతా విభ్రమంగా.. కరచరణాదులు కదిలించకుండా కొయ్యబారిపోయి చూస్తున్నాడు గణపతిదేవుడు.

తనపై హత్యాయత్నం చేసింది అనే స్పృహ లేదు.

మళ్లీ లేచి అరుస్తూ ఏడుస్తూ కలబడింది కవ్వల. అంగరక్షకులు చిన్న బొమ్మను పట్టుకున్నట్లు పట్టుకున్నారు.

పూర్తి స్పృహలోకి వచ్చాడు గణపతిదేవుడు.. ఒకనాటి కవ్వల ప్రేమికుడు.

చేయెత్తాడు ఆగమన్నట్లు.. అంగరక్షకులు మొత్తంగా మొత్తం వెనక్కు జరిగారు.

కవ్వలనే చూస్తున్నాడు. రొప్పుతోంది..

నలభై ఐదేళ్ల కవ్వల. నిలువుగా ఎదిగిన బలిష్టమైన శరీరం. వయసురీత్యా కొంచం ఒళ్ళు చేసి కాసింతబొద్దుగా నిండుగా ఉంది. మరాఠీ రాజోచిత మహిళా దుస్తులలో దర్పంగా ఉంది. కానీ ఆమె శరీరమంతా పగతో భాస్వరంలా మండుతోంది. ముప్పై ఏళ్లుగా లోలోన రగిలిపోతున్నజ్వాల ఆమె కన్నుల్లో ప్రతిఫలిస్తోంది.

కానీ విచిత్రంగా ఆమెను ఎన్నోఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితుడిలా ఆప్యాయంగా మృదువుగా చూస్తున్నాడు గణపతిదేవుడు. కళ్లలో చిన్నపాటి తడి.. స్పందనతో ఆ కళ్లు కదలాడుతున్నాయి.. తడితడిగా.

దేవగిరి కారాగారం నాటి ప్రేమ ఆ తొలి ప్రణయ స్పందనలు.. ఆయనలో నిత్య పరిమళ భరితమైన ఆ స్నేహ మధురిమలు ఈరోజు కూడా ఆయనలో కొత్తగా పువ్వుల్లా పుట్టి విప్పారి సుమధుర పూలపరిమళాలను విరజి మ్ము తున్నాయి.

రెండు పెళ్లిళ్లు జరిగినా.. ముగ్గురు భార్యలతో సంసారం పంచుకున్నా.. ఒక భార్య చనిపోయినా.. ఇద్దరు భార్యలతో సంసార జీవితాన్ని ఒడుదొడుకులు లేకుండా నడిపిస్తున్నా.. ఇద్దరు కూతుళ్లు, ఓ కొడుకు కలిగి వాళ్లంతా పెరిగి పెద్దవారయినా.. ఇద్దరి కూతుళ్ల వివాహం చేసినా.. ఆయన ఎప్పుడూ.. ఆనాడు కవ్వలతో గడిపిన సంఘటనలు.. చెప్పుకున్న ముచ్చట్లు.. ఆ రాత్రి.. అదే చివరి రాత్రి అయిన ఆ రాత్రి కూడా.. ఓ పెళ్లి మండపం నుంచి చాటుగా వచ్చేసి ఓ మందిరంలో పంచుకున్న చిలిపి కబుర్లు.. ఆ శారీరక దగ్గరితనం.. ఓహ్..

అలాంటి ఆ కవ్వల చెల్లెలు ఈ కవ్వల.. బాలకవ్వల.. ఆనాడు ఆ వివాహ మండపంలో ఈమెను చూసి కూడా ఆమె అనుకుని పొరబడిన సంగతి కూడా గుర్తుకొచ్చింది. అలాంటి తన కవ్వల కానీ ఈ కవ్వల ఇన్నేళ్ల తర్వాత కంటపడిందనే గొప్ప అనుభూతితో ఆమెను రెప్పవేయకుండా ఆనందంతో చూస్తున్నాడు.

కానీ తన సోదరి మరణానికి ఇతడే కారణం అని అతనిపై పగ పెంచుకుని దానితో తన జీవితాన్ని నరకప్రాయం చేసుకుని.. అతన్ని.. అంటే ఇతన్ని చంపేయాలి.. ఇతని రాజ్యాన్ని సర్వనాశనం చేసేయాలి అని ఏకైక ధ్యేయంతో బతుకుతున్న ఈ బాలకవ్వల మళ్లీ గణపతిదేవునిపైకి దూకింది.

"రేయ్.. నీచుడా.. ఎంత దుర్మార్గుడివిరా నువ్వు.. నిన్నే ప్రేమించి నీతో బయటకు వచ్చిన నా అక్కను ఖండ ఖండాలుగా నరికించి చంపించావ్. ద్రోహి. నీచుడా. నికృష్టుడా.. నిన్నేం చేసినా పాపం లేదు. నిన్నిప్పుడే చంపేస్తా.. నీ రక్తం తాగుతా.. నిన్ను చంపేస్తాను. నీ చావుతో నా అక్క ఆత్మ శాంతిస్తుంది.."

ఎగిరి మళ్లీ గణపతి భుజాలు పట్టి గుంజింది. అంగరక్షకులు చేతులు పిసుక్కుంటూ నిలబడ్డారు. కేయూర ముందుకు ఉరికి ఆమెను పట్టుకుని ఇవతలకు లాగుతున్నాడు. ఆమె భల్లూకంలా గణపతిని విడువడంలేదు.

''కేయూరా.. బాలకవ్వలను విడిచిపుచ్చు.." స్థిరంగా అన్నాడు గణపతిదేవుడు.

ఆయనకు ఈ దృశ్యం వింతగా ఊహాతీతంగా ఉంది. బాలకవ్వల భరిస్తున్న విషాదాన్ని అప్పుడు ఆయన

గణపతిదేవుడు

32

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

పని గట్టాడు. తన హృదయంతో తన బాధనే ఇంతకాలం భరిస్తూ..ఎవరు చంపారో తెలియక బాధపడుతూ..రోజులు వెళ్లదీస్తున్నాడు కాని కవ్వల కుటుంబసభ్యులు ఎంత క్లేశం అనుభవిస్తున్నారో అనేది ఆలోచించలేదు. ఇప్పుడు ఈ కవ్వల ఆక్రోశం.. తనపై పెంచుకున్న పగ, ప్రతీకారవాంఛ గుర్తిస్తే అది సహజం అనిపించింది! తనే ఆమె మరణానికి అసలు కారణం.. తననేమి చేసినా పాపం లేదు. ఆ స్థితిలో తానున్నా ఎవరున్నా ఇలాగే పగ పెంచుకుంటారు. కనబడితే ఇలాగే తిరగబడతారు.

తన కాకతీయ సైనికులు ఆమెను చంపారని ఈమె నమ్ముతోందని గణపతిదేవునికి అర్థమైంది.

మౌనంగా చేతులు దగ్గరగా పెట్టుకుని తల వంచుకుని ఆమె ముందు నిలబడ్డాడు గణపతి దేవుడు.

కవ్వల అరుస్తోంది. తిడుతోంది. కొడుతోంది. చెంపలు వాయిస్తోంది. ముఖాన పొడుస్తోంది. గోర్లతో రక్కుతోంది.

ఆయన ముఖమంతా లిప్తల కాలంలో సన్నని రక్తపు చార.. ముఖమంతా వాచిపోయింది. కనురెప్పలు, చెవులు, నాసిక.. సున్నితమైన భాగాలన్నీ పొంగి ఉబ్బిపోయాయి.

కత్తి.. కరవాలం.. బరిసె.. దగ్గరగా లేవు.. ఉంటే దానితో ఆయనను చంపేసి ఉండేది బాలకవ్వల.

కొట్టి కొట్టి ఏడ్చి ఏడ్చి తిట్టి తిట్టి కుప్పకూలి పోయింది బాల కవ్వల.

అన్ని భరించాడు. కొడుతున్నా అడ్డుకోలేదు.. తిడుతున్నా ఒక్కమాట కూడా అనలేదు గణపతి దేవుడు.

ఆ గోల్లెనలోనే ఓ పక్కగా వణుకుతున్న చేతులు పిసుక్కుంటూ కేయూర.. వెనగ్గా అరివీర భయంకరులైన మహామండలేశ్వరుని అంగరక్షక శ్రేణి. అందరూ తలవంచుకుని మౌనంగా దీనంగా ఆయనను క్రీగంట చూస్తున్నారు.

"నిన్ను ఏమి చేసినా నా పగ చల్లారదురా నీచుడా.." రొప్పుతూ అరుస్తోంది.

మహాబలిష్టుడైన యోధుడు గణపతిదేవుడు కూడా కవ్వల దెబ్బలతో ముక్కు ముఖం ఏకమై కాసేపటికి మెల్లగా కిందికి జారిపోయి కవ్వల ముందు చతికిలబడ్డాడు. ఆమె తీవ్రంగా అసహ్యించుకుని కాండ్రించి ఆయన ముఖాన ఊసి.. అయన దగ్గరితనాన్ని భరించలేనట్లు చివ్వున మరో వైపు తిరిగింది.

''నన్ను లక్ష్యంగా చేసుకుని నీ బాధ ప్రకటించావ్.. మరి నా బాధ..? నాకు ఎవ్వరు లక్ష్యం?? ఎవరిని తిడితే కొడితే నా బాధ తీరుతుంది కవ్వలా..??" అందామనుకున్నాడు. అనలేదు. దీర్ఘంగా నిట్టూర్చి ఊరుకున్నాడు.

అప్పుడే బయట ఎవరిదో జవనాశ్వం సకలించి పరుగున వెళ్లిపోయింది.

* * *

అనుమకొండ రాజ ప్రాసాదం

అంతఃపురంలోకి ప్రవేశించాడు గణపతిదేవుడు.

కవ్వల కొట్టిన దెబ్బలకు కాదు ఆమె అన్న మాటలకు మనస్సంతా మొద్దు బారిపోయింది. శరీరమంతా ఏవిటో తెలియని బాధతో ముడుచుకు పోయింది. పచ్చిపుండులాగా చెప్పరాని నొప్పి. చెప్పుకోలేని మానసిక అశాంతి.

బట్టలన్నీ మాసిపోయాయి. మార్చుకోబుద్ధి కాలేదు. జుత్తు చెదరిపోయింది. సరిచేసుకోలేదు. స్నానం చేశాడో లేదో కూడా గుర్తులేదు. ఎటు చూసినా ఏది విన్నా ఒక్కటే!

అక్షరమో.. మాటో.. వాక్యమో.. అది కవ్వల! కవ్వల!! కవ్వల!!!

'చనిపోయిన అక్కకవ్వల.. బతికి ఉన్న బాలకవ్వల.. ఇద్దరూ తనను దుర్మార్గుడిని చేశారు. సమాజం ముందు ఓ ఆడపిల్లను క్రూరంగా చంపించిన ద్రోహిగా నిలబెట్టారు అప్పాచెల్లెళ్లు.

తననెందుకు ఓ భగ్న ప్రేమికుడిగా.. చిన్నకవ్వల గుర్తించలేదు??

దగ్గరలో ఉన్న పల్యంకంలో కూలబడ్డాడు. మునగదీసుకుని కూర్చుండి పోయాడు.

ఆనాటి రాత్రి జరిగిన సంఘటనలు కళ్లముందు గిర్రున తిరుగుతున్నాయి.

పెద్దకవ్వల మరణంతో ఆ కుటుంబం ఛిద్రమైపోయిందని తనకు తెలుసు. తర్వాత ఈ బాలకవ్వలకు ఏమి జరిగిందో! ఎవరితో ఎలా వివాహమయ్యిందో కేయూర వచ్చి చెప్పేదాకా తెలియదు. దేవగిరిలో ఎలాంటి సమాచారం తనకు లభించలేదు.

ఈ బాలకవ్వల తనపై ఇంత పగ పెంచుకుంటుందని ఏమాత్రం ఊహించలేదు..

గణపతిదేవుడు పల్యంకంలో ముడుచుకుని కూర్చుని తన లోకాన తాను ఉండగా పరిచారికలు, ప్రతిహారి తదితరులు ఆయన చుట్టూ పరిభ్రమిస్తూ.. ఆయనను వింతగా చూస్తున్నారు. కారణం ఆయన ఇలా డీలాపడిపోయి ముడుచుకుపోయి కూర్చుండటం వాళ్లెప్పుడూ చూడలేదు. వంటకత్తేలు బంగారు పళ్లెరాలలో ఏవేవో తినుబండారాలు తెచ్చి ఆయన ముందు చూపుతూ ఉంచుతున్నారు కానీ ఆయన వాటిని చూడటం లేదు.

ఉన్నట్టుండి ఏదో ఆలోచన ఆయన బుర్రలో మెరుపులా మెరిసింది.

కారణం ఎదురుగా నిలబడినట్లు కనపడిన మనిషి..పట్టమహిషి సోమలదేవి..

గతంలో ఇక్కడ దొరికిన లేఖల్లో చిల్లాదేవి సోమలకు రాసిన లేఖల్లో బాలకవ్వల పేరు ప్రస్తావనకు వచ్చింది.

ఆ సంగతి ఇప్పుడు సోమలను చూడగానే బుర్రలో మెరిసింది.

చటుక్కున కదిలి నిటారుగా కూర్చున్నాడు.

సోమల ఆయన ముఖంలోకి ఆందోళనగా.. వింతగా చూస్తోంది. 'ఏమైంది ఈయనకు??' అన్నట్లు.

మత్తి భానుమూర్తి

చివ్వున లేచి ఆమె చెయ్యి పట్టుకుని అంతరింగిక మందిరంలోకి లాక్కు పోయాడు. తల్పంపైకి తోసి, "కవ్వల.. కవ్వల నీకు తెలుసా?" అన్నాడు ఆమెనే తీక్షణంగా చూస్తూ గూఢచారిలా.

ఆమె వింతగా చిరాగ్గా ఆయనను ఎగాదిగా చూసింది. "తెలియడం ఏవిటి. కవ్వల మా మేనత్త గారి అమ్మాయి. మేమంతా దినమూ వ్యాయామ శాలకు వచ్చేవాళ్లం. అక్కడే తమరిని తొలిసారి చూడటం.." అంది.

చప్పపడిపోయాడు గణపతిదేవుడు. 'నిజమే కదా..'

"ఆమె పెద్ద కవ్వల.. కానీ మరొకామే.. ఆమె.."

"ఇద్దరూ కవలలు. ఇద్దరూ వ్యాయమశాలకు వచ్చేవారు కూడా. పెద్ద కవ్వలను ఎవరో..అదే మీ కాకతీయ సైనికులే చంపేశారని చెప్పుకున్నారు. ఏమో నాకు తెలియదు. అయినా ఇప్పుడా సంగతి ఎందుకు అడుగుతున్నారు? ఈ రోజు ఎందుకో విచిత్రంగా ప్రవర్తిస్తున్నారు. తెలుగుచోడ రాజులు యుద్ధంలో విజయులయ్యారట. రుద్రమ్మ వచ్చిచెప్పింది. కానీ అన్యోన్యంగా ఉండటంతో మొత్తంగా కలిసిపోయి ఆప్యాయంగా ఉంటున్నారు.

తను ఈరోజు ఎందుకు సరాసరి సోమల మందిరంలోకి వచ్చాడు??

ఆయన ఆలోచనలన్నీ ఇప్పుడు కవ్వల గురించి సోమల, చిల్లాదేవి మధ్య నడిచిన లేఖల చుట్టూ తిరుగుతున్నాయి. అందుకే కాబోలు అన్య మనస్కంగాఅడుగులు ఇటే పడ్డాయి.

"ముఖం చూస్తే ఏమి తిన్నట్లు లేదు. ఇదిగో ఈ రెండు తేనె గారెలు తినండి. కాస్త స్నానం చేస్తే ఆ బడలిక పోతుంది. ఈ రోజు కొలువు కూటానికి వెళ్లకండి. కాస్త విశ్రాంతి తీసుకోండి.."

పళ్లెరం ముందుకు చాచింది. యాత్రికంగా అందుకున్నాడు. వెనుక వచ్చిన పరిచారిక నీటి కోర పక్కన పెట్టింది. 'ఎక్కడో గందరగోళంగా ఉంది. కన్ను కూడా కనిపించి చావడంలేదు. అదేవిటి ఆ బాలకవ్వల అలా కొట్టింది.. ముఖాన ఊసింది కూడా. ఇంతటి రాజ్యాధీనేతకు ఎంత అవమానం! వదిలేస్తే అంగరక్షకులు ఆమెను పిండిపిండి

"నాకు అన్నీ తెలిశాయి అమ్మా! నేను నిన్నేమీ అనడంలేదు. జరిగింది న్యాయమా! అన్యాయమా! అనేది ఇప్పుడు అప్రస్తుతం. కానీ ఆ బాలకవ్వల నా తండ్రి గారిపై పగబట్టింది. తండ్రిగారిని తన స్వహస్తాలతో ఆమె కొట్టడం నేను కళ్లారా చూశాను. ఆమె పగతో రగిలిపోతోంది. ఆమె తండ్రిగారిని హత మార్చడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఆయన యుద్ధంలో మరణిస్తే నాకేమీ అభ్యంతరం లేదు. కానీ కానీ ఆయన చెయ్యని నేరానికి ఆమే ఆయనను ఏమి చేసినా.. గోరుతో గిచ్చినా.. నేను సహించను. ఆమెను చంపగలను. కానీ ఆమె మూర్ఖురాలు. ఆమెకు జరిగింది చెప్పి ఆమెను సాంత్వన పరచాలని అనుకుంటున్నాను. ఆమె మనసు మార్చగలదానివి నువ్వే. ఆమెకు నిజం చెప్పాలి. జరిగిన నిజం.. చెప్పాలి. సరేనా??" సూటిగా చూస్తూ అంది రుద్రమ.

మీరేవిటో విచిత్రంగా.. రోజూ ముద్దుల భార్యగారి అంతఃపురంలో దూరతారుగా. ఈరోజు నా మంది రానికి వచ్చినప్పుడే అనుకున్నా. మహారాజులుంగారు ఇలా వేంచేశారంటే ఏదో విశేషం ఉండాలి అని. ముఖమేవిటి మరీ గండుచీమలు కుట్టినట్లు ఉబ్బిపోయింది. కత్తి దెబ్బలు, బల్లెపు పోట్లు కాదు. ఎవరో ముఖాన్ని పచ్చడి పచ్చడిగా చితక్కొట్టారు. ఎవరు.. ఎందుకు.. మహామండలేశ్వరునే కొట్టడమా! అంగరక్షకులు ఏమయ్యారు??"

ఆమె ధోరణిలో అలా చిరచిరలాడిపోతూ మాట్లాడుతోంది.

నిజమే. గణపతిదేవుడు సాధారణంగా ఎక్కువగా రెండవభార్య నారాంబ అంతఃపురానికి వెళతాడు. ఒకప్పుడు రెండూ వేరువేరుగా ఉంచాడు కానీ ఇటీవల ఇద్దరి మధ్య సయోధ్య సాధించి ఒక్కటే అంతఃపురం..అందులో రెండు శయన మందిరాలు ఉన్నాయి. రుద్రమ వివాహం ఇద్దరూ కలిసిమెలిసి ఘనంగా జరిపారు. రుద్రమ కూడా నారాంబతో చేసేవారు. రక్తం బొట్టు కూడా కింద పడేది కాదు. వాళ్ల ముందే తనపై ఊస్తే.. ఊరుకున్నారు.

పాపం వాళ్లకు ఎంత అవమానం..'

ఆలోచనలు అలా సాగిపోతున్నాయి.

"అసలు మా మేనత్త, మామగారు కవ్వల మరణం తట్టుకోలేక పిచ్చివాళ్లై పోయారు. కవ్వల శవాన్ని చూసి అది.. బాలకవ్వల.. స్పృహ తప్పి పోయింది. చాలాకాలం అలాగే మగతలో మంచాన ఉంది. మా అమ్మే ఏవేవో పూజలు వ్రతాలు చేసి దాన్ని బతికించింది. అన్నట్లు దాని పెళ్లి కూడా అప్పుడే.. అది.. ఆ మగతలో ఉన్నప్పుడే అన్నే దగ్గరుండి చేయించాడు. పెళ్లి చేస్తే బతుకుతుందని ఎవరో అమ్మకు చెప్పారట. అతను కూడా మా అన్నదమ్ములవాడే. కాకపోతే రండాపుత్రుడు.. అంటే తెలుసుగా.." ఓరగా చూస్తూ చెప్పుకుపోతోంది.

ఎక్కడో టక్కున వెలిగింది గణపతిదేవునికి. మగతలో మంచాన పడి ఉన్నప్పుడు పెళ్లి చేయించడం ఏవిటి.. అది సహాయమా.. ద్రోహమా?? లేచాక చేయిస్తే వాడి సొమ్మేం పోతుందిట?!! అయినా ఎందుకు వాడికి ఆ కుటుంబంపై అంత ప్రేమ?!! ఆ పెళ్లేదో కులీనుడితో చెయ్యాలి కదా! వాళ్లు రోజూ అసహ్యించుకునే కేయూరతో ఎందుకు చేసినట్లు..

అప్రయత్నంగా అన్నాడు గణపతిదేవుడు. "కేయూర తెలుసా??"

ఆమె మళ్లీ చిరాగ్గా చూసింది.

"కేయూర కూడా వ్యాహ్యాళికి వచ్చేవాడు. మిమ్మల్నే అంటిపెట్టుకుని తిరిగేవాడు. మీరు మర్చిపోయారేమో.. నాకు గుర్తుంది.."

మళ్లీ బుర్రలో పెద్ద విస్ఫోటనం..

'ఈవిడకు కేయూర వచ్చి తనను కలసినట్లు.. అతనికి పడమటి సరిహద్దు వద్ద వెల్లూరు రాజధానిగా ఓ రాజ్యాన్ని ఏర్పరచి మహారాజును చేసినట్లు, ఈ యుయుద్ధానికి అతడే నాయకత్వం వహించినట్లు ఈమెకు తెలియదులా ఉంది.'

అంతా గందరగోళం.. గజిబిజిగానం!!

బుర్ర తిరిగిపోతోంది. బయటకు నడిచాడు గణపతిదేవుడు.

ఆయన ద్వారం దాటేవరకూ చూసి లోపలికి వెళ్లడానికి వెనుదిరిగింది సోమల.

తన ముందే ఉన్న వ్యక్తిని చూసి తెల్లబోయింది. గావుకేక వేయబోయి ఆగిపోయింది.

ఆమె కన్నకూతురు రుద్రమదేవి! ఎప్పటినుండో అక్కడే ఉంది అన్ని విన్నట్లుంది ఆమె నిలబడిన తీరు.

రుద్రమ వెనగ్గా కనిపించి కనిపించకుండా తలవాల్చి చూస్తోంది ఆమె అంతరంగిక పరిచారిక మంధర. ఆమె చేతిలో లేఖల పొత్తం. అవన్నీ తనకు తల్లి రాసిన లేఖలు. దాచిపెట్టుకున్నవి. అవి మంధర కంటపడ్డాయని.. ఆమె రుద్రమకు చూపిందని.. రుద్రమ అన్నీ చదివిందని.. ఇప్పుడు ఇక్కడ తన భర్తతో జరిగిన సంభాషణ కూడా రుద్రమ విన్నదని.. సోమలకు అర్థమైంది.

"నాకు అన్నీ తెలిశాయి అమ్మా! నేను నిన్నేమీ అనడంలేదు. జరిగింది న్యాయమా! అన్యాయమా! అనేది ఇప్పుడు అప్రస్తుతం. కానీ ఆ బాలకవ్వల నా తండ్రి గారిపై పగబట్టింది. తండ్రిగారిని తన స్వహస్తాలతో ఆమె కొట్టడం నేను కళ్లారా చూశాను. ఆమె పగతో రగిలిపోతోంది. ఆమె తండ్రిగారిని హత మార్చడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఆయన యుద్ధంలో మరణిస్తే నాకేమీ అభ్యంతరం లేదు. కానీ కానీ ఆయన చెయ్యని నేరానికి ఆమే ఆయనను ఏమి చేసినా.. గోరుతో గిచ్చినా.. నేను సహించను. ఆమెను చంపగలను. కానీ ఆమె మూర్ఖురాలు. ఆమెకు జరిగింది చెప్పి ఆమెను సాంత్వన పరచాలని అనుకుంటున్నాను. ఆమె మనసు మార్చగలదానివి నువ్వే. ఆమెకు నిజం చెప్పాలి. జరిగిన నిజం.. చెప్పాలి. సరేనా??" సూటిగా చూస్తూ అంది రుద్రమ.

దిమ్మెరపోయినట్లు నిలబడిపోయింది సోమల.

''ఇకపై ఆమెను తీవ్రంగా అనుసరిస్తాను. యుద్ధం అంటుందా.. నా తండ్రి కోసం పోరాడి దాన్ని చంపగలను.

ఆమె మనసు మార్చే అవకాశం వస్తే...రావాలనే ఆ కాకతమ్మను కోరు కుంటాను. అప్పుడు నువ్వు రావాలి. ఆమెకు చెప్పాలి. నిజం.. జరిగిన నిజం.. అదేవిటో నాకు తెలియదు. నాకు అక్కరలేదు కూడా. కాని నా తండ్రి నాకు కావాలి. అందుకు ఆ పిచ్చిరాక్షసి మనసు మార్చాలి. అది నీ బాధ్యత.. సరేనా అమ్మా.. సరేనా??''

రెట్టించి గొంతెత్తి అడిగింది రుద్రమ.

తల్లికి కూతురు పోరాట పటిమ, మాటల్లో ప్రవర్తనలో కనబరిచే స్థిరత్వం సోమలకు అవగతమే.

గబగబా తల ఊపింది తల్లి సోమలదేవి.

కుటుంబంలో జరిగిన పాత గాయాలపై పోరాటానికి కూతురు సిద్ధ పడుతోందని ఆ తల్లి మనసు చెబుతోంది.

''ఆ ప్రయత్నంలో నేను ఎక్కడ ఉన్నా నీకు లేఖ ద్వారా తెలియజేస్తాను. నువ్వు సిద్ధంగా ఉండాలి. అర్థమైందా అమ్మా..? ''

ఆమె ప్రశ్నలు సోమలను భయపెడుతున్నాయి.

వెనుదిరి వెళుతున్న రుద్రమతో అంది సోమల.

''ఒక్క మాట రుద్రమతల్లి..''

ఆగింది రుద్రమ. కాని తల్లి వైపు తిరగలేదు.

''ఆ మహానుభావుడు నీ తండ్రి కాకముందు నా భర్త రుద్రమా!నా భర్త!! నా మాతృరాజ్యంలో బందీగా ఉన్న వాడిని నేను పెళ్లి చేసుకున్నాను.. అది నువ్వు గుర్తించుకుంటే.. చాలు!''

తన కంట నీరు కనపడకుండా అటే వెళ్లి పోయింది ఆ జంటకు పూచిన రుద్రపుష్పం.. రుద్రమదేవి!!

* * *

స్కంధావారంలో ఆరోజు గణపతిదేవునికి జరిగిన అవమానం కేయూరను చాలా కృంగదీసింది.

ఆమె కాండ్రించి ఉమ్మి వేయడం మరచి పోలేకున్నాడు. సింధు ఖండంలో దక్షిణాపథంలోని మహాసామ్రాజ్యంగా వెలిగిపోతున్న కాకతీయరాజ్య మహామండ లేశ్వరుడు గణపతిదేవునికి.. ఫ్చ్.. ఎంత అవమానం!

ఆయన దైవస్వరూపుడు కాబట్టి కవ్వల ప్రేమికుడుగా ఆమె దారుణ మరణానికి తానే మూలకేంద్రంగా భావించి..ఆ పిచ్చిదాని పిచ్చి పగను అర్థం చేసుకుని భరించి క్షమించి ఆమె చేసిన శారీరక హింసను మన్నించాడు. అదీ ఆయన అంగరక్షకుల సమక్షంలో. లక్షమంది ఒక్కసారిగా దాడిచేసినా సునాయా సంగా ఆయనపై ఈగ వాలకుండా కాపాడగల మహావీరులు.. ఆయన ఆజ్ఞపై చేతులు కట్టుకుని తలవంచుకుని నిలబడ్డారు.

అంత అవమానం జరిగిన తర్వాత కూడా.. నిన్న

'దైవ సమానుడుగా కాకతీయ ప్రజలు కొలుచుకునే మహానాయకుడాయన. అలాంటివాడు నువ్వు కొట్టిన చేతి దెబ్బలను మౌనంగా భరించాడు. తప్పు తనది అనే బాధ్యతను స్వీకరించాడు కాబట్టి ఎదురు చెప్పలేదు. అంగరక్షకులను మూలన నిలబెట్టి నీ ఆవేశానికి తలవొగ్గాడు. ఇకనైనా నీ మూర్ఖత్వం తగ్గించుకో..' అని చెబుదామనుకున్నాడు. ఆమెలో ఆ ఆవేశం, క్రోధం ఏమాత్రం తగ్గలేదు. తనను కూడా వదిలించుకున్నట్లు ప్రకటించి వెళ్లిపోయింది.

అనుమకొండలో జరిగిన విజయోత్సవంలో నవ్వుతూ భుజం తట్టి నాలుగు ప్రోత్సహపు మాటలు మాట్లా డాడు కానీ నిన్నటి సంఘటనను గుర్తు చేయలేదు. ముఖంలో విజ యోత్సాహమే కానీ అవమాన భారం మచ్చుకయినా లేదు.

తలుచుకున్నకొద్దీ కేయూరకు ఆమెపై అసహ్యం పుడుతోంది. ఎంత సంయమనం పాటించాడు గణపతిదేవుడు.. ఆయన హిమాలయ పర్వత శృంగంలా ఆ ఎత్తున కనిపిస్తున్నారు. కవ్వల మరణంతో ఆయన పొందిన మానసిక వ్యథ ఈమె అర్థం చేసుకుని ఉంటే ఈమెను ఆయన హృదయానికి తీసుకుని ఎంతో గౌరవించే వాడు. ఓ గొప్ప సువర్ణావకాశాన్ని పోగొట్టుకుంది.

ఆ రోజు ఆమె తిరిగివెళుతున్నప్పటి సంఘటన గుర్తొచ్చి మరింత అసహ్యం కలిగింది ఆమెపై.

చివ్వున లేచి బయటకు వరుగుపెట్టింది బాలకవ్వల.. పరుగున వెంట వెళ్లాడు కేయూర.

వేగంగా అశ్వాన్ని అధిరోహించింది.

''నన్ను మోసం చేశావ్. వాడి చెప్పులు నాకుతూ నా ప్రేమను అవమాన పరచావ్. ముప్పైఏళ్లు నిన్ను మాత్రమే మనసులో పెట్టుకుని పూజించాను. ఇంతకింత అనుభవిస్తావ్. వాడ్ని, నిన్ను.. చంపేవరకు నిద్రపోను. నా వగ చల్లారదు..'' వేగంగా వెళ్లిపోయింది.

నిరుత్తరుడై నిలబడిపోయాడు.

'దైవ సమానుడుగా కాకతీయ ప్రజలు కొలుచుకునే మహానాయకుడాయన. అలాంటివాడు నువ్వు కొట్టిన చేతి దెబ్బలను మౌనంగా భరించాడు. తప్పు తనది అనే బాధ్యతను స్వీకరించాడు కాబట్టి ఎదురు చెప్పలేదు. అంగరక్షకులను మూలన నిలబెట్టి నీ ఆవేశానికి తలవొగ్గాడు. ఇకనైనా నీ మూర్ఖత్వం తగ్గించుకో..' అని చెబుదామనుకున్నాడు.

ఆమెలో ఆ ఆవేశం, క్రోధం ఏమాత్రం తగ్గలేదు. తనను కూడా వదిలించుకున్నట్లు ప్రకటించి వెళ్లిపోయింది.

ఇప్పుడు పూర్తిస్థాయి మహారాజుగా గెలుపుబాట పట్టిన యోధుడుగా తోటి సామంత రాజులు గౌరవిస్తుంటే.. దగ్గరగా తిక్కనమహాకవి, దూరాన గణపతి దేవుడు తనను ఓ సాహిణిగా గుర్తించి ప్రకటించినా ఆనందం కలగడం లేదు.

బాలకవ్వల తనతో కలిసి తన రాజ్యానికి వచ్చేస్తే ఓ పూర్తిస్థాయి పట్ట మహిషిగా స్వీకరించి పట్టాభిషేక మహోత్సవం జరిపించుకోవాలని కేయూర అనబడే గంగయసాహిణి పరితపిస్తున్నాడు.

నిరంతరమూ అదే ఆలోచన..

ఆ కోరిక అణచుకోలేక మరి కొన్నాళ్ల తర్వాత బాల కవ్వల కోసం కంపిలి వెళ్లి సిద్ధపురుసుశెట్టి భవంతికి వెళ్లాడు గంగయసాహిణి.

భ్రమ! ఆమె అక్కడ లేదు.

''అప్పుడే యుద్ధానంతరమే ఇక్కడినుండి వెళ్లిపోయారు మహారాజా! గతమాసం సింఘణదేవుల వారు కూడా వాకబు చేశారు 'కవ్వలాబాయివారు ఎక్కడ' అని. నాకు కూడా సమాచారమివ్వకుండా వెళ్లిపోయారు. మహారాజులకు కూడా తెలియదు అంటే ఆమె దేవగిరి వైపు కూడా వెళ్లలేదు..''అర్థోక్తిలో ఆపాడు శెట్టి.

మిణుకు మిణుకుమంటున్న కాస్త ఆశ కూడా అడియాస అయ్యింది గంగయకు.

నిరాశగా నిలుచుండిపోయాడు.

అప్పుడన్నాడు శెట్టి.. గంగయ సాహిణి ముఖంలోని చూస్తూ ఒక్కొక్కమాట.

''మరో సంగతి. ఆమె.. మీరు మరోలా అనుకోకపోతే.. మార్జువాడి రాజ్య ప్రాంతంలోని మరో శెట్టిని వివాహ.. మాడి.. నట్లు..''

పొడిచింది. గుండెల్లో గుచ్చింది. తల ఎత్తలేక పోయాడు.

చెప్పవద్దు అన్నట్లు చేయి ఎత్తాడు. ఆయన మరేమీ చెప్పలేదు. మౌనంగా వెనుదిరిగి గుర్రం అధిరోహించాడు బాలకవ్వల భర్త కేయూర అనబడే గంగయ సాహిణి!!

* * *

దేవగిరి నగరం.

''అమ్మా.. మాదాకబళం తల్లీ.. కాస్త.. రెండు ముద్దలు అన్నం పెట్టండి తల్లీ..''

కోట దగ్గరగా ఉన్న నివానవాడలలో అడుక్కుంటున్నాడు కుంటోడు అనబడే నాగతిస్య. అలవాటైన ఈ వాక్యాలు అనాలోచితంగా పెదాలు ఉచ్చరిస్తున్నాయి. కానీ మనస్సు ఎక్కడెక్కడో గిరికీలు కొడుతోంది.

కాకతీయ గూఢచారి నాగతిస్యను ఐదేళ్లు కారాగారంలో బంధించి జీవిచ్ఛవాన్ని చేసి విడుదల చేశారు.

అతని జీవితం సర్వనాశనం అయిపోయింది.

(సశేషం)

పశ్చిమాసియాలో మరింత సంక్షోభం తప్పదా?



కర్ర విరగదు కానీ పాము చావాలి.. ఇది అమెరికా ధోరణి. తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు..ఇది ఇరాన్ వైఖరి. అహంకార వ్యక్తిత్వం, పట్టువిడుపులు లేని ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న సమస్య ఏనాటికీ పరిష్కారం కాదు. అమెరికా, ఇరాన్ దేశాల పరిస్థితి చూస్తుంటే ఇలాగే ఉంది. ప్రపంచ మంతా ఆసక్తిగా ఎదురుచూసిన అమెరికా–ఇరాన్ చర్చలు బెడిసికొట్టాయి. దీంతో పశ్చిమాసియాను అగ్నిగుండంగా మార్చి ప్రపంచాన్ని ఇబ్బందుల్లోకి నెట్టిన ఇరాన్ మీద అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం కనిపిస్తోంది. ఏప్రిల్ 11న పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా జరిగిన శాంతి చర్చలు ఎటువంటి ఫలితం లేకుండానే ముగిశాయి. ఇది ఆ రెండు దేశాలకే పరిమితం కాకుండా మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పుగా, శాంతి భద్రతలకు పెను సవాలుగా మారింది. పశ్చిమాసియా పరిణామాలు అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలకే పరిమితం కాకుండగా ప్రపంచాన్నే ప్రమాదంలో పడేశాయి.

దాదాపు 21 గంటల పాటు అమెరికా, ఇరాన్ ప్రతినిధుల మధ్య చర్చలు కొనసాగాయి. చర్చల ప్రారంభం నుంచే ఇరువర్గాల మధ్య తీవ్ర విభేదాలు కనిపించాయి. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదని, వాటిని తయారు చేసే సామర్థ్యాన్ని కూడా పొందకూడదని అమెరికా ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఇందుకు ఇరాన్ అంగీకరించలేదు. ఇటు గల్ఫ్ దేశాలలో ఇరాన్ ఉగ్రవాద సంస్థలకు ఇస్తున్న మద్దతును అమెరికా తీవ్రంగా వ్యతిరేకించింది. దీంతో ఇరు పక్షాల మధ్య ఎలాంటి ఒప్పందం కుదరలేదు. ఇరాన్ వైఖరిలో ఎలాంటి సానుకూల మార్పు కనిపించడం లేదని, తమ నిబంధనలకు వారు అంగీకరించే వరకు శాంతి సాధ్యం కాదు అని తేల్చేశారు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్. ఇది అమెరికా కంటే ఇరాన్‌కే ఎక్కువ నష్టమని, తమ పరిమితులు ఏమిటో, ఎక్కడ సడలింపులు ఇస్తామో, ఎక్కడ ఇవ్వలేమో స్పష్టం చేసినా ఇరాన్ ప్రతినిధులు అంగీకరించలేదని తెలిపారు

మరోవైపు ఇరాన్ మాత్రం అమెరికా డిమాండ్ల కారణంగానే ఈ చర్చలు విఫలమయ్యాయని చెబుతోంది. తాము దౌత్యపరంగా ఎన్ని ప్రయత్నాలు చేసినా అమెరికా మితిమీరిన డిమాండ్లు ఒప్పందాన్ని కుదరకుండా అడ్డుకున్నాయని చెప్పింది. హర్మూజ్ జలసంధి, ఇరాన్ అణు హక్కులు వంటి కీలక అంశాలపై ఏమీ తేలకుండానే చర్చలు ముగిశాయని ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘూయీ తెలిపారు. ఈ రెండు, మూడు విషయాల్లోనే అభిప్రాయ భేదాలు ఉన్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఒక్క సమావేశంలోనే ఒప్పందానికి చేరుకుంటామని తాము ఆశించ లేదన్నారు. ఇరాన్ చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను అంగీకరించడంపైనే చర్చల ఫలితాలు ఉంటాయన్నారు. ఇరాన్ ఎదుర్కొన్న భారీ నష్టాలు తమ సంకల్పాన్ని మునుపటికంటే బలోపేతం చేశాయని వివరించారు. దేశ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఇరాన్ తన వద్ద ఉన్న అన్ని సాధనాలను ఉపయోగిస్తుందని బఘూయీ చెప్పారు.

మరింత ప్రతిష్టంభన

అమెరికా, ఇరాన్ శాంతి చర్చలు విఫలం కావడంతో సంక్షోభం మరింత తీవ్రంగా మారే ప్రమాదం పొంచి ఉంది. రెండు వారాల తాత్కాలిక విరమణ ఒప్పందం ముగిసిన తర్వాత ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో విరుచుకు పడతాయి.ఆ దేశంలోని చమురు కేంద్రాలతో పాటు.. పౌర మౌలిక సదుపాయాలపైనా దాడి చేసే అవకాశం ఉంది. ఇరాన్ కూడా అంతే తీవ్రస్థాయిలో ప్రతిఘటిస్తుంది. గల్ఫ్ దేశాల చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకుంటే సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ తదితర దేశాలకు తీవ్ర ఇబ్బందులు తప్పవు. పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలకూ ముప్పు పొంచి ఉంది. లెబనాన్, సిరియాలకు యుద్ధం విస్తరించే అవకాశం ఉంది. ఇరాన్ మద్దతుతో పని చేస్తున్న ఉగ్రవాద సంస్థలైన హూతీలు, హిజ్బుల్లాలు తమ కార్యకలాపాలను తీవ్రతరం చేస్తాయి.

ఇరాన్ హర్మూజ్ జలసంధిని శాశ్వతంగా మూసివేస్తే ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొనే ప్రమాదం ఉంది. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ, ఎల్ఎన్జీ ధరలు ఊహించని స్థాయికి చేరుకోవచ్చు. ఫలితంగా అనేక దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుంది. ఇరాన్ దౌత్య మార్గాలను శాశ్వతంగా మూసివేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం ఇరాన్‌కు లోపాయికారీగా సాయం చేస్తున్న చైనా, రష్యాలు ఇరాన్‌కు బహిరంగంగా మద్దతు ఇవ్వొచ్చు. దీంతో ఇది రెండు దేశాల పోరుగా కాకుండా.. 'ప్రచ్ఛన్న యుద్ధం'గా రూపాంతరం చెందే అవకాశాలూ ఉన్నాయి. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయొచ్చు. ప్రస్తుతం పౌర అవసరాల కోసం మాత్రమే యురేనియం శుద్ధి చేస్తున్నట్లు చెబుతున్న ఆ దేశం.. అణుబాంబు తయారీ కూడా మొదలు పెట్టవచ్చు.

సఫలమై ఉంటే..

ఒకవేళ ఈ చర్చలు సఫలమై ఉంటే గత ఆరు వారాలుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ వాతావరణానికి తెరపడేది. ఇరాన్‌పై విధించిన ఆంక్షలను అమెరికా పాక్షికంగా లేదా పూర్తిగా సడలించే అవకాశం ఉండేది. దశాబ్దాలుగా కుదేలైన ఇరాన్ ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతుంది. ఆంక్షల కారణంగా అమెరికా స్తంభింపజేసిన నిధులు విడుదలై ఆ దేశ ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుంది. ఇరాన్ మూసివేసిన హర్మూజ్ జలసంధి పూర్తిగా తెరుచుకొని చమురు,సహజవాయువు రవాణాకు ఆటంకం తొలిగేది. మార్కెట్‌లో చమురు ధరలు యుద్ధానికి ముందు పరిస్థితికి చేరుకున్నా గణనీయంగా తగ్గొచ్చు. ఇరాన్ దాడుల కారణంగా ఇబ్బంది పడుతున్న గల్ఫ్

దేశాలకు భారీ ఊరట లభిస్తుంది. హర్మూజ్ జలసంధి గుండా సాగే ఆ దేశాల చమురు, సహజవాయువు ఎగుమతులకు ఇబ్బంది ఉండదు

ఆంక్షల కారణంగా భారత్ చాలా ఏళ్లుగా ఇరాన్ నుంచి చమురు కొనుగోలు చేయడం లేదు. ఒప్పందం కుదిరితే ఇరాన్ చమురును తక్కువ ధరకు దిగుమతి చేసుకోవచ్చు.ఇరాన్ నుంచి భారత్‌కు పైప్‌లైన్ వేయాలన్న ప్రాజెక్టు మళ్లీ పట్టాలెక్కే అవకాశం ఉంది. ఇరాన్‌లో చాబహార్ పోర్టు మీద భారత్ భారీ పెట్టుబడులు పెట్టింది. ఒప్పందం కుదిరితే వాటికి భద్రత ఏర్పడుతుంది.

హర్మూజ్ బిగ్బంధనం

ఇరాన్‌తో జరిగిన చర్చలు ఎలాంటి ఒప్పందం లేకుండానే విఫలమైన నేపథ్యంలో అమెరికా

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలను అడ్డుకునేలా తక్షణమే సముద్ర దిగ్బంధనాన్ని ప్రారంభించాలని అమెరికా నౌకాదళాన్ని ఆదేశించారు. ఈ కీలక జలమార్గంపై వ్యూహాత్మక నియంత్రణ సాధించడం ద్వారా, ఇరాన్ ఆర్థిక వనరులను, వారికున్న ప్రధాన బలాన్ని పూర్తిగా దెబ్బతీయాలని భావిస్తున్నారు. అంతర్జాతీయ జలాల్లో ఇరాన్‌కు సుంకం చెల్లించిన ప్రతి నౌకను వెంబడించి అడ్డుకోవాలని తమ నౌకాదళానికి ఆదేశాలు ఇచ్చారు. చట్టవిరుద్ధమైన టోల్ చెల్లించే ఎవరికీ సముద్రాలపై సురక్షితమైన ప్రయాణం ఉండదని ట్రంప్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. హర్మూజ్ జలసంధిని తెరుస్తామని మాటిచ్చిన ఇరాన్, ఉద్దేశపూర్వకంగానే ఆ మాట తప్పిందని డొనాల్డ్ ట్రంప్ మండిపడ్డారు. ఇరాన్ చర్యల వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఇరాన్ ప్రతిష్ట ఇప్పటికే మంటగలిసిందని, అంతర్జాతీయ చట్టాలను వారు ఉల్లంఘిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఆ అంతర్జాతీయ జలమార్గాన్ని అత్యంత వేగంగా తెరవాలని హెచ్చరించారు.

ఇద్దరూ ఇద్దరే..

ఈ మొత్తం వ్యవహారంలో అమెరికా అధ్యక్షుని తలబిరుసు, ఇరాన్ నేతల మొండితనం, చర్చలకు వేదిక పేరుతో పాకిస్తాన్ అవకాశవాదం చర్చనీయాంశంగా మారాయి. దాదాపు 40 రోజుల యుద్ధం తర్వాత తీవ్రంగా నష్టపోయిన ఇరాన్ మరింతగా ప్రతిఘటిస్తూ నిలబడటం డొనాల్డ్ ట్రంప్ అంచనాలకు తలకిందులు చేసింది. కాల్పుల విరమణపై చర్చలకు ఇరాన్ అంగీకరించినా ఇజ్రాయెల్ మాత్రం ఇందులో లెబనాన్ భాగం కాదంటోంది. అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని ఇరాన్ స్పష్టంగా చెప్పేసింది. ట్రంప్ లాంటి నాయకుడి ముందు తలవంచడం కంటే పోరాటానికే ప్రాధాన్యత ఇస్తోంది.

పాకిస్థాన్ నవ్వులపాలు

పాకిస్థాన్ పరిస్థితి ఇప్పుడు అడకత్తెరలో పోకచెక్కలా మారింది. శాంతి ప్రక్రియ, చర్చల కోసం ఆ దేశాన్ని అమెరికా పావుగా వాడుకుంటోంది. ఉగ్రవాదులకు స్వర్గధామంగా తీవ్ర ఆర్థిక సంక్షోభం, రాజకీయ అస్థిరతతో కొట్టుమిట్టాడుతున్న ఈ దేశం మధ్యవర్తిత్వం హాస్యాస్పదంగా ఉందని అంతర్జాతీయ సమాజం విమర్శిస్తోంది. పాకిస్థాన్ నమ్మదగ్గ దేశం కాదని ఇజ్రాయెల్ బహిరంగంగా విమర్శించింది. ఆ దేశ రక్షణ మంత్రి ఖ్వాజా అసిఫ్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు దుమారం లేపాయి. ఒక మధ్యవర్తిత్వ దేశం నోట ఇవేం మాటలని ఇజ్రాయెల్ ఎండగట్టింది. కాగా ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఉద్దేశించి చేసిన ట్వీట్ ఆయన పరువు తీసింది. ఇరాన్‌పై సైనిక చర్యను వాయిదా వేయాలని కోరుతూ ఆయన చేసిన ట్వీట్‌లో"ద్రాఫ్ట్ – పాకిస్థాన్ పీఎం మెసేజ్ అన్ ఎక్స్" అని కనిపించడంతో అది ఆయన సొంతంగా పెట్టింది కాదని, ఎవరో ఇచ్చిన దాన్ని కాపీ, పేస్ట్ చేశారని అర్థమైపోయింది. అమెరికా పంపిన పోస్టును చూసుకోకుండా అలాగే పోస్టు చేయడంతో నవ్వుల పాలయ్యారు. అమెరికా వైట్ హౌస్ నుంచి వచ్చిన సూచనలను తొలగించడం మర్చిపోయారని ప్రచారం జరుగుతోంది. ఈ పొరపాటును గుర్తించి వెంటనే ఎడిట్ చేసినప్పటికీ, అప్పటికే స్క్రీన్‌షాట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పాకిస్థాన్ ప్రభుత్వాన్ని డొనాల్డ్ ట్రంప్ ప్రభావితం చేస్తున్నారా? అనే చర్చ మొదలైంది.

భారత్ వ్యూహాత్మక అడుగులు

అమెరికా, ఇరాన్ చర్చల విషయంలో ప్రపంచ మంతా హడావిడి చేసినా.. భారత్ మాత్రం సమతుల్యమైన వైఖరిని ప్రదర్శించింది. దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తూ అనవసరమైన ప్రకటనలు చేయకుండా పరిస్థితిని నిశితంగా గమనిస్తోంది. అంతర్జాతీయ సంబంధాల్లో ఎప్పుడు మాట్లాడాలి అనేదానికన్నా ఎప్పుడు మౌనంగా ఉండాలి అనేది ముఖ్యం. ఈ సూత్రాన్ని భారత్ అద్భుతంగా అమలు చేస్తోంది. పశ్చిమాసియా సంక్షోభంలో భారత్ తన జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రత, భారతీయుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ తటస్థ వైఖరిని అవలంబిస్తోంది. దౌత్యం, చర్చల ద్వారా శాంతిని కోరుతూ, ఇజ్రాయెల్–ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో 'లుక్ వెస్ట్' విధానం ద్వారా అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్‌లతో సమతుల్య సంబంధాలను కొనసాగిస్తోంది. భారత్ సంక్షోభానికి దౌత్యపరమైన పరిష్కారాన్ని కోరుతోంది. తాము పాకిస్తాన్ మాదిరిగా దళారీ పాత్రకు సిద్ధంగా లేమని విదేశాంగమంత్రి జైశంకర్ చేసిన వ్యాఖ్య ఆ దేశానికి చెంప పెట్టులాంటిది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు తీవ్ర ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. అక్కడ సత్వరం శాంతి నెలకొనాల్సిన అవసరముందన్నారు. పౌరులపై దాడులను, అంతర్జాతీయ వాణిజ్య రవాణా మార్గాలకు ఆటంకం కల్పించడాన్ని ఖండించారు. అంతర్జాతీయ సముద్ర జలాల్లో స్వేచ్ఛాయుత రవాణా తక్షణావసరమని పేర్కొన్నారు. ఇరాన్‌తో చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూనే అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యం దెబ్బతినకుండా మన దేశం ప్రయత్నిస్తోంది. ఎటువంటి ఆర్భాటం లేకుండా తన స్థానాన్ని అంతర్జాతీయ స్థాయిలో బలంగా నిలుపుకుంటోంది. చమురు, సహజ వాయువు దిగుమతుల కోసం ఈ ప్రాంతంపై ఆధారపడిన మన దేశం హర్మూజ్ జలమార్గంలో రవాణా సజావుగా సాగాలని కోరుకుంటోంది. పశ్చిమాసియాలో సుమారు కోటి మంది భారతీయులు ఉన్నారు. వారి రక్షణ, సురక్షిత తరలింపు లాంటి అంశాలకు ప్రాధాన్యతిచ్చింది మన దేశం. ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేయడంలో సహాయం చేయడం, రక్షణ, భద్రతా సహకారాన్ని పెంచుకోవడంపై దృష్టి పెట్టింది. పాలస్తీనాకు మద్దతు ఇస్తూనే, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఇరాన్‌లతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తోంది.

క్రాంతిదేవ్ మిత్ర
సీనియర్ జర్నలిస్ట్

చందన ప్రియుడికి వేన

తూర్పు కనుమలలో ప్రకృతి సౌందర్యం నడుమ సింహాద్రిపై పశ్చిమాభిముఖుడైన శ్రీలక్ష్మీవరహా నృసింహుడు అశేష భక్తకోటికి ఇష్టదైవం. చైత్ర శుద్ధ ఏకాదశి నాడు కల్యాణం జరిపించుకునే స్వామి వైశాఖ శుద్ధ తదియ నాడు భక్తజనకోటికి నిజరూప దర్శనం అనుగ్రహిస్తాడు. ఆనాడు సింహగిరి శోభాయమానంగా వెలుగొందుతుంది. ఈ క్షేత్రంలోనూ ఏడాది పొడవునా వివిధ ఉత్సవాలు జరుగుతున్నా, తిరుమలేశుడికి బ్రహ్మోత్సవాల తరహాలో చందనయాత్రను విశేషంగా పరిగణిస్తారు. స్వామి నిజరూప దర్శనానికి భక్తి కోటి ఉవ్విళ్లూరుతుంది.

'సింహాచలం మహా పుణ్యక్షేత్రము... శ్రీవరాహ నరసింహుని దివ్య ధామమూ...' అని భక్త కోటి ప్రణతులు అందుకుంటున్న దక్షిణ భారతదేశంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రాలలో ఒకటి. క్షేతపురాణం ప్రకారం, కృతయుగంలో హిరణ్యాక్ష, హిరణ్యకశిప సోదరుల సంహరణ అనంతరం ఈ రెండు అవతరాలు (వరహా, నృసింహ) ఒకటిగా శాంతమూర్తిగా దర్శనభాగ్యం కలిగించాలన్న ప్రహ్లాదుడి కోరికను మన్నించిన స్వామి 'ద్వైయరూపాలు' ఒకటిగా అవతరించారు. ఆయన కొలువుదీరిన కొండ కూర్చున్న సింహాకృతిలో ఉండడం వల్ల 'సింహగిరి, సింహాద్రి' అని, నృసింహ స్వామి వేంచేసిన పర్వతం కనుక 'సింహాచలం' అని ప్రఖ్యాతి పొందిందని చెబుతారు. సముద్ర మట్టానికి ఎనిమిది వందల అడుగుల ఎత్తులో విరాజిల్లుతున్న వరాహ నృసింహుడిని కాలినడక దర్శించుకోవాలంటే సహస్ర సోపానాలను అధిరోహించాలి. ఈ మెట్లను శ్రీమహావిష్ణువు సహస్ర నయనాలకు ప్రతీకగా చెబుతారు.

తొలుత ప్రహ్లాదుడే స్వామి వారికి చందన సేవ చేశాడని, అనంతరం సకల దేవతలు దానిని అనుసరించారని గాథ. ప్రహ్లాదుడి అనంతరం అర్చనాదులు లేక స్వామిపై పుట్ట వెలిసింది. కొన్ని సహస్రాబ్దాలకు పురూరవ చక్రవర్తి ద్వారా స్వామికి పునర్వైభవం సిద్ధించినట్లయింది. ఆయనకు స్వప్న సాక్షాత్కారం చేసిన నృసింహుడు తన ఉనికిని చాటినట్లు పురాణ కథనం. అలా అక్షయ తృతీయ నాడు పుట్టలోని స్వామి దివ్యమంగళ విగ్రహాన్ని కనుగొన్న ఆ చక్రవర్తి చందన సేవను పునరుద్ధరించాడు. నాటి నుంచి అక్షయ తృతీయనాడు చందనోత్సవం నిరాటంకంగా సాగుతోంది. తాను దర్శనమిచ్చిన నాడే (వైశాఖ శుద్ధ తదియ)నిజరూప దర్శనం ఉంటుందని, ఆ రోజు మినహా ఏడాది పొడవునా తొలగించిన పుట్టమట్టికి సమాన పరిమాణంలో చందనం సమర్పించాలన్న స్వామి ఆజ్ఞ, సంప్రదాయం కొనసాగుతోంది. పురూరవ చక్రవర్తి స్వామి వారికి వజ్రహారాలు సమర్పించి ఉత్సవాలను నిర్దేశించి, నిర్వహించాడు. ఆలయ గోపురాలు నిర్మించారు. వేదమూర్తులను రప్పించి వారికి అగ్రహారాలు ఇచ్చి ఆలయ నిర్వహణ బాధ్యతను అప్పగించారని చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి..

శాంతవీర సమన్వితుడు భార్గవుడు

శ్రీ మహావిష్ణువు దశావతారాల్లో ఆరవది పరశురామావతారం. తాపసుడై క్షాత్రధర్మాన్ని చేపట్టిన ఆయన శాంత వీరస్వభావ సమ్మేళన అవతారమూర్తి. ఆయనలో హరిహరుల తేజాలు సమపాళ్లలో మిళితమైనట్లు గోచరిస్తుంది. విష్ణు తేజం సగుణాత్మకం, రక్షణాత్మకం కాగా, శివతేజం నిర్గుణాత్మకం, రౌద్రా త్మకమని చెబుతారు. 'ఇదం క్షాత్రం ఇదం బ్రాహ్మం' అని చాటిన వీరుడు. క్షత్రియ దౌర్జన్యాలను ప్రతిఘటించాడు. సజ్జనులను, శాంత స్వభావులను నిష్కారణంగా హింసించే, వధించే వారిని ఉపేక్షించకూడదన్న స్వభావం ఆయనది. అలాంటి వారిని పట్టి పల్లార్చు తానని శపథం చేసి మరీ ఆచరించి చూపాడు. బ్రాహ్మణుడిగా తపో ధర్మరక్షణతో పాటు దుర్మార్గాన్ని అంతమొందించడంలో క్షాత్రాన్ని ప్రదర్శించారు.

వైశాఖ శుద్ధ తదియ నాడు బ్రాహ్మణుడైన జమదగ్ని, క్షత్రియ కన్య రేణుకా దంపతులకు కనిష్ఠ పుత్రుడిగా జన్మించాడు. పితృవాక్య పాలకుడు, మాతృభక్తి పరాయణుడు. తల్లి శీలాన్ని శంకించిన తండ్రి ఆజ్ఞానుసారం ఆమె శిరస్సును ఖండించి పితృవాక్య పాలన చేశాడు. తండ్రి అనుగ్రహించిన వరంతో తల్లిని పునరుజ్జీవితురాలిని చేసి మాతృభక్తి ప్రకటించాడు. కార్తవీర్యార్జునుడి కుమారుల దాష్టీకంలో హతమైన తండ్రిని తపశ్శక్తితో జీవింప చేసి, సప్తరుషులతో ఒకరిగా నిలిపిన దివ్యమూర్తి.

ఒకసారి తన ఆశ్రమానికి వచ్చిన కార్త వీర్యార్జునుడికి మహర్షి జమదగ్ని, తనవద్ద గల గోవు (కామధేను) సహకారంతో గొప్ప విందు ఏర్పాటు చేశాడు. ఆ కామధేనువు ఇవ్వాలన్న రాజు కోరికను ముని మృదువుగా తిరస్కరించాడు. దాంతో కార్తవీర్యార్జునుడు దానిని బలవంతంగా తీసుకు వెళ్లగా, పరశురాముడు ఆతనిని వధించి గోవును తిరిగి తెచ్చాడు. పగతో రగిలిన రాజకుమారులు పరశురాముడు ఆశ్రమంలో లేని సమయంలో జమదగ్నిని సంహరించారు. తల్లడిల్లిన తల్లి రేణుకా కుమారుడు పరశురాముడిని 21మార్లు పిలిచిందట. పరశురాముడు గొడ్డలి ధరించి ఆ రాజపుత్రులను హతమార్చుదంతో పాటు భూమండలాన్ని 21మార్లు చుట్టి క్షత్రియ సంహారం చేశాడు. వీరత్వంతో సాధించిన భూమిని కశ్యప ప్రజాపతికి చేశాడు. కశ్యపుడు ఆయనను రాజ్య బహిష్కరణ విధించాడు. అనివార్యంగా అనుసరించిన హింసకు ప్రాయశ్చిత్తంగా తీర్థయాత్రలు చేశారు..

శివధనుర్భంగం నేపథ్యంలో శ్రీరాముని ఎదుర్కొన్న పుడు తనవద్ద గల విష్ణుచాపం ద్వారా దాశరథి తనలోని శక్తిని గ్రహించినప్పుడు రామావతారం అవతారతత్వం, దాని ఆవశ్యకతను గ్రహించాడు. క్షాత్రధర్మాన్ని ఉపసంహరించుకొని మహేంద్రగిరిపై తపస్సుకు వెళ్లాడు. ద్వాపర యుగంలో భీష్మ, ద్రోణ, కర్ణుడు ఆయన వద్ద ధనుర్విద్య అభ్యసించారని పురాణాలు చెబుతున్నాయి. అంబ కారణంగా ఒకసారి గురుశిష్యుల (భార్గవరామ-భీష్మ) మధ్య గొప్పయుద్ధం జరిగింది. అధికార అహంతో ఏదైనా చేయగలమని విర్రవీగే వారిని నిలువరించే శక్తి సామర్థ్యాలు, ధైర్యసాహసాలను భార్గవరాముడి నుంచి గ్రహించవచ్చు. మహేంద్రగిరిపై తపస్సుకు వెళ్లిన ఆయన సప్త చిరంజీవులలో ఒకరిగా నేటికి భక్తులను అనుగ్రహిస్తున్నాడని విశ్వాసం. ★

వేల జోతలు



వైశాఖ శుద్ధ విదియనాటి రాత్రి మూలవిరాట్‌పై గల చందనాన్ని ఒలిచి, మరునాడు (తదియ) బ్రాహ్మీ ముహూర్తంలో గంగధార జలాలతో స్వామికి సహస్ర ఘటాభిషేకం నిర్వహిస్తారు. అనంతరం నిజరూప దర్శనానికి అనుమతిస్తారు. నిజరూపం దర్శనం వైకుంఠంలో లక్ష్మీనారాయణులను దర్శించినంత ఫలితమని క్షేత్ర మహాత్మ్యం పేర్కొంటోంది.అదేరోజు సాయం సంధ్యా సమయంలో స్వామి వారికి సంపూర్ణంగా చందనం అద్దుతారు. అక్షయ తృతీయతో పాటు జ్యేష్ఠ పౌర్ణమి నాడు (దివ్య చందనోత్సవం), ఆషాఢ పౌర్ణమికి (శ్రీ చందనోత్సవం) మూడు విడతలుగా మొత్తం పన్నెండు మణుగుల చందనం సమర్పిస్తారు. శ్రావణ పూర్ణిమ నాడు మేలిముసుగు కరాళ చందన సమర్పణతో ఈ ప్రక్రియ ముగుస్తుంది.

వల్మీకం నుంచి వెలికి వచ్చిన తనకు చందనం సమర్పించాలన్నది నృసింహుడి ఆదేశమని స్థలపురాణం చెబుతుండగా, హిరణ్య కశిపుడి వధానంతరం ఉగ్రమూర్తియైన స్వామిని చల్లబరిచేందుకు చందనం సమర్పించారని, అదే ఆనవాయితీగా వస్తోందని భక్తజనుల విశ్వాసం. నృసింహుడు అనగానే ఉగ్రమూర్తి కళ్ల ముందు కదలాడడం సహజం. కానీ సింహాద్రినాథుడు నిజరూపంలో పరమ శాంతమూర్తిగా, లింగాకృతిలో శివకేశవులకు అభేదంగా దర్శనమిస్తాడు.

శ్రీమద్రామానుజులు, శ్రీకృష్ణదేవరాయలు, రెడ్డిరాజులు తదితర ఎందరో ప్రముఖులు ఈ క్షేత్రాన్ని దర్శించారు. రాయలు తమ మాతృమూర్తి నాగదేవమ్మ, సర్వాయలు పేరిట స్వామి వారికి కంఠమాల, వజ్రమాణిక్యాలు, కడియాలు, శంఖు చక్రాలు, పతకం మొదలైన ఆభరణాలు సమర్పించినట్లు ఆలయ ప్రాంగణంలో శాసనం చెబుతోంది. కంచి నుంచి కటకం వరకు పాలించిన అనేకమంది రాజులు, రాణులు స్వామి వారికి భూరి విరాళాలు సమర్పించుకున్నట్లు ఆలయ స్తంభాలపై, ప్రాకార గోడలపై రాతలు తెలియచెబుతాయి. చాళుక్య, చోళ రాజులు,వీరకూట పల్లవుల, వేంగీ చాళుక్యులు, కోరుకొండ నాయకులు, కొప్పుల నాయకులు, నందాపుర రాజులు, గాంగులు, వడ్డాదిమాత్యులు, జంతరనాటి సురభివంశజులు, ఒడిసా గజపతులు తదితరులు సింహాద్రినాథుడిని అర్చించిన వారిలో ఉన్నారు.

'సుందరాయ శుభాంగాయ మంగళాయ మహౌజసే
సింహశైల నివాసాయ శ్రీనృసింహాయ మంగళమ్'

అమిత ఫలదాయిని అక్షయ తృతీయ...

వైశాఖ శుక్ల తదియ తిథి 'అక్షయ తదియ'గా ప్రసిద్ధమైంది. అక్షయం అంటే క్షయం లేనిది (ఎన్నటికి నశించనిది లేదా స్థిరంగా ఉండేది) అని అర్థం. విశేష శుభఫలితాలను ఇచ్చేదిగా, నిండు మనసుతో చేపట్టే కార్యాలు అక్షయం కావాలన్నదే దీని పరమార్థంగా చెబుతారు. త్రేతాయుగం అక్షయ తృతీయనాడే ప్రారంభమైందని విష్ణు పురాణం పేర్కొంటోంది. ఈ రోజున చేసే యజ్ఞయాగాది క్రతువులు, పూజాదికాలు, దాన ధర్మాలు, పితృతర్పణల ఫలితాలు అక్షయంగా ఉంటాయని మహేశ్వరుడు పార్వతీదేవికి చెప్పినట్లు మత్స్య పురాణం, ఆ రోజు చేసే దానధర్మాలు అత్యధిక ఫలితాలను ఇస్తాయని నారద పురాణం పేర్కొంటున్నాయి.

అమిత ఫలదాయినిగా చెప్పే ఈ వ్రతానికి లక్ష్మీనాథుడు అధినాయకుడు. మహావిష్ణువు లక్ష్మీదేవిని పరిణయమాడిన రోజు కూడా ఇదేనట. అందుకే జనులు తమతమ స్థోమతను బట్టి బంగారం లేదా వెండి కొనుగోలు చేసి అమ్మవారికి అలంకరించి పూజలు చేస్తారు. ఆ అవకాశంలేని వారు లవణం సహా నిత్యావసరవస్తువులు కొనుగోలు చేసినా శుభమనే పెద్దలు చెబుతారు. ఈ తిథినాడు చేపట్టే పుణ్యకార్యాలకు సంబంధించి ప్రచారంలో ఉన్న కథ ప్రకారం, పేదరికంలో ఉన్న ధర్మనాముడు అనే వైశ్యుడు తనకు ఉన్నంతలో ఇతరులకు సహాయం చేసేవాడు. కొంతకాలానికి కాలం చేసిన ఆయన క్షత్రియుడిగా జన్మించి జపహోమాదులు నిర్వహిస్తూ, నిత్యాన్నదానం చేయసాగాడు. సంపదను వ్యయం చేసిన కొద్దీ అది 'అక్షయం' అవుతోంది. పూర్వజన్మ సంస్కారం అలా కొనసాగుతూనే ఉంటుందని పెద్దలు చెబుతారు

ఇది ఒక సామాజిక పర్వదినం కూడా. దేశంలోని అనేక ప్రాంతాల్లో పెళ్లికాని పిల్లలకు బొమ్మల పెళ్లిళ్లు జరిపే వేడుక అమలులో ఉంది. దీని వల్ల యోగ్యుడు భర్తగా లభిస్తాడని విశ్వాసం. ఈ పండుగ త్యాగానికి, పరోపకారానికి ప్రతీక. వైశాఖంలో జలదానం కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సహజం. వాటిని ఈ తిథినాడే ప్రారంభిస్తారు. కొత్తగా భూములు కొనడం, భవనాలు, సంస్థలను ప్రారంభించడం శుభంగా, లాభదాయకంగా పరిగణిస్తారు.

ఈ తిథికి ఉన్న మరికొన్ని ప్రత్యేకతలను మననం చేసుకుంటే... పూరి జగన్నాథుడికి ఆషాఢ శుద్ధ విదియ నాటి రథోత్సవానికి రథాల తయారీకి ఈరోజే అంకురార్పణ జరుగుతుంది. చార్‌ధామ్‌లోని గంగోత్రి, యమునోత్రిలను ఈ తిథినాడే తెరుస్తారు. ద్వైత సంప్రదాయపరులు యతుల బృందావనాలకు గంధలేపన చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో శ్రీకృష్ణునికి చందనలేపనం, గౌరీదేవికి డోలోత్సవం నిర్వహిస్తారు.

డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

భారతీయ విలువల్లో



భారతదేశం, హిందూ సమాజం అంటే విశ్వంలోని సమస్త జీవకోటి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని జీవనం చేసే ఉన్నత సంస్కృతి సంప్రదాయాల నిలయం. మలీ ముఖ్యంగా అడవుల్లోను, కొండల్లోను జీవనం సాగించే గిరిజన సమాజం అంటే.. ప్రకృతి పరిరక్షణకు, అత్యున్నత విలువలకు పెట్టింది పేరు. అలాంటి ఈ వనవాసులను దెబ్బతీసి, హిందూ సమాజం నుంచి వీరిని విడదీసేందుకు మతమార్పిడి వంటి కార్యకలాపాలతో అన్యమతాల వారు అనేక పథకాలు వేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వనవాసీ కల్యాణ్ ఆశ్రమ్ సంస్థ ఆ గిరిజన సమాజానికి తోడై నిలిచి, వారి ధర్మాన్ని, సంస్కృతి సంప్రదాయాలను నిలబెట్టేందుకు ఎన్నో సేవలతో విశేష కృషి చేస్తోంది. వీటి గురించి జాగృతి పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వనవాసీ కళ్యాణ ఆశ్రమం, అఖిల భారత సంఘటనా కార్యదర్శి, అతుల్ జోగ్ సవివరంగా తెలియజేశారు. వనవాసీ కల్యాణ్ ఆశ్రమ్ ప్రయాణం, భవిష్య కార్యాచరణ, వనవాసులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టే దిశగా చర్యల ఆవశ్యకత గురించి వెల్లడించారు.

నమస్తే అతుల్ జోగ్ గారు, జాగృతి పాఠకుల తరఫున మీకు సుస్వాగతం. ఈ రోజున మనం గమనిస్తే హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు అనేక కుట్రలు జరుగుతున్నాయి. వాటిలో ప్రధానమైంది, హిందూ సమాజం నుంచి వనవాసులను దూరం చెయ్యాలనుకోవడం. ఈ అంశంలో మరింత లోతుగా వెళ్లే ముందు.. అసలు వనవాసుల పట్ల కల్యాణ్ ఆశ్రమ్ విధానం ఏమిటి?

భారతదేశానికి ఎన్నెన్నో విశిష్టతలున్నాయి. ప్రపంచంలోకెల్లా అతి ఎక్కువ సంఖ్యలో భారత దేశంలోనే వనవాసులు లేదా గిరిజన ప్రజలున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 11 కోట్ల 48 లక్షల మంది, అంటే మొత్తం జనాభాలో 9 శాతం మంది షెడ్యూల్డ్ తెగల ప్రజలున్నారు. మరే దేశంలోనూ ఇంత పెద్ద సంఖ్యలో వనవాసీ ప్రజలు లేరు. మన రాజ్యాంగంలో వీరిని 'జన జాతి' (గిరిజనులు లేదా వనవాసులు) అని పేర్కొన్నారు. నాడు 13 కోట్ల మంది గిరిజనులు, 700 రకాల తెగల వారుండే వారు. మన దేశంలో కేవలం ఢిల్లీ, హరియాణా, పంజాబ్.. ఈ 3 రాష్ట్రాల్లో మాత్రమే వనవాసులు లేరు. ఈ 3 రాష్ట్రాల్లో అడవులు కూడా లేవు. ఇదొక కారణం కావచ్చు. ఈ వివిధ రకాల గిరిజన జాతులకు వారి వారి భాష, వారనత్వం, సంప్రదాయాలు, వేడుకలు వేర్వేరుగా ఉన్నాయి. వీటిలో పోలికలు, వ్యత్యాసాలూ ఉన్నాయి. వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ దృష్టిలో ఈ గిరిజన జాతులన్నీ గొప్పవే.. మన దేశపు గిరిజనులలో భిల్లులు, గోండులు, సంథాలీలు, ముండాలు, బోడోలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. మరికొన్ని గిరిజన జాతుల విషయానికి వస్తే, మీరు అండమాన్‌లో చూస్తే గ్రేటర్ అండమానీ జాతి ఉంది. వీరి సంఖ్య వంద వరకూ ఉండవచ్చు. ఉంగీ జొంగత్ అనే జాతి ప్రజలు 140 మంది మాత్రమే ఉన్నారు. ఇలాంటి అల్ప సంఖ్యాక జాతులు కూడా ఉన్నాయి. ఏమైనప్పటికీ ప్రతి ఒక్క గిరిజన జాతిని సంరక్షించుకోవడం ముఖ్యం. కళ్యాణాశ్రమ్ కోణంలో చూస్తే ఈ వనవాసులందరూ భారతదేశ ప్రజలే.. అందరూ సమానమే. వీరి గురించి ఆలోచించాలి.. వీరి వికాసం సమగ్రంగా ఉండాలి. మరో కోణం ఏమిటంటే, నేడున్న వనవాసీ సమాజంలో గమనిస్తే, దేశంలోని 30 శాతం భూమి అటవీ భూమి, అంటే వనవాసీ క్షేత్రం అన్నమాట. ఈ 30 శాతం భూమిలో 9 శాతం మంది ప్రజలు జీవిస్తున్నారు. ఈ వనవాసుల గురించి మీకేం తెలుసు? అని పట్టణాల్లో నివసిస్తున్న ప్రజలను అడిగితే, గిరిజనులు విద్యలోనూ, సామాజిక జీవనంలోను, ఆర్థికంగాను, వెనుకబడి ఉన్నారని చెబుతారు. అన్నీ ప్రతికూలమైన భావాలే వ్యక్తమవుతాయి. దేశమంతటా వనవాసు లంటే ఇదే భావన నెలకొంది. ఎందుకంటే వారెప్పుడూ వనవాసులను కలిసింది లేదు. ఈ కారణాలవల్ల చాలామంది ఇలాగే అనుకుంటున్నారు.

అయితే 75 ఏళ్లుగా వనవాసుల సేవల్లో కళ్యాణాశ్రమ కార్యకర్తలున్నారు. మా దృష్టికోణం ఏమిటంటే, బహుశా వనవాసులు భౌతిక

ఉన్నతులు వనవాసీలు

సదుపాయాల విషయంలో వెనుకబడి ఉండవచ్చు. అధునాతన వాహనాలు, ఏసీలు, భారీ భవనాల వంటివి ఉండకపోవచ్చు. భౌతిక సంపదలో పేదవారైనప్పటికీ వీరు బిచ్చమెత్తడం మనం చూడం. అబద్ధం ఆడనే ఆడరు. వీరిది సామూహిక జీవనం. నిజమైన భారతీయ విలువలను వనవాసుల్లో చూడవచ్చు. ఢిల్లీకి చెందిన ఒక న్యాయవాది, తన సతీమణితో కలసి ఏడాదికి నాలుగైదు రోజులు వనవాసీ క్షేత్రాలకు వెళుతూ వారి నుంచి ఏదైనా నేర్చుకోవడానికి ప్రయత్నిస్తారు తప్ప ఆ గిరిజనులకు ఏదో నేర్పడానికి కాదు. గతేడాది వారు మధ్యప్రదేశ్‌లోని ఝాంవార్ అనే చోటుకు వెళ్లారు. ఈ ప్రాంతంలో మందిరం ఉందా... అని అక్కడి వారిని అడిగారు. మందిరం లేదు గానీ తమ దేవుడున్నాడన్నారు. ఎక్కడని అడిగితే గ్రామం బయట మర్రి చెట్టు కింద తమ దేవుడు ఉన్నాడన్నారు. తాము కూడా చూస్తామని చెప్పగా పూజారిని పిలిపించారు. మర్రి చెట్టు దగ్గరకొచ్చారు. ఢిల్లీ నుంచి ఎవరో న్యాయవాది మన దేవుడిని చూడటానికి వచ్చారను కుంటూ ఊరివారంతా అక్కడికి రావడం, పూజ చెయ్యడం, ప్రసాదం ఇవ్వడం, దక్షిణ సమర్పించడం అన్నీ జరిగాయి. ఇవన్నీ అయ్యాక ఆ న్యాయవాది 'మీరు ఈ దేవుడికి ఎప్పుడు పూజ చేస్తారు?' అని గ్రామస్తులను అడిగారు.. ఏడాదికి 3 సార్లు పూజ చేస్తామని వారు చెప్పారు. పూజలో దేవుడిని ఏమడుగుతారు? అని న్యాయవాది అడిగారు. గ్రామస్తులకు ఈ ప్రశ్నే అర్థం కాలేదు. మీకు ఏం కావాలని దేవుడిని కోరుకుంటారు? అని న్యాయవాది కాస్త వివరంగా అడిగారు. ఆ ప్రజలు చాలా సేపు ఆలోచించి సమయానికి వానలు పడాలని, సూర్యుని వెలుగులు పడాలని, నదులు పుష్కలంగా నీటితో ప్రవహించాలని, ప్రకృతి శాంతంగా ఉండాలని అడుగుతాం.. అని చెప్పారు. మరి మీరు డబ్బు, ఉద్యోగం, పదోన్నతి వంటివి అడగరా? అని వారిని ప్రశ్నించారు న్యాయవాది. అది దేవుడేం చేస్తాడు... మనం కదా కష్టపడాలి... అని బదులిచ్చారు గ్రామస్తులు. అప్పుడు నిస్వార్థ భక్తి అంటే ఏమిటన్నది ఆ న్యాయవాదికి అర్థమైంది. వనవాసులకు అది మాత్రమే తెలుసు. మన పట్టణవాసులమైతే దేవుడిని ఎన్నో కోరికలు కోరతాం.. అది జరిగితే ఇదిస్తా... ఇది జరిగితే అదిస్తా అంటుంటాం.. అంతా వ్యాపారం అయిపోయింది. గ్రామీణులు భక్తితో ఉంటారు తప్ప దేవుడి నుంచి ఆశించరు. రామ దర్శనం చేసుకున్న శబరి, ఆయన్ని ఏమీ కోరలేదు. ఇలాంటి భారతీయ విలువలను ఈ వనవాసీ ప్రజల్లో నేటికీ చూడవచ్చు. వీరిని వెనుకబడినవారు అంటుంటాం మనం.

ఈ వనవాసీ సమాజంలో దేశపు ధర్మం, సంస్కృతి విషయంలో పెద్ద సంఘర్షణ కూడా ఉంది. మీరు మహాభారత కాలం చూస్తే.. హిడింబి, ఆమె కుమారుడైన ఘటోత్కచుడు, బర్బరీకుడు, ఏకలవ్యుడు వీరంతా వనవాసులే. నాటి సమాజంలో వీరి మధ్య భేదభావాలు లేవు, సమరసత నెలకొని ఉంది. నాటి నుంచి.. మొఘలులతో పోరాడిన రాణి దుర్గావతి, బ్రిటిష్ వారిని ఎదిరించిన భగవాన్ బిర్సాముండా, తెలంగాణకు చెందిన అమరవీరుడు రాంజీ గోండు ఇలా ఎందరో దేశం కోసం ప్రాణాలర్పించారు. భారత ఇతిహాసంలో రెండు రకాల సంఘర్షణలు కనిపిస్తాయి, పట్టణ ప్రాంతాలవారైన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, మదన్‌లాల్‌ధింగ్రా వంటి వారూ పోరాటాలు చేశారు. వీరు తుపాకులు చేతబట్టి బ్రిటిష్ వారిని మట్టుబెట్టడం, తర్వాత వారు ఉరికంబాలెక్కడం, జనం చూస్తుండటం మనకు తెలుసు. వీరి పోరాటానికి నాటి ప్రజల మద్దతు లేదు.

వనవాసీ క్షేత్రంలో చూస్తే బిర్సాముండా గురించి మనకు తెలుసు, ఆయనతో పాటు ఎందరో అమరులయ్యారు. వీరి పేర్లు కూడా తెలియవు. తెలంగాణలోని నిర్మల్ దగ్గర రాంజీ గోండును నాటి ప్రభుత్వం పట్టుకున్నప్పుడు చెట్టుకు కట్టి ఉరి తీశారు.

వనవాసీ వీరులు.. మహిళలు కావచ్చు, పురుషులు కావచ్చు.. ఏనాడూ ఒంటరి పోరాటం చెయ్యలేదు. వారి సమాజం సైతం వారితో పాటు కలసి పోరాడింది. అంతటి ఉన్నతమైన ఈ సమాజాన్ని అప్రతిష్టపాలు చెయ్యడానికి బ్రిటిష్ వారు కుట్రలు పన్నారు. 1871లో మన దేశంలో మొదటి జనగణన జరిగినప్పుడు ఈ గిరిజన జాతుల ప్రజలను క్రిమినల్ ట్రైబ్ యాక్ట్ పరిధిలోకి తీసుకు వచ్చారు. అంటే, గిరిజనులు/వనవాసులందరూ నేరస్తులు అని తీర్మానించేశారు.

ఆయనతో పాటు వెయ్యిమందిని ఉరి తీశారు. వీరి పేర్లు కూడా తెలియవు. వనవాసీ వీరులు.. మహిళలు కావచ్చు, పురుషులు కావచ్చు.. ఏనాడూ ఒంటరి పోరాటం చెయ్యలేదు. వారి సమాజం సైతం వారితో పాటు కలసి పోరాడింది. అంతటి ఉన్నతమైన ఈ సమాజాన్ని అప్రతిష్టపాలు చెయ్యడానికి బ్రిటిష్ వారు కుట్రలు పన్నారు. 1871లో మన దేశంలో మొదటి జనగణన జరిగినప్పుడు ఈ గిరిజన జాతుల ప్రజలను క్రిమినల్ ట్రైబ్ యాక్ట్ పరిధిలోకి తీసుకు వచ్చారు. అంటే, గిరిజనులు/వనవాసులందరూ నేరస్తులు అని తీర్మానం చేశారు. అంటే, ఆ జాతుల్లో అప్పుడే పుట్టిన పసికందులు పుట్టుకతోనే నేరస్తులన్న మాట. భగవంతుని స్వరూపాలైన ఆ పసివారిని కూడా అపరాధులను చేశారు. ఇంతకు మించిన పాపం మరేదీ లేదు. ఇదంతా చూసిన పట్టణ ప్రజలు ఆ అమాయక గిరిజనవాసులను నేరస్తులని, వెనుకబడినవారని, అసభ్యులని, నిరుపేదలని వారిపట్ల ప్రతికూల భావాలను పెంచుకున్నారు. హాలీవుడ్/బాలీవుడ్ సినిమాల్లో కూడా గిరిజనులను అలాగే చూపించి ఒక ముద్ర వేసేశారు. కానీ వాస్తవం చాలా భిన్నమైనది. వనవాసీ కళ్యాణాశ్రమ్ దృష్టిలో చూసినప్పుడు వనవాసీ సమాజం అనేది మన దేశంలోనే ఒక గొప్ప సభ్య సమాజం.

మీరు వనవాసీ క్షేత్రాల్లో విశేషంగా పర్యటనలు చేశారు. ఒక ఆదర్శ వనవాసీ గ్రామం/గిరిజన గ్రామం అంటే ఎలా ఉంటుంది?

వనవాసీ గ్రామాన్ని మీరు గమనిస్తే, నివాసుల ఇళ్లన్నీ ఒకేలా ఉంటాయి. ఒకరి ఇల్లు బహుళ అంతస్తులతోను, మరొకరిది గుడిసె... ఇలా అంతరాలతో ఉండవు. వారంతా సమానంగా ఎదుగుతారు. మా కార్యకర్తలు గిరిజనుల ఊళ్లకు వెళ్లినప్పుడు ఏ ఇంటికీ కంచె అన్నది కనిపించలేదు. ఇప్పటికీ అంతే.. మీ ఇళ్లకు కంచె ఎందుకు లేదని ఆ వనవాసులను అడిగితే, అసలు కంచె ఎందుకు పెట్టుకోవాలని వారు ఎదురు ప్రశ్నించారు.. దానికి, మీ భూమి ఎంత? పక్కవారు లేదా ఎదుటివారి భూమి ఎంత అనేది ఎలా తెలుస్తుంది? అని ప్రశ్నించారు కార్యకర్తలు. అందుకు, అసలు ఈ భూమి అనేది నాది కాదు, ఈ ఊరిది, ఈ సమాజానిది అని బదులిచ్చారు. "నేను ఉండటానికి ఎంత భూమి అవసరమో నాకు అంత ఇచ్చారు, నా పక్కవారికి ఎంత అవసరమో అంత ఈ సమాజం ఇచ్చింది".. అని ఆ గిరిజనులు జవాబిచ్చారు. ఒకవేళ ఎవరైనా ఆక్రమిస్తే సమస్య పరిష్కరించడానికి గ్రామ పంచాయితీ ఉంది, కోర్టుకు ఎందుకెళ్లాలి? అని వారు అన్నారు. అంటే, వనరులనేవి సమాజానివి.. వ్యక్తిగత ఆస్తులనే భావన భారతదేశంలో లేనే లేదు. స్వంత ఆస్తులు అనే భావన పాశ్చాత్య దేశాల నుంచి వచ్చింది. వనవాసీ గ్రామాలు ఈ విధంగా

ఉంటాయి. ఇక్కడ అన్నీ నియమానుసారంగా ఉంటాయి, ఆ నియమాలను ప్రజలు గౌరవిస్తారు. ఈ గ్రామాల్లో కార్చిచ్చు, దావానలం లాంటి ప్రమాదాలు సంభవించి ఎవరి ఇల్లయినా కాలిపోతే ఊరివారంతా అడవి నుంచి కట్టెలు తెచ్చి, బాధిత కుటుంబానికి ఇల్లు కట్టి, వారి అవసరాలకు కావలసిన వస్తు సామగ్రిని సమకూర్చుతారు. సాయం కోసం ఎవరూ దరఖాస్తులు తీసుకుని కలెక్టర్, ఎమ్మెల్యే, ఎంపీల దగ్గరికి వెళ్లరు. ఇదే ఆత్మనిర్భరత అంటే. వనవాసీ గ్రామాలలో దీన్ని చూడవచ్చు. ఇందుకే, మేం కళ్యాణాశ్రమంలో ఒక పాట పాడుకుంటాం.. దాని అర్థం, సరియైన భారతావనిని దర్శించాలనుకుంటే వనవాసీ గ్రామాల్లో పుట్టాలి అని.

ఇంతటి అత్యున్నతమైనటువంటి విలువలు గిరిజన సమాజంలో ఉన్నాయి కదా.. ఆ సమాజం నేడున్న పరిస్థితి ఏమిటో మాకు వివరించండి..

నేటి స్థితి కూడా అలాగే ఉంది. అయితే, నేను ఇంతకుముందు చెప్పినట్టుగా, పట్టణవాసులు వారిని వెనుకబడినవారని అనుకుంటుంటారు. నగరాల నుంచి వనవాసీ గ్రామాల్లోకి వెళ్లేవారంతా, వారికి ఏదో నేర్పాలనే మనోభావంతో వెళుతుంటారు. సేవ చెయ్యడానికంటూ వెళ్లేవారు కూడా ఆ గిరిజనులకు ఏదో నేర్పిద్దామనే ఆలోచనతో ఉంటారు. వీరు చెప్పేది వినీ వినీ ఆ గిరిజనులు కూడా తాము వెనుకబడి ఉన్నామేమోనని అనుకునే పరిస్థితి వచ్చింది. కానీ, వారు వెనుకబడి లేరు. చివరికి తాము అభివృద్ధి చెందాలంటే తమ ప్రాంతాలు కూడా పట్టణాల్లాగా మారాలి (అర్బనైజ్) అని, తమకు ఇంగ్లీష్ బాష తెలియాలి.. అనుకుంటున్నారు. మాడ్రనైజేషన్ అంటే వెస్ట్రనైజేషన్ అని నగరాల్లో అనుకుంటున్నట్టే, గిరిజన ప్రాంతాల్లోని వారు కూడా అదే ఆలోచనలోకి వచ్చారు. తమకు చెందినవన్నీ పాతకాలానివి అని భావిస్తున్నారు. అయితే ఇలాంటి భావాలు క్రమంగా దూరం కావడం కూడా మొదలైంది. గ్రామాల్లో ఒకప్పుడు చదువుకున్నవారు ఉండేవారు కాదు. నేడు రాయడం, చదవడం వచ్చినవారు పెరిగారు. గ్రామవాసులు కూడా డాక్టర్లు, ఇంజనీర్లు అవుతున్నారు. పట్టణాలకు వస్తున్నారు. మొదట్లో కమ్యూనికేషన్ అనేది ఉండేది కాదు. దాంతో కోరికలు కూడా ఉండేవి కాదు. ఏదో పొలం చూసుకోవడం, కాస్త చదువుకుని టీచర్ కావడం.. దీనికి మించిన ఆశయాలేమీ ఉండేవి కాదు. ఇప్పుడు ఇంటర్నెట్, మొబైల్ సహా ఎంతో సాంకేతిక అభివృద్ధి ప్రవేశించింది. అక్కడ నేటి యువతరంలో ఆశయాలు, ఆకాంక్షలు పెరిగాయి. మన విద్యా విధానం అందరినీ ఒకే ప్రమాణాలతో చూస్తోంది. ఎవరిలోనైతే గణితం, ఆంగ్లం, సామాజిక విజ్ఞానం ఎక్కువగా ఉంటుందో వారినే ఉన్నతులుగా లెక్కిస్తారు. ఇక్కడ చూస్తే లెక్కల్లో ఫెయిల్ అయినప్పటికీ విలువిద్య (ఆర్చరీ)లో మంచి ప్రవీణులు ఉంటారు. దానికేమంటారు? ఒలింపిక్స్‌కి వెళ్లాలంటే అక్కడ లెక్కల ప్రావీణ్యం ఉంటే కుదరదు కదా.. ప్రతి సమాజంలోనూ దానికంటూ ఒక ప్రావీణ్యత ఉంటుంది. దాన్ని మనం ఎలా అభివృద్ధి చెయ్యగలం అనేది ఆలోచించాలి.

వనవాసీ సమాజం కోసం వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ ఎన్నో సేవలు చేస్తోంది. గిరిజన సమాజంలో సహజంగానే పరస్పర సహకారం, దాన ధర్మాలు, ప్రకృతిని కాపాడుకోవడం లాంటి ఎన్నో ఉన్నత విలువలున్నాయి, అటువంటి గిరిజన సమాజం వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ నుంచి ఎటువంటి సహాయం అవసరమైన స్థితిలో ఉంది?

కళ్యాణాశ్రమ్ చేసే సేవలు చూస్తే, మేం ప్రాథమికంగా విద్యారంగంలో పనిచేస్తుంటాం. ఒక పాతిక ముప్ఫయ్ ఏళ్ల కిందట చూస్తే, ప్రాథమిక విద్యా వ్యవస్థ లేని చోట ఈ వ్యవస్థను ప్రారంభించాం. అయితే, బడికి ఇవాళ వచ్చిన పిల్లలు మర్నాడు కనిపించరు. సెలవులిచ్చినప్పుడు ఇంటికి వెళ్లిన పిల్లలు తిరిగి బడికి రానే రారు.. టీచర్లు పిల్లల ఇంటికెళ్లి పాఠశాలను తెరిచాం రమ్మని పిలిస్తే, మమ్మల్ని రమ్మని పిలవలేదు కదా.. అని నవ్వుతూ చెప్పేవారు. నాడు ఆ ప్రాంతాల్లో పిల్లలు చదువుకోవడం అనేది వారికంటే కూడా కళ్యాణాశ్రమానికి అవసరం అన్నట్టుండే పరిస్థితి ఉండేది. నేడు ఆ పరిస్థితి మారింది. గిరిజన బాలలు చక్కగా చదువుకుంటున్నారు. ప్రభుత్వం వైపు నుంచి కూడా మెరుగైన వసతులు సమకూరాయి. ఈ క్రమంలో కళ్యాణాశ్రమం ద్వారా ఫార్మల్ స్కూల్స్, కోచింగ్ సెంటర్లు అక్కడ నడుస్తున్నాయి. దేశవ్యాప్తంగా వేలాది మంది పిల్లలు చదువుకుంటున్నారు. వారి ఆకాంక్షల మేరకు వైద్యం, ఐటీ, ఐఐటీలోకి వెళ్లేందుకు శిక్షణ ఇస్తున్నాం. అవన్నీ వారు సాధిస్తున్నారు. ప్రభుత్వ పరీక్షలు రాసి సర్కారు ఉద్యోగాల్లోకి కూడా వెళుతున్నారు. బ్యాంకింగ్, రెవెన్యూ విభాగాల్లోకి ప్రవేశిస్తున్నారు. అలాగే ఆరోగ్య విభాగం, గ్రామ వికాస కార్యకలాపాల్లోనూ కళ్యాణాశ్రమ్ సేవలందిస్తోంది. పట్టణాల్లో చదువుకునే వనవాసీ పిల్లల కోసం వసతి గృహాలు నిర్వహిస్తున్నాం.

వనవాసులను హిందూ సమాజం నుంచి దూరం చేసే ప్రయత్నం ఒకవైపు వేగంగా జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో వనవాసులతో పాటు, వారి ధర్మ సంస్కృతి పరిరక్షణకు కల్యాణ్ ఆశ్రమ్ ఏం చేస్తోంది. ఇందులో హిందూ సమాజ కర్తవ్యం ఏమిటి?

గిరిజన సమాజం అనేది హిందూ సమాజం నుంచి విడదీయలేని అవిభాజ్య మూలం. వారు (గిరిజన సమాజం) మన ధర్మాన్ని రక్షించారు. ఆ సమాజం ఎప్పటికీ మన నుంచి వేరు కానే కాదు. అయితే ఇక్కడ భారతీయ ఆలోచన, పాశ్చాత్య ఆలోచన అనేవి రెండున్నాయి. ఈ రెండవది సెమెటిక్ మతం. ఇది ఏమంటుందంటే, ఒక ధర్మం (మతం) అనేది ఉందంటే కచ్చితంగా ఒక ధార్మిక గ్రంథం కూడా ఉండి తీరాలి. అది కూడా ఒక్కటే పుస్తకం ఉండాలి, రెండు మూడు ఉండరాదంటుంది. దేవుడు ఒక్కరే ఉండాలి, రెండవ దేవుడు ఉండరాదంటుంది. ఒకే పద్ధతిలో ప్రార్థన చెయ్యాలి, అప్పుడే ఆ దేవుడు ప్రసన్నమవుతారు. మరొకటేమిటంటే, నిశ్చయించిన ప్రకారమే ప్రార్థనా స్థలం ఉండాలి. ఆ మతానికి ఒక వ్యవస్థాపకులు కూడా ఉండాలి. ఇదీ సెమెటిక్ మతం. ఇక భారతీయ విధానాన్ని చూస్తే, మన హిందూ ధర్మం ఎప్పుడు మొదలైంది? భూమి పుట్టి మానవుడు పాదం మోపినప్పటి నుంచీ మన ధర్మం ఉందని విశ్వసిస్తాం. ఒకే గ్రంథం, ఒకే దేవుడు, ఒకే పూజా స్థానానికి పరిమితం కాదు. ఇందువల్ల దీన్ని అర్థం చేసుకోవడం పాశ్చాత్యులకు సాధ్యం కాలేదు. అది వారి సమస్య, మనది కాదు. కానీ, వారు మాత్రం మాకు ఒకడే దేవుడు, మీకు ఇంతమంది ఉన్నారు.. మాకు ఒకటే మత గ్రంథం, మీకు మత గ్రంథం ఏది? అంటూ వాదిస్తారు. మనవాళ్లు వీటిని క్షుణ్ణంగా తెలుసుకున్నవారు కాకపోవడంతో జవాబిచ్చే పరిస్థితి ఉండదు. మరోవైపు భారతదేశంలోని సామాజిక వ్యవస్థను గమనిస్తే, నేను ఇంతకుముందు చెప్పినట్టుగా గిరిజన గ్రామాలు అడవుల్లో ఎక్కడో ఉంటాయి. భారతీయులు స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న రోజుల్లో క్రైస్తవ మిషనరీలు ఆ గ్రామాలకు వెళ్లి తామెంతో దూరం నుంచి వచ్చి సేవ చేస్తున్నామని చెప్పేవారు. 1947లో మనకు స్వాతంత్ర్యం వచ్చాక ఠక్కర్

బప్పాజీ వనవాసి సమాజంలో భారతీయ ఆదిమ్‌జాతి సేవక్ సంఘ్ పేరిట సేవాకార్యం చేపట్టారు. 1952లో కళ్యాణాశ్రమ్ సేవలు ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే వనవాసీ కార్యాన్నే ప్రాధాన్యంగా తీసుకున్నాం. రాజ్యాంగంలో బాబా సాహెబ్ అంబేద్కర్ కూడా ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గుర్తింపునిచ్చారు. ఆర్టికల్ 341 ఎస్సీలకు, 342 ఎస్టీలకు హోదానిచ్చింది. విద్య, ఉద్యోగాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్ కల్పించారు. అసెంబ్లీలు, పార్లమెంట్ ఎన్నికలప్పుడు పోటీ చెయ్యడానికి ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పరిచారు. తద్వారా వారి వికాసానికి మార్గం ఏర్పరిచారు. అయినప్పటికీ, అన్యమతస్తులు వారి మనసు విరిచేలా అక్కడ అభివృద్ధి ఏమీ జరగలేదని, మా మతంలోకి వస్తే ఇంకా బాగుపడతారని మాయమాటలు చెప్పి మతమార్పిడులకు పాల్పడుతున్నారు. కళ్యాణాశ్రమ్ విషయానికి వస్తే ప్రతి ఒక్క గిరిజన తెగకు సంబంధించిన వారసత్వ ధర్మం ఏదయితే ఉందో దాని సంరక్షణ, పరిరక్షణ, వికాసం కోసం పని చేస్తుంది. నేను గణేశున్ని పూజిస్తాను, అయితే నాగాలాండ్ వెళ్లినప్పుడు అక్కడి వారికి గణేశ పూజ నేర్పలేదు. అక్కడున్న అంగామీ అనే గిరిజన జాతివారిలో వారి సంప్రదాయ పూజా విధికి మాత్రమే ప్రాధాన్యతనిచ్చాను. మనకు అయ్యప్ప తెలుసు, వారు మరో పేరుతో పూజించే దైవం మనకు తెలియకపోవచ్చు. వారిలో పంటలు చేతికొచ్చాక భగవంతునికి ధన్యవాదాలు చెప్పే వేడుక ఒకటి ఉంది. నేను కూడా అందులో పాలుపంచుకున్నాను. మీరు రాణి గైడిన్ల్యు పేరు వినే ఉంటారు. ఆమె నాగాల సంస్కృతి పరిరక్షణ కోసం హరక్కా ఉద్యమాన్ని తీసుకువచ్చారు. నాగా ప్రజల మందిరాన్ని కిలొంకాయి అంటారు. వారు దైవాన్ని కింకావు అంటారు. అక్కడ జరిగే పూజల్లో నేనూ పాల్గొన్నాను. ఇక్కడ గోండు సమాజాన్ని తీసుకోండి. వారికంటూ ప్రత్యేక సంస్కృతి ఉంది. దీని వికాసం కోసం కూడా మేం పని చేస్తాం. మనం అంతటా దైవాన్ని చూస్తాము. సెమెటిక్ మతం దైవాన్ని అంతటా చూడదు. తాము ప్రార్థించే చోట మాత్రమే దేవుడున్నాడని నమ్ముతారు. కళ్యాణాశ్రమ్ కన్వర్షన్ చెయ్యదు, మన ధర్మాన్ని పరిరక్షిస్తుంది. ప్రతి తెగకు చెందిన పూర్వీకుల ధర్మం ఏదైతే ఉందో దానిని రక్షించుకోవాలి. ఈ క్రమంలో హిందువులు పాటించే ఆచారాలు వనవాసుల్లో లేవంటూ కొందరు మాట్లాడతారు. మరణించినవారి దేహాన్ని ఒకచోట ఖననం చేస్తారు, మరొక చోట దహనం చేస్తారు. అయితే ఏంటి? ఎవరి పద్ధతుల్లో వారు చేసుకుంటారు. అదేమీ సమస్య కాదు. అయితే, ఆయా తెగల జీవన ధర్మం కోసం పోరాడిన పెద్దలు ఎవరైతే ఉన్నారో వారిని జాతీయ వీరులుగా గౌరవిస్తాం. అందువల్ల భగవాన్ బిర్సాముండా కేవలం ముండా తెగవారికి మాత్రమే కాదు యావత్ భారతదేశానికే మహాపురుషుడు.

ప్రస్తుతం జన్ జాతీ సురక్షా మంచ్ సంస్థ డీ-లిస్టింగ్ డిమాండ్ కోసం పోరాడుతోంది. డీ-లిస్టింగ్ అంటే ఏమిటి?

ముందుగా డీ-లిస్టింగ్ డిమాండ్ సురక్షా మంచ్ చేపట్టింది కాదు. దానిని వీరు తమ చేతుల్లోకి తీసుకున్నారు. నిజానికి డీ-లిస్టింగ్ డిమాండ్ చేసినవారు కాంగ్రెస్ పార్టీకి చెందిన అత్యంత సీనియర్ నాయకుడు, ఒకప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కార్తీక్ ఓరాన్. ఆయన నేటి జార్ఖండ్ ప్రాంతానికి చెందిన గిరిజనుడు, మంచి తెలివితేటలున్న వ్యక్తి. ఇంగ్లాండ్‌లో ఇంజనీరింగ్ చేశారాయన. అక్కడి కంపెనీల్లో పని చేస్తూ పెద్ద పెద్ద ప్రాజెక్టుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఇలాంటి వ్యక్తి మన దేశానికి సేవ చెయ్యాలంటూ నెహ్రూ ఆయన్ని స్వదేశానికి రప్పించారు. తర్వాత ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. 1967లో ఆయన పార్లమెంట్‌లో ఈ సమస్యను లేవనెత్తారు. షెడ్యూల్డు కులాలవారిని గుర్తిస్తున్న ఆర్టికల్ 341 సవరణ జరిగినప్పుడు, షెడ్యూల్ కులస్తులెవరైనా క్రైస్తవులుగా లేదా ముస్లింలుగా మతం మారితే వారికి ఇక షెడ్యూలు కులస్తులనే గుర్తింపు ఉండదని స్పష్టం చేయడం జరిగింది. అంటే, వీరికి రిజర్వేషన్ కూడా లభించదు. ఎందుకంటే, భారతీయ హిందు సమాజంలోని కులవ్యవస్థ క్రైస్తవం, ఇస్లాంలో లేదని, అంతా సమానమే అంటున్న క్రమంలో ఇందులోకి మతమార్పిడి జరిగిన షెడ్యూల్ కులస్తులకు ఆ గుర్తింపు ఇక ఉండదు. అయితే షెడ్యూల్డ్ తెగల (గిరిజన)ను గుర్తిస్తున్న ఆర్టికల్ 342లో వీరి మతమార్పిడికి సంబంధించిన ప్రస్తావన లేదు. అయితే, కార్తీక్ ఓరాన్ ఒక అధ్యయనం చేసినప్పుడు ఆయన గుర్తించింది ఏమిటంటే, తమ గిరిజన సమాజంలోని 80 శాతం వనవాసీ హిందువులు 20 శాతం ప్రయోజనాలు మాత్రమే పొందుతుండగా మతం మార్చుకున్న వనవాసీలు 80 శాతం ప్రయోజనాలు అందుకుంటున్నారు. దీంతో హిందువులుగానే ఉన్న గిరిజనులకు అన్యాయం జరుగుతోంది. ఫలితంగా పూర్వీకులనుసరించిన హిందూ మతాన్ని పాటించేవారికి మాత్రమే రిజర్వేషన్ లభించాలని ప్రతిపాదన తెచ్చి జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేశారు. ఈ కమిటీ రెండేళ్ల పాటు 1968 నుంచి 1970 వరకూ దేశమంతా పర్యటించి, సమావేశాలు నిర్వహించి ఈ డిమాండ్ న్యాయమైనదన్న నిర్ణయానికి వచ్చింది. ఆ సమయంలో కార్తీక్ ఓరాన్ వద్ద ఈ డిమాండ్‌కి అనుకూలంగా 348 మంది ఎంపీల సంతకాలు కూడా ఉన్నాయి. మెజారిటీ ఉందికానీ, విదేశీ శక్తుల ఒత్తిడి కావచ్చు, క్రైస్తవ లాబీ ఒత్తిడి కావచ్చు నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఈ డిమాండ్ వైపు మొగ్గు చూపలేదు. దాంతో ఇది చల్లబడిపోయింది. నాటి నుంచి 55 ఏళ్లుగా పెండింగ్‌లోనే ఉండిపోయింది. 2006లో జన్ జాతీ సురక్షా మంచ్ వనవాసీ నేతలతో సమావేశమై ఈ అంశంపై చర్చించి 2009లో ఈ డిమాండ్‌కు మద్దతుగా 26 లక్షల మంది గిరిజన ఓటర్ల సంతకాలు తీసుకుంది. వాటితో నాటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్‌కి మెమోరాండం సమర్పించింది. దేశంలో ఇలాంటి ఒక అన్యాయం జరుగుతోందని ఆమెకు కూడా తెలీదు. ఆమె కూడా ఇందుకు అనుగుణంగా స్పందించినప్పటికీ కార్యాచరణ జరగలేదు. ఇది రాజకీయంగా తీసుకోవలసిన నిర్ణయం. తర్వాత గత కొన్నేళ్లుగా సురక్షా మంచ్ ద్వారా జిల్లా స్థాయిలోను, కింది స్థాయుల్లోను ర్యాలీలు జరిగాయి. తెలంగాణలోని ఆదిలాబాద్ ప్రాంతంలో కూడా దాదాపు 20 వేలమంది గిరిజనులతో ప్రదర్శనలు జరిగాయి. బహుశా అది తెలంగాణలోనే పెద్ద ర్యాలీ కావచ్చు. ఆ విధంగా 22 రాష్ట్రాల్లోనూ ర్యాలీలు జరిగాయి. దీంతో ఈ డిమాండ్ సజీవంగా నిలిచింది. మన ధర్మ సంస్కృతిని

1952లో కళ్యాణాశ్రమ్ సేవలు ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే వనవాసీ కార్యాన్నే ప్రాధాన్యంగా తీసుకున్నాం. రాజ్యాంగంలో బాబా సాహెబ్ అంబేద్కర్ కూడా ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గుర్తింపునిచ్చారు. ఆర్టికల్ 341 ఎస్సీలకు, 342 ఎస్టీలకు హోదానిచ్చింది. విద్య, ఉద్యోగాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్ కల్పించారు. అసెంబ్లీలు, పార్లమెంట్ ఎన్నికలప్పుడు పోటీ చెయ్యడానికి ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పరిచారు. తద్వారా వారి వికాసానికి మార్గం ఏర్పరిచారు. అయినప్పటికీ, అన్యమతస్తులు వారి మనసు విరిచేలా అక్కడ అభివృద్ధి ఏమీ జరగలేదని, మా మతంలోకి వస్తే ఇంకా బాగుపడతారని మాయమాటలు చెప్పి మతమార్పిడులకు పాల్పడుతున్నారు.

నిలిపే ఈ పని జరగాలని, ఇది భారతదేశానికి ఎంతో ఆవశ్యకమని అందరూ విశ్వసిస్తున్నారు. సురక్షా మంచ్ ఈ పోరాటం చేస్తూ 450 మంది ఎంపీలను నేరుగా కలిసింది,, వారిలో చాలామంది దీనికి మద్దతు తెలిపారు.

వచ్చే మే నెలలో ఢిల్లీ వేదికగా భారీ ఎత్తున డీ-లిస్టింగ్ ర్యాలీ జరుగనుంది కదా... దీని గురించి మాకు కాస్త సమాచారం ఇవ్వండి..

ఈ ర్యాలీ ఇప్పటి వరకూ చాలా రాష్ట్రాల్లో జరిగింది. అయితే, ఈ గళం ఢిల్లీ వరకూ చేరలేదు. ఢిల్లీ మీడియా అంటే అది ప్రధాన ప్రవంతితో ముడిపడిన జాతీయ మీడియా అని చెప్పాలి. ఈ కారణంగా అక్కడ ఈ డిమాండ్‌పై గళమెత్తడం కోసం సురక్షా మంచ్‌లోని గిరిజన నేతలందరూ రాయ్‌పూర్‌లో సమావేశమయ్యారు. తర్వాత ఛత్తీస్‌గఢ్‌లో మరోచోట కూడా సమావేశం నిర్వహించారు. వేర్వేరు

రాష్ట్రాల్లో ర్యాలీలు జరిగిన తర్వాత ఈ గళం ఢిల్లీని తాకాలని ఈ నేతలు నిర్ణయించుకున్నారు. అదృష్టవశాత్తూ గత రెండు మూడేళ్లలో ఈ డీ-లిస్టింగ్ అంశంపై పార్లమెంటులో కూడా చర్చ జరిగింది. ప్రశ్నలు అడగడం కూడా జరిగింది. ఈ ర్యాలీ అనంతరం కేంద్ర ప్రభుత్వం కూడా సరైన ఆలోచన చేయగలదు.

కేంద్రంలో ఇప్పుడు ఒక బలమైన ప్రభుత్వం ఉన్నందువల్ల కశ్మీర్, రామమందిరం, ట్రిపుల్ తలాక్ విషయాల్లో చేసినట్లే, డీ-లిస్టింగ్ విషయంలోనూ న్యాయం జరుగుతుందని గిరిజన నేతలందరూ నమ్మకంతో ఉన్నారు. ప్రజల మనో భావాలకు అనుగుణంగా నడిచే ఒక ప్రభుత్వానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు. ఆయన ముందుకు ఈ డిమాండ్ ప్రత్యక్షంగా వెళ్లాల్సి ఉంది. అందుకే ఈ ప్రయత్నమంతా. ఇదేమీ రాజకీయ ర్యాలీ కాదు. ఇది గిరిజన సమాజపు మనోభావ వ్యక్తికరణ. మన ధర్మం పట్ల విశ్వాసంతో మన సంస్కృతిని ఆచరించే వారికే రిజర్వేషన్ లభించాలి. ఈ ఆకాంక్ష, ఆశయంతోనే ఈ ర్యాలీలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరూ దీనిని స్వాగతిస్తు న్నారు.

వనవాసీ క్షేత్రాల్లో మీ విస్తృత పర్యటనలు, అనుభవాల నుంచి ఒక మరచిపోలేని సంఘటన ఏదైనా మాతో పంచుకోండి

నేను నాగాలాండ్‌లో పనిచేస్తున్నప్పుడు మేం ఊరూరూ తిరిగేవారం. రాణి గైడిన్ల్యూ ప్రారంభించిన హరక్కా ఉద్యమం గురించి నేను ఇంతకు ముందు చెప్పాను కదా.. ఆ ఉద్యమకారులు ధర్మప్రచారం కోసం ఊరూరూ వెళ్లేవారు. నాకూ అందులో పాల్గొనే అవకాశం వచ్చింది. అంతా పాదయాత్రే. ఆ సమయంలో నాగాలాండ్ – మణిపూర్ సరిహద్దుల్లో ఉన్న మగువాం అనే గ్రామానికి వెళ్లాము. మా కార్యక్రమంలో భాగంగా అక్కడి ప్రతి కుటుంబాన్నీ కలుసుకొని వారి యోగక్షేమాలను విచారించాలి. ఒక ఇంట్లో ఒక ఒంటరి వృద్ధురాలున్నారు. ఆమెకు ఇంకెవరూలేరు. ఆమెకు అనారోగ్యంగా ఉందని తెలిసింది. నాతో ఉన్న ఒక నాగా కార్యకర్త ఆమెకు 10 బిళ్లలున్న పారాసిటమాల్ స్ట్రిప్ ఇచ్చాడు. ఆమె తన జబ్బు తగ్గడానికి నాలుగు బిళ్లలు చాలని, 10 అవసరం లేదని చెప్పింది. మా కార్యకర్త, మీకు అవసరపడవచ్చు ఉంచుకోమ్మా... అని చెప్పాడు. ఆమె నిరాకరిస్తూ నాకు నాలుగు చాలంటూ మిగిలినవి ఎవరికైనా పనికి వస్తాయని చెప్పి ఆరు బిళ్లలు తిరిగిచ్చేసింది. పైగా తన వద్ద ఈ మందులకు ఇవ్వడానికి డబ్బులు లేవంది. మా కార్యకర్త డబ్బులు అవసరం లేదని, మీ ఆశీర్వాదాలు ఇవ్వండి చాలు అని చెప్పాడు. కానీ ఆమె నేను ఏదీ ఉచితంగా తీసుకోను అంటూ తన ఇంట్లో ఉన్న 3 కోడిగుడ్లు తెచ్చి మాతో ఉన్న ఆ కార్యకర్తకు ఇచ్చింది. నేను ఇదంతా చూస్తున్నాను. మనం ఎవరినైతే వెనుకబడిన వారు అని అంటున్నామో.. వారిలో వ్యక్తమైన అత్యున్నత ధార్మిక గుణం ఇది. ఇప్పుడు చెప్పండి ఎవరు అనాగరికులు... ఎవరికి ఎవరు ఏమి నేర్పాలో..?

ఇంటర్వ్యూ: గుళ్ళపూడి శ్రీనివాస కుమార్,
డిజిటల్ ఎడిటర్, జాగృతి

ఇంటర్నెట్, వాట్సాప్, గూగుల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వంటి సోషల్ మీడియా వేదికలు ఈ కాలంలో మన జీవితంలో విడదీయరాని భాగాలుగా మారిపోయాయి. ముఖ్యంగా యువ తల్లిదండ్రుల జీవితాల్లో ఇవి "అవసరమైన చెడు" (necessary evil)గా నిలుస్తున్నాయి. సాంకేతిక అభివృద్ధి మనకు ఎన్నో సౌకర్యాలు, అవకాశాలు అందించినప్పటికీ, అదే సమయంలో అనేక సమస్యలు, ఒత్తిడులు, గందరగోళాలు కూడా తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటి ప్రభావం కుటుంబ వ్యవస్థపై ఎలా పడుతోంది అనే విషయాన్ని లోతుగా పరిశీలించడం అవసరం.

ఇంటర్నెట్ ప్రపంచాన్ని మన చేతిలోకి తెచ్చింది. గూగుల్ ద్వారా ఏ సమాచారమైనా క్షణాల్లో అందుబాటులోకి వస్తోంది. వాట్సాప్ ద్వారా ప్రపంచంలో ఎక్కడ ఉన్నా కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలవడం సులభమైంది. ఫేస్‌బుక్ వంటి వేదికలు మన ఆలోచనలు, భావాలు పంచుకునే వేదికగా మారాయి. అయితే ఈ సౌలభ్యం క్రమంగా వీటిపై ఆధారపడే స్థితికి తీసుకెళ్లింది. "సమాచారం" అనే పేరు మీద వచ్చే ప్రతి విషయం నిజమా కాదా అని ఆలోచించకుండా నమ్మే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంలో కూడా ఈ డిజిటల్ వనరులపై అతిగా ఆధారపడుతున్నారు. ఈ సాంకేతిక సౌకర్యాల ప్రభావం తల్లిదండ్రులపై చాలా ఉంది. ఇప్పటి తల్లిదండ్రులు ఎక్కువగా ఉద్యోగస్తులు. వారి జీవితం

పరిష్కారానికి

ఈ సమస్యకు పూర్తిగా పరిష్కారం లేకపోయినా, కొన్ని మార్గాలు అనుసరించడం ద్వారా ప్రభావాన్ని తగ్గించవచ్చు.

1. సమయ నియంత్రణ:

రోజుకు ఎంత సమయం సోషల్ మీడియా వాడాలో నిర్ణయించుకోవాలి. పిల్లల ముందు ఎక్కువగా ఫోన్ వాడకాన్ని తగ్గించాలి.

2. కుటుంబ సమయం:

రోజులో కొంత సమయం కుటుంబంతో గడపడం అలవాటు చేసుకోవాలి. ఫోన్ లేకుండా మాట్లాడటం, ఆటలు ఆడటం వంటి కార్యకలాపాలు



అవసరమైన చెడుతో అనర్థాలు

వేగంగా మారుతోంది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వారికి ఒక విశ్రాంతి వేదికగా మారింది. కానీ అదే అలవాటు క్రమంగా వ్యసనంగా మారుతోంది.

పిల్లలతో, భార్యాభర్తలు కలిసి గడపాల్సిన సమయం ఫోన్ స్క్రీన్ ముందు గడుస్తోంది. పిల్లల అవసరాలు, భావాలు అర్థం చేసుకోవడంలో తల్లిదండ్రులు వెనుకబడుతున్నారు. తల్లిదండ్రులు ఇంట్లో ఉన్నా, మానసికంగా అక్కడ లేని పరిస్థితి ఏర్పడుతోంది. ఇది పిల్లల భావోద్వేగ అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. మరో వైపు భార్యాభర్తలు తమ తల్లిదండ్రులపై ఆధారపడడం, చిన్న చిన్న విషయాలకు దీర్ఘకాలం ఫోన్లో ముచ్చటించుకోవడంతో, వివాహ బంధం పటుత్వం వీడుతోందని చెప్పాలి.

తల్లిదండ్రులలో పెరుగుతున్న అస్థిరత మనం ఇటీవల కాలంలో చాలా చూస్తున్నాము. సోషల్ మీడియాలో ఇతర కుటుంబాలను చూసి తమ జీవితం తక్కువగా ఉందనే భావన తల్లిదండ్రుల్లో పెరుగుతోంది. ఇతరులు చూపించే "పర్ఫెక్ట్" జీవితం చూసి తమ పెంపకం సరైనదేనా అనే సందేహం కలుగుతోంది.

గూగుల్‌లో ఒక సమస్యకు వెయ్యి పరిష్కారాలు కనిపిస్తాయి.దాంతో తల్లిదండ్రులు ఏది సరైనది అనే గందరగోళంలో పడిపోతున్నారు. పిల్లల ఆరోగ్యం, విద్య, అలవాట్లు, ప్రతి విషయంలో అనవసర భయం పెరుగుతోంది. పిల్లలపై ప్రతికూల ప్రభావంవలన వారి పెరుగుదలలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. తల్లిదండ్రులు ఎక్కువ సమయం ఫోన్‌లో గడపడం వల్ల పిల్లలు కూడా అదే అలవాటు చేసుకుంటున్నారు. చిన్న వయస్సులోనే మొబైల్, టాబ్లెట్‌లపై ఆధారపడే పరిస్థితి వస్తోంది. ఇది వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది.

పిల్లలు బయట ఆడుకోవడం, వారిలో సృజనాత్మకత, తల్లిదండ్రులతో మాట్లాడటం తగ్గిపోతోంది. భావోద్వేగ అనుబంధం బలహీనమవుతోంది.

అంతులేని సమాచారంతో అలసట

ఇంటర్నెట్ ద్వారా వచ్చే అపారమైన సమాచారం తల్లిదండ్రులను అలసటకు గురి చేస్తోంది. ప్రతి చిన్న విషయం గురించి తెలుసుకోవాలని తపన పెరుగుతోంది. కానీ ఈ సమాచారంలో నిజం ఎంత? అపోహలు ఎంత? అన్నది గుర్తించడం కష్టం.ఈ పరిస్థితి తల్లిదండ్రుల నిర్ణయ సామర్థ్యాన్ని దెబ్బతీస్తోంది. స్వయంగా ఆలోచించకుండా, ఇతరుల అభిప్రాయాలపై ఆధారపడే అలవాటు పెరుగుతోంది. కుటుంబ సంబంధాలపై ప్రభావం ఎక్కువై, ఎదురుగా ఉన్న వారిని నిర్లక్ష్యం చేసి, దూరాన ఉన్న వారితో సంభాషణలు ఎక్కువగా మనం చూస్తున్నాము. సోషల్ మీడియా కుటుంబ సభ్యుల మధ్య దూరాన్ని పెంచుతోంది. ఒకే ఇంట్లో ఉన్నా, ప్రతి ఒక్కరు తమ తమ ఫోన్లలో మునిగిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. సంభాషణలు తగ్గిపోతున్నాయి. చిన్న విషయాలకే అసహనం, నిర్లక్ష్య భావం తరచుగా మనం చూస్తున్నాము. ఇది దాంపత్య జీవితంపై కూడా ప్రభావం చూపుతోంది. పరస్పర అవగాహన తగ్గిపోతుంది. చిన్న విషయాలకే గొడవలు పెరుగుతాయి. కుటుంబ బంధాలు బలహీనమవుతాయి. భద్రతా సమస్యలు తలెత్తి, బంధాలకు విలువ తగ్గుతోంది. సోషల్ మీడియా వాడకంలో భద్రతా సమస్యలు కూడా పెరుగుతున్నాయి. వ్యక్తిగత సమాచారం సులభంగా బయటకు వెళ్లే ప్రమాదం ఉంది. పిల్లల ఫోటోలు, వివరాలు అనుకోకుండా ఇతరుల చేతుల్లో పడే అవకాశం ఉంది. ఇది తల్లిదండ్రుల్లో భయం, ఆందోళనలను పెంచుతోంది. సోషల్ మీడియా అవసరమైన చెడు అనే మనం భావించాలి. ఈ సాంకేతిక సామాజిక వేదికలను పూర్తిగా వదిలేయడం సాధ్యం కాదు. ఇవి మన జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి. సమాచారాన్ని వేగంగా అందిస్తున్నాయి. ఉద్యోగ, విద్యా అవకాశాలను పెంచుతున్నాయి. అందుకే ఇవి "అవసరమైన చెడు"గా మారాయి. ఉపయోగం ఉంది, కానీ దాని వల్ల నష్టాలు కూడా ఉన్నాయి.

డా॥ జె.పి. భారతి కొజా

పంచ సూత్రాలు

చేయాలి.

3. సమాచారం ఎంపిక:

అన్ని విషయాలు నమ్మకుండా, నమ్మకమైన వనరులనే అనుసరించాలి. అవసరమైన సమాచారానికే పరిమితం కావాలి.

4. పిల్లలకు మార్గనిర్దేశం:

పిల్లలకు సాంకేతిక వాడకం గురించి సరైన అవగాహన ఇవ్వాలి. స్క్రీన్ టైమ్‌ను నియంత్రించాలి.

5. స్వీయ నియంత్రణ:

తల్లిదండ్రులే ముందుగా తమ అలవాట్లను మార్చుకోవాలి. పిల్లలు వారిని అనుసరిస్తారు.

ఇంటర్నెట్, వాట్సాప్, గూగుల్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికలు మన జీవితాన్ని మార్చేశాయి. ఇవి మనకు ఉపయోగకరమైనవే అయినప్పటికీ, వాటి దుర్వినియోగం కుటుంబ వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. తల్లిదండ్రులు ఈ మార్పులను సమతుల్యంగా స్వీకరించాలి. సాంకేతికతను నియంత్రణలో ఉంచితేనే అది మనకు సహాయకారి అవుతుంది. లేకపోతే అది మన జీవితాన్ని నియంత్రించే శక్తిగా మారుతుంది. మన పిల్లల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. అందుకే సాంకేతికతను తెలివిగా ఉపయోగించి, కుటుంబ బంధాలను బలోపేతం చేయడం ఈ కాలంలోని అత్యవసర కర్తవ్యంగా మారింది.



గ్రామ చరిత్రలే దేశ సమగ్ర

సమగ్ర జాతి నిర్మాణానికి ప్రాంతీయ, గ్రామ చరిత్రలు అత్యావశ్యకమని ఆధునిక చరిత్ర కారుల భావన. "తరతరాల సరస్వతీ పీఠం–మన కాకరపర్రు అనే పుస్తకాన్ని కానూరి బదరీనాథ్ రాశారు, ఈ కాకరపర్రు గ్రామంపై ఎంతో పరిశోధన చేసి రాశారు. పురాణ కాలంలో కాకరపర్రు దండకారణ్య ప్రాంతమనీ, రామాయణం లోని కాకాసుర వృత్తాంతం జరిగిన ప్రదేశం ఇదేనని పౌరాణికులు గట్టిగా నమ్ముతారు. అదేమిటో చూద్దాం. రామాయణంలోని సుందరకాండలో సీతాదేవి హనుమంతు నికి చెప్పిన ఒక ఆసక్తికరమైన కథే ఈ కాకాసుర వృత్తాంతము. చిత్రకూటంలో శ్రీరాముడు, సీతాదేవి విహరిస్తూ ఉండగా, ఇంద్రుని కుమారుడైన జయంతుడు కాకి రూపంలో వచ్చి సీతామాతను హింసిస్తాడు కోపంతో రాముడు ఆ కాకిపై బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించగా, శరణు కోరిన కాకి ప్రాణాలను రాముడే రక్షిస్తాడు. అయితే ఆ అస్త్రం వ్యర్థం కాకూడదు కాబట్టి రాముడు ఆ అస్త్రాన్ని కాకి ఒక కన్ను తీసి వేసేలాగా ఆదేశించి కాకాసురుని ప్రాణాలను కాపాడుతాడు. అగ్ని పురాణం దీనిని పాతాళ నృసింహ క్షేత్రమనీ, ఈ వశిష్ట గోదావరి తీరాన బ్రహ్మదేవుడు యజ్ఞం చేశాడని చెబుతుంది.

చారిత్రకంగా చూస్తే కాకరపర్రు ప్రాచీన కాలంలో (9–11 శతాబ్దకాలంలో) "పానార విషయము" (వేంగి మండలంలోని తణుకు, భీమవరం, నరసాపురం, కొవ్వూరు తాలూకాతో కొల్లేటి వరకూ ఉన్న ప్రాంతం) ఇది తరువాత "అత్తిలి నాణ్డు"లో అంతర్భాగమైంది. నేడు పెరవలి మండలంలో ఉంది. నిడదవోలు నియోజకవర్గం, మెకన్జీ కైఫియత్ ప్రకారం నిడదవోలు చాలా ప్రాచీన నగరమనీ, ఈ నియోజక వర్గంలో పెరవలి త్రేతాయుగంలోనే ఆవిర్భవించిందని పెర అనగా సంస్కృతంలో చితి కాగా వాలిని దహనపరిచిన ప్రాంతమని పెర+వాలి = పెర్వాలి, కాలక్రమంలో పెరవలిగా మారిందని భాషా శాస్త్రవేత్తల అభిప్రాయం.

చరిత్రలోనికి వెళితే సంస్కృతంలో ఈ గ్రామం కారవల్లిగా పేరు గాంచిందని, ఇది ఒక అనధికార సంస్కృత విశ్వవిద్యాలయంగా పేరొందిందని కళాప్రపూర్ణ చర్ల గణపతి శాస్త్రి గారు రాశారు. ఇక్కడి స్త్రీ, పురుషులు శబ్దమంజరి, అమరకోశం, పంచ కావ్యాలను తప్పనిసరిగా అభ్యసించేవారు, గ్రామంలోని వీధి అరుగులే పాఠశాలలుగా, సంస్కృత అధ్యయన కేంద్రాలుగా ఉండేవి. కాకరపర్రులో పుట్టిన చిగురు కొమ్మ అయిన చేవ అన్నట్లు ఈ గడ్డ మీద గడ్డి పరక కూడా కవిత్వం చెపుతుందని నానుడి. "కాకరపర్రు శతాబ్దాల నుండి ఒక విద్యాపీఠం" అని అన్నారు. ఆచార్య ఎస్.వి.జోగారావు "భారతీయ సాంప్రదాయ విద్యలకు దక్షిణ కాశీ కాకరపర్రు" అంటూ అభివర్ణించారు. వేదుల సూర్యనారాయణ శర్మ కన్నీళ్లు అనే తన కావ్యంలో మా గ్రామమంటే కాశీకే కన్నెర్రండీ" అంటూ రాశారు. జర్మనీకి చెందిన పండితుడు మాక్స్‌ముల్లర్ కాకరపర్రు గ్రామంలోని ప్రతీ అరుగు ఒక విశ్వవిద్యాలయమే అని రాశారు అని అంటారు. (మాక్స్ ముల్లర్ ఇండియాకు రాలేదు. బహుశా ఈ గ్రామం గురించి విని అలా రాసి ఉంటారు). చారిత్రక బ్రహ్మ మల్లంపల్లి సోమశేఖర శర్మ "ఆంధ్రదేశ చరిత్ర సంగ్రహము"లో విష్ణుకుండిన రాజులలోని 3వ మాధవవర్మ ఉత్తమ న్యాయ పాలకుడు. వైధిక ధర్మ రక్షకుడుగాను పేరొందాడు. చారిత్రక ఆధారాలు లేనప్పటికీ ఈ రాజు కాకరపర్రులో వైదిక క్రతువు నిర్వహించి ఉండవచ్చు అని రాశారు. త్రిమూర్తులు ప్రతిరూపంగా మూడు చెట్ల పండుగ ఇక్కడ నిర్వహిస్తారు. కాకరపర్రులోని వశిష్ట. గోదావరీతీరాన లంక భూముల్లో రావి, వేప, మర్రిచెట్లు ఏకమై కొలువు దీరి ఉండటంతో బ్రహ్మ, విష్ణు, ఈశ్వరుని ప్రతిరూపాలుగా యేటా కార్తిక మాసం, మాఘమాస పర్వదినాల్లో ఈ మూడు చెట్ల పండుగ ఘనంగా నిర్వహిస్తారు.

రాజరాజ నరేంద్రుడు రాజమహేంద్రవరం యేటిగట్టు నుండి కాకరపర్రుకు గోదావరి తీరం ఒడ్డు వరకూ ఏనుగుపై వచ్చి గోదావరిని దాటి రాజరాజు ఈ గ్రామానికి వచ్చి రాజరాజ నరేంద్రుని పేరు మీద శివప్రతిష్ఠ చేశారు. ఏనుగులను అక్కడే ఉన్న రావిచెట్టుకు కట్టి శివదర్శనం చేసుకొనేవారట. ఏనుగులు కట్టిన రావిచెట్టు ప్రాంతాన్ని ఏనుగల రావి అని పిలుస్తారు. అది ఇప్పటికీ ఉంది.

రాజమండ్రి నుండి మధ్వ సంప్రదాయానికి చెందిన బ్రాహ్మణులు గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న ప్రాంతంలో స్థిరపడటంతో ఈ ప్రాంతం మురారి దొడ్డిగా ప్రాచుర్యం చెందింది. వల్లభాచార్యులు జన్మించింది ఈ మురారి దొడ్డిలోనేనని వేదుల వెంకట్రావు స్పష్టం చేశారు.

ఈ గ్రామానికి ప్రారంభంలో ఉండే నుయ్యి పేరు పెరుకు నుయ్యి. కాకరపర్రుకు ఎవరు వచ్చినా ఈ నూతి నీళ్లు తాగి గ్రామంలో ప్రవేశించేవారు. అయితే దానిని ఇప్పుడు పూడ్చేశారు. నేటికీ కాకరపర్రులో అనేక పురాతన వేడలు ఉన్నాయి. వేదుల సూర్యనారాయణ శర్మ ఆ నూతి నీళ్ల గురించి "కొబ్బరి నీటికి సాటి నూతులు నున/నీరు త్రాగియే నూరేండ్ల సువులు నిలుపవచ్చునండి" అని రాశారు.

కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగా మహా రచయిత, కవి శ్రీపాద కృష్ణశాస్త్రికి ఎదురైన అరుదైన అనుభవం గురించి రాశారు. తన 10వ ఏట వీరిని కాకరపర్రు అరుగు మీద కూర్చున్న పండితుడొకరు "ఏ వూరు వెళుతున్నావు బాబు" అని అడిగారట. అప్పుడు ఈయన ముక్కామల వెళు తున్నాను అని చెప్పారట. "ఏమి చదువుకున్నావు బాబు" అని అడిగారట. అప్పుడు ఈయన "నాకు చదువు రాదు" అని చెప్పారట. ఆ మాట విన్న పండితుడు "నీకు కాకరపర్రులో అడుగు పెట్టే అధికారం లేదు" అన్నారట. ఈ విషయాన్ని శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి తన స్వీయ చరిత్రలో రాసుకున్నారు. ఆనాడు కాకరపర్రులో చదువులేని వారు లేరు అని అనడంలో అతిశయోక్తి లేదు. తిరుపతి వేంకట కవులు కాకరపర్రుకు వచ్చారు. అక్కడ జరిగిన పండిత గోష్ఠిలో ఆకుండి వేంకట లింగ శాస్త్రిని తీవ్ర స్థాయిలో విమర్శించారు. అప్పుడు వేంకట రామకృష్ణ కవులలోని వేదుల రామకృష్ణశాస్త్రి తిరుపతి వేంకట కవులకు ఘాటుగానే స్పందించారట. తిరుపతి వేంకట కవులలోని వేంకట కవికి మీసము ఉండేదట. ఆయన తమని ఎవరైనా సంస్కృతంలో ఓడిస్తే ఒక వైపు మీసము, తెలుగులో ఓడిస్తే మరోవైపు మీసము

చరిత్రకు మూలం

తీసివేస్తానని ప్రతిజ్ఞ చేశారు. కాని పండిత గోష్ఠిలో రామకృష్ణశాస్త్రి సాహిత్యం ముందు తిరుపతి వేంకట కవులు "వెల వెల" పోయారుట. వెంటనే తాము చేసిన ప్రతిజ్ఞకు కాకరపర్రు మినహాయింపు అన్నారట. ప్రాచీన విద్యాపీఠంగా ఈ గ్రామం అలరారిందని చెప్పే కథ ఒకటి జనబాహుళ్యంలో ప్రచారంలో ఉంది. ఉద్దండ భారతీ స్వాములనే యతీశ్వరుడుండే వాడు. ఆయన కాశీలో సకల శాస్త్రాలను ఆమూలాగ్రం అభ్యసించానన్న గర్వంతో ఎక్కడి కెళ్లినా శాస్త్ర చర్చలో గెలిచాకే భిక్ష తీసుకునేవాడు. ఆయన ఎప్పుడూ ఒక బంగారు చేట, ఇదిగో ఇలా చేటతో చెరిగేస్తా, ఆ తరువాత చీపురుతో ఊడ్చి పారేస్తానని బీరాలు పోయేవాడట. అలా కాకరపర్రు చేరగా స్వాములవారు కాకరపర్రు పండితుల వైదుష్యానికి ఎంతగానో విస్మయం చెంది, చిట్టచివరకు తాను ఓడినట్లు అంగీకరించి "ఆశ్చర్య మాశ్చర్యం (కవిత్వాన ఎవరికైనా ప్రశ్న వుంటుందా) మతః పరం కీమ్ అనే సమస్యను వారికి ఇచ్చారట. ఒక యువ కవి దానిని పూరించాడట.

క్రీ॥శ॥ 10-11వ శతాబ్దాల మధ్యకాలంలో అనిసింగరాజు శాస్త్రి, యవ్వనప్రాయంలో ఉండగా సాంప్రదాయ భారతీయ విద్యలు నేర్చుకోవాలనే తలంపుతో కాలినడకన వెళుతుండగా కాశీ క్షేత్రమునకు ముందు గ్రామంలో ఓ పర్ణశాల కన్పించింది. అక్కడున్న దాని యజమానిని ఆ రాత్రికి అక్కడ ఉండటానికి వసతి కావాలని కోరగా అంగీకరించాడు యజమాని. కాశీ రావడానికి గల కారణాన్ని వాకబు చేయగా తాను సాంప్రదాయ విద్యలు నేర్చుకోవాలనే తలంపుతో వచ్చానని చెప్పాడు. వ్యాకరణం నేర్చుకోవాలంటే నేనే చెప్పగలను. కానీ నాకు పగలు కుదరదు రాత్రి మాత్రమే చెప్పగలనని చెప్పాడు. అనిసింగరాజు శాస్త్రి పట్టుదలతో 12 సంవత్సరాలు వ్యాకరణాన్ని క్షుణ్ణంగా నేర్చుకున్నాక కాశీ సభలో జరిగిన పరీక్షకు వెళ్లారు. అయితే కృష్ణశాస్త్రి వాదన పటిమకు ముగ్ధులై మీ గురువు గారు ఎవరు అని అడిగారట, వెంటనే తన గురువుగారి పేరు చెప్పగా ఆయన మహా పండితుడేగాని చనిపోయి చాలాకాలమైంది బహుశ ఆయన ఏ బ్రహ్మరాక్షసిగానో నీకు చదువు చెపుతున్నారేమోనని హేళన చేశారట. తన గురువు బ్రహ్మ రాక్షసుడా? కలవాలా వద్దా అని సందిగ్ధంలో పడి అయినా గురువును మించిన దైవం లేదని తనకుతానే సముదాయించుకుని గురువువద్దకు వెళ్లి అడగ్గా అవును తాను బ్రహ్మరాక్షసుడనేనని తను జీవించినంత కాలము తనకు వచ్చిన విద్యను ఎవరికీ నేర్పక పోవడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందనీ, ఎవరికైనా ఒక విద్యార్థికి చదువు చెబితే ఈ శాపం పోతుందని చెప్పి అతనికి విద్య నేర్పాడట. ఆ తరువాత ఆయన తిరిగి కాకరపర్రు చేరి ఎందరో విద్యార్థులను పండితులుగా తయారు చేశాడని ఈ కథను విశ్లేషిస్తే ఆది కవి నన్నయ్యభట్టు అనిసింగ రాజు వద్దనే వ్యాకరణం అధ్యయనం చేసి ఉంటారని, భారతాంధ్రీకరణకు ముందే నన్నయ్యభట్టు వ్యాకరణ శాస్త్ర గ్రంథాన్ని రాసి ఉంటారని తెలుస్తున్నది. ఈ గ్రామంలోని పండితుల్లో అధికభాగం వ్యాకరణ పండితులే. చరిత్ర గర్భంలో అనిసింగరాజు కృష్ణశాస్త్రి కలిసిపోయారని పండితుల అభిప్రాయం.



నారాయణభట్టు సంస్కృత, ప్రాకృత, కర్ణాట, పైశాచికాంధ్ర భాషలలో కవిత్వం చెప్పగల నేర్పరి అని, నారాయణ భట్టు తమకు నివాస యోగ్యమైన, అనుకూలమైన తణుకు తూర్పున పండితాగ్రహార గ్రామమైన కాకరవర్రు చేరాడని అక్కడే నివాసమున్నాడని, ఆయనకు అభిమాన పాత్రుడైన నన్నయ్యభట్టు అనంతరకాలంలో ఈ గ్రామం చేరి ఉంటాడని ఈ గ్రంథ రచయిత కాసూరి బదరీనాథ్ అభిప్రాయపడ్డారు.

"హంపీ విరూపాక్ష జగద్గురు పీఠం" నుండి శ్రీ పుష్పగిరి, శ్రీ అభినవ విరూపాక్ష జగద్గురు పీఠములు ఏర్పడ్డాయి. శ్రీ అభినవ విరూపాక్ష పీఠం, మొట్టమొదట కాకరపర్రులోనే స్థాపితమైంది. దానికానాడు కాకరపర్రి పీఠమని వాడుకలో ఉండేది. నరసింహా దేవర వేంకటశాస్త్రి (1828-1915) వీరు అభినవ దండి బిరుదాంకితుడు. వీరు విచిత్ర రామాయణం వాల్మీకి మొదటి రచన అనీ, అది అదృశ్యమవ్వడం వల్ల వాల్మీకి శ్రీమద్రామాయణాన్ని రచించి లవకుశుల ద్వారా గానం చేయించారనీ ఈ కావ్యం వలన మనకు తెలుస్తుంది.

పురాణం పండ మల్లయ్యశాస్త్రి (1853-1925) శుక్ర నీతిసారమును ఆంధ్రీకరించారు. పెద తాడేపల్లి వారి జన్మ స్థలం. కాని కాకరపర్రు, ఖండవల్లి నివాసగ్రామాలు. వీరు కళాప్రపూర్ణ చిలకమర్తి లక్ష్మీ నరసింహం వేనమామ. అలాగే ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రి (1860-1916) ఆశు కవితా చక్రవర్తి కాకరపర్తి వేంకట శాస్త్రి (1874-1964), పుంభావ సరస్వతి చర్ల బాష్యకార శాస్త్రి (1878-1949) అల్లంరాజు త్రయం. డా॥ అల్లంరాజు గాయత్రీదేవి, వేదుల సూర్యనారాయణ శాస్త్రి, సరస్వతీ గ్రంథ మాల సంపాదకులు కాకరపర్తి సత్యనారాయణ మూర్తి, పురాణపండ గౌరీపతి శాస్త్రి, వేదుల రామశాస్త్రి, చర్ల నారాయణ శాస్త్రి, పిఠాపురం సంస్థాన కవులు ఓలేటి వేంకటరామశాస్త్రి, వేదుల రామకృష్ణ, పెనుమత్స సత్యనారాయణరాజు, చర్ల గణపతిశాస్త్రి, వీరంతా సారస్వత సరస్వతికి ఆభరణాలు.

నేడు కాకరపర్రు యువకులు వివిధ కళాశాలల్లో పట్టభద్రులై, పలు రంగాలలో ఉద్యోగస్తులై, ఇతర పట్టణాలలో స్థిరపడి సెలవులకు మాత్రం కాకరపర్రు చేరేవారు. వారు గ్రామంలో ఉన్నంత కాలం పాటలు పాడుతూ వీధులు శుభ్రపరిచేవారు. నేటి ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన స్వచ్ఛ భారత్ వంటిదే. శుభ్రపరుస్తూ ఈ పాట పాడేవారు.

"వీధి తుడవండోయ్ బాబూ, వీధి తుడవండోయ్
వీధులలోనే వేనకు వేలు వ్యాధులు పుట్టి తాండవ
మాడును. వీధి తుడవండోయ్ బాబూ"

తుడుపు అయిన తరువాత గోదావరి చేరుకుని స్నానం చేసి, తిరిగి వస్తూ సుబ్రమణ్యస్వామి, శివాలయాలను దర్శించుకొని ఎవరి ఇళ్లకు వారు చేరుకునేవారు. కాకరపర్రులో నాడు సాహిత్య గుబాళింపు అయితే నేడు పూల పరిమళాలతో ఆనందభరితంగా ఉంది.

మూలం:

"తరతరాల సరస్వతీ పీఠం'-మన కాకరపర్రు" - కాసూరి బదరీనాథ్ రాశారు.

డా. కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

నక్సల్ భారత్

2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయినప్పుడు, దేశంలో ఏకంగా 126 జిల్లాలు నక్సల్ ప్రభావిత ప్రాంతాలుగా ఉండేవి, వాటిలో 36 జిల్లాలు అత్యంత తీవ్రంగా ప్రభావితమైనవి. ఇప్పుడు ప్రభావిత జిల్లాల సంఖ్య 2కు, అత్యంత తీవ్రంగా ప్రభావితమైన జిల్లాల సంఖ్య సున్నాకు తగ్గింది. ఇది నిస్సందేహంగా నరేంద్ర మోదీ ప్రభుత్వపు అత్యంత అద్భుతమైన విజయాలలో ఒకటి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, సంబంధిత రాష్ట్రాల పారామిలిటరీ దళాలు, పోలీసు బలగాలు అత్యంత శ్రద్ధతో అనుసరించిన సమగ్రమైన, సునిర్వచిత వ్యూహం ఫలితంగా, భారత్ జీవనాధారాన్ని పీడిస్తున్న నక్సలిజం అనే మహమ్మారి తుడిచిపెట్టుకుపోయింది.

ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన హోం మంత్రి అమిత్ షా, దాని అద్భుతమైన విజయాన్ని వివరిస్తూ పార్లమెంటుకు ఇలా తెలిపారు: 2014 నుండి ఇప్పటి వరకు 4,839 మంది నక్సలైట్లు లొంగిపోగా, పోలీసు బలగాలు 2,218 మందిని అరెస్టు చేశాయి, ఆపరేషన్లలో 706 మంది హతమయ్యారు. నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లోకి కేంద్ర బలగాలు ఎంతగా చొచ్చుకుపోయాయో తెలిపే మరో గణాంకం ఏమిటంటే, రాత్రిపూట 68 ల్యాండింగ్ హెలిప్యాడ్‌లతో పాటు 596 పటిష్టమైన పోలీస్ స్టేషన్లు, కొత్తగా 406 సీఆర్పీఎఫ్ క్యాంపులు నిర్మితమయ్యాయి.

ఈ ఆపరేషన్ సాధించిన అద్భుతమైన విజయాన్ని చూస్తుంటే, 12 కోట్ల జనాభా ఉన్న ఈ జిల్లాలన్నింటిలో ప్రజాస్వామ్యాన్ని దాదాపుగా నాశనం చేసిన ఈ భయంకరమైన సమస్యను నిర్మూలించడానికి గత ప్రభుత్వాలు ఏం చేశాయి అని ఆశ్చర్యం కలుగుతుంది. గత ప్రభుత్వాలు ఎందుకు విఫలమయ్యాయి? అని ప్రశ్నకు వాటికి నక్సలిజాన్ని తుడిచిపెట్టాలనే సంకల్పం లేకపోవడమే అనే సమాధానం వస్తుంది. మరి ఈ సమస్యను పరిష్కరించడానికి గత ప్రభుత్వాలకు సంకల్పం ఎందుకు కొరవడింది? అనే ప్రశ్నకు రాజకీయాలు! అనే సమాధానం చాలా సులభం వస్తుంది. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఈ సమస్య మొదలైంది. 1969లో కాంగ్రెస్ పార్టీలో పెద్ద చీలిక వచ్చిన తర్వాత, తన ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవడానికి ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి పార్లమెంటులో కమ్యూనిస్టుల మద్దతు అవసరమైనప్పుడు, కాంగ్రెస్ కమ్యూనిస్టులతో స్నేహపూర్వకంగా మెలగడం ప్రారంభించింది. అప్పటి నుండి, కాంగ్రెస్‌కు కమ్యూనిస్టుల పట్ల, వారి తీవ్రవాద రాజకీయ బంధువుల పట్ల ఒక ప్రత్యేకమైన సానుభూతి ఏర్పడింది. అంతేకాకుండా, కాంగ్రెస్ "ప్రగతిశీల" పార్టీగా కనిపించాలని కోరుకుంది, అందుకే మధ్య భారతదేశమంతటా వ్యాపించి, చెదపురుగుల్లా దేశ కీలక భాగాలను తినేస్తున్న నక్సలిజంపై తీవ్రంగా దాడి చేయలేదు. దీనివల్ల గత ప్రభుత్వాలు బలహీనంగా స్పందించడంతో, నక్సలిజం, రెడ్ కారిడార్ డజను రాష్ట్రాలకు, ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్ర, కేరళ, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు వ్యాపించాయి.

అందువల్ల, మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాతే కేంద్ర ప్రభుత్వం ఈ ముప్పును అంతం చేయడానికి ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించింది. హోం మంత్రి అమిత్ షా నాయకత్వంలో సమగ్రమైన, బహుముఖ విధానాన్ని అమలు జరిగేలా చూశారు. గత ప్రభుత్వాల విధానం ఫలితాల నివ్వడంలో విఫలమైంది. ఎందుకంటే నక్సల్ ముప్పును నిర్మూలించడం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రభావిత జిల్లాలలోని స్థానిక ప్రజలకు అది ఎన్నడూ విశ్వాసాన్ని కలిగించలేదు. అందువల్ల, భయం కారణంగా, ప్రభావిత జిల్లాల ప్రజలు నక్సల్ బృందాలకు "విధేయులుగా" ఉండిపోయారు.

నరేంద్ర మోదీ హయాంలో పరిస్థితులు మారడం ప్రారంభించాయి. 2004-2014 మధ్య కాంగ్రెస్ నేతృత్వంలోని మన్మోహన్ సింగ్ హయాంలో నక్సల్ ప్రభావిత జిల్లాల్లో 16,463 హింసాత్మక ఘటనలు జరగ్గా, 2014-2024 మధ్య మోదీ హయాంలో ఈ సంఖ్య 7,744కు తగ్గింది. అదేవిధంగా, మన్మోహన్ సింగ్ హయాంలో 1,851 మంది భద్రతా సిబ్బంది మరణించగా, మోదీ ప్రభుత్వ మొదటి పదేళ్లలో ఈ సంఖ్య 509కి పడిపోయింది. ఈ రెండు దశాబ్దాల కాలంలో పౌరుల మరణాలు కూడా 70 శాతం మేర గణనీయంగా తగ్గాయి.

ఈ ముప్పును అంతం చేయాలన్న హోం మంత్రి అమిత్ షా సంకల్పాన్ని, 2024లోనే ఆయన 'మార్చి 31, 2026నాటికి నక్సలిజం అంతమవుతుంది' అని ప్రకటించడమే తెలియజేస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని ప్రభుత్వాలు, పోలీసు బలగాలు, ఏజెన్సీలు పనిచేయడానికి ఇది ఒక కచ్చితమైన గడువును నిర్దేశించింది. ఇంత విస్తారమైన భౌగోళిక ప్రాంతంలో వ్యాపించిన అంతర్గత భద్రతా ముప్పును అంతం చేయడానికి, ఇంతకు ముందెన్నడూ ఏ భారత నాయకుడు కూడా ఇంతటి లక్ష్యాన్ని నిర్దేశించుకుని విజయం సాధించలేదు. రెండేళ్ల క్రితం

రహిత సాకారం

అలాంటి గడువును నిర్దేశించడం నిజంగా షా సాహసమే. ఒకవేళ ఆయన తన లక్ష్యాన్ని సాధించడంలో విఫలమైతే? ఇది ఒక పెద్ద రాజకీయ ప్రమాదమే అయినా, మోదీ–షా డబుల్ ఇంజిన్ లక్ష్యాన్ని సాధిస్తామనే ఏకాగ్రతతో, దృఢ సంకల్పంతో, విశ్వాసంతో ఉంది.

భద్రతా బలగాలు నక్సల్స్‌ను ఏరివేయడం ప్రారంభించినప్పటికీ, ప్రజాస్వామ్య పాలన చట్రంలో ఉండటం అంటే ఏమిటో ప్రజలకు తెలియజేసేందుకు ప్రభుత్వం అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రభావిత జిల్లాల్లో నక్సల్స్‌ను ఏరివేస్తూనే, 12,000 కిలోమీటర్ల రహదారులను నిర్మించింది, వందలాది పోలీస్ స్టేషన్లను పటిష్టం చేసింది. 361 కొత్త శిబిరాలను ఏర్పాటు చేసింది. భద్రతా దళాలు, ప్రజల రాకపోకలను నిర్ధారించడానికి ఈ రహదారి ప్రాజెక్ట్ చాలా కీలకమైనది. కొన్నేళ్లుగా నక్సల్స్ పోలీస్ స్టేషన్లను లక్ష్యంగా చేసుకున్నారు. అందువల్ల ఈ కొత్త శిబిరాలు అత్యంత కీలకమయ్యాయి.

ప్రభుత్వం 8500కు పైగా మొబైల్ టవర్లు పనిచేసేలా కూడా చూసింది. సమాచార మార్పిడిని నిలిపివేయడానికి, స్థానికులు ఒకరితో ఒకరు, పోలీసులతో మాట్లాడుకోకుండా నిరోధించడానికి నక్సల్స్ మొబైల్ టవర్లను కూల్చివేశారు. అంతే కాకుండా, దశాబ్దాలుగా ప్రజలకు అందని ఉచిత రేషన్ సరఫరాను ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. ఇది మాత్రమే కాదు. వామపక్ష ప్రభావిత జిల్లాల్లో 1,804 బ్యాంకు శాఖలు, 1,321 ఏటీఎంలు, 37,850 బ్యాంకింగ్ కరస్పాండెంట్లను స్థాపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆర్థిక చేరికను నిర్ధారించింది. గతంలో నక్సల్స్ ప్రభావంలో ఉన్న మారుమూల ప్రాంతాలకు బ్యాంకింగ్, తపాలా, డబ్బు పంపే సేవలను నేరుగా అందించేందుకు 5,899 పోస్ట్ ఆఫీసులను కూడా ప్రారంభించింది. అలాగే, 46 పారిశ్రామిక శిక్షణా సంస్థలు (ఐటీఐలు), 49 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసింది.

నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు, మాడ్వి హిడ్మా వంటి నేతలను ఏరివేయడంలో సీఆర్‌పీఎఫ్, ఇతర పారామిలిటరీ దళాల దృఢ సంకల్పాన్ని చూసినప్పుడు, తమ ఆట ముగిసిందని నక్సల్ నాయకత్వం నిర్ణయించుకుంది. అప్పుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీతో పాటు వంద లాది మంది సాయుధ కార్యకర్తలు సహా అగ్ర నాయకులు నెమ్మదిగా లొంగిపోవడం ప్రారంభమైంది.

అమిత్ షా గమనించినట్లుగా, కాంగ్రెస్ పాలనలో 12 కోట్ల జనాభా ఉన్న 12 రాష్ట్రాలు 'రెడ్ కారిడార్'లో చిక్కుకుని పేదరికంలో మగ్గాయి. ఈ హింసలో 20,000 మంది ప్రాణాలు కోల్పోగా, వారిలో 5000 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. కశ్మీర్, ఈశాన్య భారత్‌లోని చొరబాట్ల కంటే మావోయిస్టు హింసే పెద్ద సమస్య అని ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ అంగీకరించినప్పటికీ, దానిని అంతంచేయడానికి సింగ్ ప్రభుత్వం ఏమీ చేయలేదు.

మోదీ–షా కూటమి నక్సలిజాన్ని నిర్మూలించ డానికి కృషి చేసినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు లకు దీనిని అంగీకరించే సంస్కారం కూడా లేదు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర'లో చాలా మంది నక్సల్స్ పాల్గొన్నారు. 2010లో ఒరిస్సాలో, 2018లో హైదరాబాద్‌లో రాహుల్ గాంధీ నక్సల్స్, సానుభూతిపరులతో కలిసి వేదిక పంచుకోవడం కనిపించిందని షా పార్లమెంటుకు తెలిపారు. 172 మంది భద్రతా సిబ్బందిని హతమార్చిన హిడ్మాను భద్రతా దళాలు మట్టుబెట్టి నప్పుడు, ఇండియా గేట్ వద్ద నక్సల్ సానుభూతి పరులు చేసిన నిరసనపై రాహుల్ గాంధీ చేసిన ట్వీట్, నక్సల్స్‌కు ఆయన మద్దతు తెలిపిన అత్యంత సిగ్గుచేటైన సంఘటన. భద్రతాదళాలు కరడుగట్టిన నక్సల్స్‌ను మట్టుబెట్టినప్పుడల్లా కమ్యూనిస్ట్ పార్టీలు కూడా ప్రభుత్వంపై దాడి చేశాయి. అయినప్పటికీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు తామే ప్రజాస్వామ్య పతాకధారులమని నటిస్తున్నారు! కానీ, ప్రతికూలతలో కూరుకుపోయి, మోదీ ప్రభుత్వపు ఈ అసాధారణ విజయాన్ని అంగీకరించడానికి ఇష్టపడని ఈ పార్టీలను మనం విస్మరించాలి. వాస్తవం ఏమిటంటే, భారత్‌ను నక్సల్–ముక్తంగా మార్చడానికి నరేంద్ర మోదీ, అమిత్ షా అధికారంలోకి వచ్చే వరకు దేశం వేచి చూడాల్సి వచ్చింది. ఈ ముప్పు నుండి దేశాన్ని విముక్తి చేసినందుకు ఈ ఇద్దరు నాయకులకు దేశం అపారమైన కృతజ్ఞతతో రుణపడి ఉంది.

ఎ. సూర్యప్రకాశ్
మాజీ చైర్మన్, ప్రసారభారతి

ప్రాకృతం నుండి బ్రాహ్మి నుండి దా

నా మాతృభాష తెలుగు కాబట్టి ప్రాకృత భాష నుండి దాని మూలాల గురించి తెలుసుకోవాలనే ఆసక్తి నాకు సహజంగానే ఉంటుంది. అదేవిధంగా, తెలుగు లిపి బ్రాహ్మీ లిపి నుండి ఉద్భవించింది. ఈ పరిణామాలు ఏ కాలంలో జరిగాయో, వాటిని తీర్చిదిద్దిన రాజవంశాల గురించి పరిశీలించడం ఆసక్తి కరంగా ఉంటుంది. తెలుగు ప్రజల భూములలో లభించిన తొలి శాసనాలన్నీ ప్రాకృతం, బ్రాహ్మీ లిపిలో ఉన్నాయి. కర్నూలు జిల్లాలో ఉన్న అశోకుని ఎర్రగుడి ప్రధాన శిలాశాసనం క్రీ.పూ. 245–246 నాటిది. అది ప్రాకృతంలో ఉంది. కర్నూలులోని రాజుల మందగిరి, గుంటూరులోని అమరావతి శిలాశాసనం వంటి ఇతర మౌర్య కాలపు శాసనాలు ప్రాకృతంలో ఉన్నాయి. క్రీ.పూ. 2వ, 3వ శతాబ్దాలకు చెందిన గుంటూరులోని భట్టిప్రోలు శాసనం పూర్తిగా ప్రాకృతంలో, బ్రాహ్మీ లిపిలో ఉంది. కరీంనగర్ జిల్లాలో క్రీ.శ. మొదటి శతాబ్దానికి చెందిన శాతవాహన కాలం నాటి ముక్కుట్లావుపేట, గట్టు సింగారంలో బైటపడిన రెండు శాసనాలు ప్రాకృతంలో ఉన్నాయి. కోటలింగాల నుండి లభించిన శాతవాహన పూర్వ, శాతవాహన పాలకుల నాణేలపై ఉన్న శాసనాలు కూడా ప్రాకృతంలోనే ఉన్నాయి. అదేవిధంగా, మహారాష్ట్ర, కర్ణాటక, ఇతర ప్రాంతాలలో లభించిన శాతవాహన శాసనాలు ప్రాకృతంలో ఉన్నాయి. ప్రాకృతం నుండి తెలుగు భాషను అభివృద్ధి చేయడానికి చేసిన తొలి ప్రయత్నాలు శాతవాహన పాలకుల చిత్రపట నాణేలలో కనిపిస్తాయి. ఈ నాణేల ముందువైపు ప్రాకృతాన్ని, వెనుకవైపు తొలి లేదా ప్రాచీన తెలుగును ఉపయోగించడం విశేషం. తెలుగు అభివృద్ధికి మరో ఆధారం వారి చివరి పాలకుడైన పెద్దాబుంకురు నాణేలపై లభించింది. అతని పేరు పుదుమావికి బదులుగా పులుమావి అని రాసి ఉంది. విశేష నామాలు కూడా ప్రాకృతం లోనే ఉండటం విచిత్రం. ఉదాహరణకు, గోతమ, వశితి, కోసికి, పుదుమావి, రుద, ఖద మొదలైన పేర్లు శాతవాహన నాణేలపై కనిపిస్తాయి వాటికి సమానమైన సంస్కృత నామాలు గౌతమి, వశిష్ఠి, కౌసికి, పులుమావి, రుద్ర, స్కందగా ఉన్నాయి. శాతవాహన కాలంలో ప్రారంభమైన తెలుగు భాషాభివృద్ధి, కళ్యాణ చాళుక్యుల పాలనలో పూర్తయింది. ఈ కాలంలోనే 40 అక్షరాల బ్రాహ్మీ లిపి, 56 అక్షరాల కన్నడ/తెలుగు లిపిగా పరిణామం చెందింది. కళ్యాణ చాళుక్య పాలకుడైన సత్యాశ్రయుడు తనను తాను 'ఎరివబేడంగ' అని పిలుచుకున్నాడు. ఈ పదంలోని 'ర' అనేది బ్రాహ్మీ లిపిలో లేని 'రౌతు ర'. బ్రాహ్మీ లిపిలో లేని ఇతర పదాలు కూడా తెలుగు భాషలో చేరాయి. తెలుగు గద్యం, పద్యం, వ్యాకరణం కొన్ని శతాబ్దాల కాలంలో రూపుదిద్దు కున్నాయి. వేంగి చాళుక్యులు, తెలుగు చోడుల సుదీర్ఘ పాలనా కాలంలో ఇది సాధ్యమైంది. 'నన్నయ' అనే పదం వేంగి చాళుక్యుల పాలనలో, 'తిక్కన' అనే పదం నెల్లూరు తెలుగు చోడుల పాలనలో ఉద్భవించాయి. వేంగి చాళుక్యులు దాదాపు ఐదు వందల సంవత్సరాలు పాలించారు, తెలుగు చోడుల విషయంలో కూడా అంతే. అది చాలా సుసంపన్నమైన కాలమై ఉండాలి, ఎందుకంటే మన దేశంలోనే అతిపెద్ద బంగారు నాణేల నిధి, అంటే 16,586 నాణేలు, నెల్లూరు సమీపంలోని కోడూరులో లభించాయి. అందుకే, నేను వేంగి చాళుక్యుల, తెలుగు చోడుల పాలనను ప్రశంసిస్తాను. ఈ రెండు రాజవంశాల నాణేలలోని ఇతర నూతన ఆవిష్కరణలను చూడవచ్చు. ఒక నాణేల అధ్యయనవేత్తగా, ఈ పాలకుల నాణేల నిధుల సంఖ్య ఇంత తక్కువగా ఉండటం నాకు నిరాశ కలిగించింది. వేంగి చాళుక్యులలో 33 మంది పాలకులు ఉండగా, వారిలో కొద్దిమంది పాలకుల నాణేలు మాత్రమే లభ్యమయ్యాయి. తెలుగు చోడుల విషయంలో కూడా ఇదే నిజం. టీటీడీ హుండీ నాణేలలో ఈ నాణేలు ఖచ్చితంగా ఉన్నాయని నేను నమ్ము తున్నాను. మేము శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శ్రీవారి హుండీలోని బంగారు, వెండి నాణేలను అధ్యయనం చేశాము. అలాగే, మన తెలుగు చరిత్రకు మరింత వన్నె తెచ్చే భాస్మిక లోహ నాణేలను కూడా అధ్యయనం చేయవలసి ఉంది.

డా॥ దేమె రాజారెడ్డి
న్యూరో సర్జన్, అపోలో

వేంగి చాళుక్య నాణేలు

తూర్పు చాళుక్య రాజవంశం, వేంగి చాళు క్యులుగా కూడా ప్రసిద్ధి చెందింది. ఇది క్రీ.శ. 624 నుండి 1189 వరకు దక్కన్‌లో అత్యంత సుదీర్ఘకాలం పాలించిన రాజవంశం. ఈ కాలం తెలుగు భాష అన్ని విధాలుగా అభివృద్ధి చెందిన కాలంగా ప్రసిద్ధి చెందింది. వేంగి రాజవంశం వాతాపిలోని బాదామి చాళుక్యుల నుండి ఉద్భవించింది. బలహీనపడిన విష్ణుకుండినుల నుండి ఈ భూభాగాన్ని జయించి, క్రీ.శ. 624లో తన సోదరుడైన కుబ్జ విష్ణువర్ధనుడిని వేంగి సింహాసనంపై కూర్చోబెట్టింది రెండవ పులకేశి (క్రీ.శ. 609–642). వేంగి పాలనలో, 40 అక్షరాల మౌర్య బ్రాహ్మీ లిపి 56 అక్షరాల తెలుగు 'లిపి'గా పరిణామం చెందింది. నాణేలు కూడా విష్ణుకుండినుల నుండి వేంగికి జరిగిన పరివర్తనను చూపుతాయి. విష్ణుకుండినుల నాణేలు సింహం, కలశ రూపాలను కలిగి ఉండి విలక్షణంగా ఉండేవి. ఇవి రాగి నాణేలుగా మాత్రమే లభ్యమవుతాయి. వేంగి చాళుక్యులు తమ రాగి నాణేలపై సింహ చిహ్నాన్ని అలాగే ఉంచి, కలశ చిహ్నాన్ని శ్రీవాస్తవ చిహ్నంగా మార్చారు. వారు ఒక వచనాన్ని కూడా జోడించారు. వేంగి చాళుక్యుల మరో నూతన ఆవిష్కరణ బెజ్జాలతో కూడిన నాణేలను ప్రవేశపెట్టడం. రాజరాజ నరేంద్రుని నాణెం దీనికి ఒక చక్కటి ఉదాహరణ.

1896లో బర్మా, అరాకన్ తీరంలోని ద్వీపాలలో మొట్టమొదటిసారిగా వేంగి చాళుక్యుల బంగారు నాణేల నిధి బైటపడింది. ఇది ఈ

తెలుగు భాష..
ని లిపి పరిణామం

రాజవంశపు సముద్రయాన సంప్రదాయాలను రుజువు చేసింది. ఈ రాజవంశానికి చెందిన ఇతర బంగారు నాణేల నిధులు గూడూరు, ధవళేశ్వరంలో వెలుగులోకి వచ్చాయి.

తెలుగు చోడుల నాణేలు

1913లో కోడూరులో మన దేశంలోనే అతిపెద్దదైన 16,586 బంగారు నాణేల నిధి వెలుగు చూడటంతో, ఆ నిధిలోని అధికశాతం నాణేలు తెలుగు చోడులకు చెందినవని నిర్ధారణ అయ్యింది. ఈ నాణేలపై భుజబల, భుజబలవీర అనే బిరుదులు ఉన్నాయి. ఈ నాణేలు, పాలకుల పేర్లను కాకుండా కేవలం రాజుల బిరుదులను మాత్రమే కలిగి ఉండే కళ్యాణ చాళుక్యులు, కాకతీయుల వంటి మధ్యయుగ దక్కన్ రాజ వంశాల సంప్రదాయాన్ని కొనసాగించాయి. తెలుగు చోడులు ఆంధ్ర ప్రాంతంలోని స్థానిక రాజులు. వీరు చోళ రాజవంశ పాలకుల నుండి విడిపడినవారు. శాసన ఆధారాల ప్రకారం, వీరు నెల్లూరు, కడప, చిత్తూరులోని కొన్ని భాగాలను పాలించారు. చోళుల శక్తి క్షీణించిన తరువాత, వీరు చోళ సామ్రాజ్యపు ఈ ఉత్తర భాగాలపై నియంత్రణ సాధించారు. చరిత్రకారులు తెలుగు చోడ రాజులను వారి పాలనా ప్రాంతం, రాజధాని పేరు ఆధారంగా రేణాడు, పొట్టపి, నెల్లూరు, కొణిదేన, వెలనాటి, కందూరు, హేమవతి చోళులు వంటి వివిధ శాఖలుగా వర్గీకరించారు. వీరందరూ కరికాల చోళుని నుండి తమ వంశం వచ్చిందని చెప్పుకున్నారు. వీరు చోళులకు లేదా చాళుక్యులు, కాకతీయుల వివిధ శాఖల అధీనంలో ఉండేవారు.

భుజబల అనే బిరుదును కలిగి ఉన్న తెలుగు చోడుల ఒక సాధారణ బంగారు నాణెం చూడవచ్చు.

సారాంశం

తెలుగు భాషాభివృద్ధిలో వేంగి చాళుక్యుల, తెలుగు చోడుల కాలాన్ని స్వర్ణయుగంగా పరిగణించవచ్చు. మన చరిత్ర పునర్నిర్మాణం కోసం ఆనాటి నాణేలను క్షుణ్ణంగా అధ్యయనం చేయవలసి ఉంది. ★

జాగృతి యాప్ వినియోగంపై విన్నపం

జాగృతి

ఏడున్నర దశాబ్దాలకు పైబడిన సుదీర్ఘ ప్రస్థానంలో సాంస్కృతిక ఔన్నత్యం, రాజకీయాలు, సామాజిక అంశాలు, వర్తమాన సమస్యలు, కళలు, సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, పర్యావరణం వంటి పలు అంశాలను చర్చించే విలువైన ఎన్నో వ్యాసాలను జాగృతి అందిస్తూ వస్తోంది. ఈ సంవత్సరం సంఘ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నాము.

ఈ సందర్భంగా పాఠకులకు మరింత చేరువయ్యేందుకు జాగృతి యాప్‌ని సిద్ధం చేశాం.

యాప్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవడానికి ప్లేస్టోర్‌లో **Jagriti Weekly** అని సర్చ్ చేయండి లేదా పక్కనున్న QR Code స్కాన్ చేయగలరు.

APP Login -ఎడమవైపు Menu మీద క్లిక్ చేసి, Login ఎంపికపై క్లిక్‌చేస్తే Login Screen కనిపిస్తుంది.

1. తెరపై కనిపించే యూజర్ నెమ్, పాస్ వర్డ్‌తో లాగిన్ కావచ్చు.
2. Login Screen కింద **Click here to** login with Phone Number పైన క్లిక్ చేసి ఫోన్ నెం. నమోదు చేస్తే, మీ మొబైల్‌కి OTP వస్తుంది. OTPతో లాగిన్ అవ్వండి.
3. మొదటిసారి Login కాగానే, Password మార్పు చేసుకోమని సందేశంతో Screen వస్తుంది. మార్చుకొని, మరలా Login అవ్వాలి.
4. Dashboard: Profile information – User Id, Name, Profile status, Start, End Date, and Receipt Amount వివరాలు కనిపిస్తాయి.
5. Profile Management : View Profile–మీ వ్యక్తిగత చిరునామా, అమౌంట్ వివరాలు చెక్ చేసుకోండి. చిరునామా మార్పు కోసం పైన ఉన్న **JAGRITI** లోగోకి పక్కనే ఉన్న Edit Profileని క్లిక్ చేయండి. పోస్టల్ అడ్రసు ఇచ్చి, పిన్‌కోడ్ టైప్ చేస్తే రాష్ట్రం, జిల్లా వివరాలు వాటంతట అవే వస్తాయి. మండలం, సబ్ పోస్ట్ ఆఫీసు, సంఘ విభాగ్, జిల్లా, ఖండ/నగరాలను మీరు ఎంపిక చేస్తే సరిపోతుంది.
6. Support ticket: మీకు ఏదైనా సమస్య ఉంటే ఇందులో నమోదు చేయండి. 24 గంటలో మీకు కాల్ చేస్తాము.
7. మిగితా వివరాలు Subscriber Login Videoలో చూడండి.

– మేనేజర్

కథ

గురుమూర్తి పేరున్న లెక్కల మాష్టారు. వృత్తిని దైవంగా భావించే లెక్కల్లో మాష్టారు. సాధారణంగా లీవుల సదుపాయాన్ని కూడా వినియోగించుకోకుండా యేటా వాటిని మురగబెట్టే ఉద్యోగ నిష్ఠ గల నిజాయితీ పరుడు. విద్యార్థులేగాక సహాధ్యాపకులు కూడా ఆయన అంకిత భావాన్ని బోధనా పటిమను మెచ్చుకుంటారు. అందరి మెప్పు పొందుతున్నా ప్రభుత్వం మంచి ఉత్తమ అధ్యాపక పురస్కారాన్ని అందుకోలేక పోతున్నానని ఆయన చింత, అసంతృప్తి. పదవీ విరమణ వయస్సు దగ్గరపడుతున్నకొద్దీ ఆ పురస్కారాన్ని పొందే స్థాయికి ఎదగలేకపోతున్నాననే ఆత్మన్యూనతా భావం ఆయనను వేధిస్తోంది. ఆ పురస్కారం తన ప్రతిభకు కొలబద్దకాదని సన్నిహిత మిత్రులెంతగా నచ్చజెబుతున్నా అది ఓదార్పుగానే మిగులుతోంది. ఆ పురస్కారమే జీవితాశయం, లక్ష్యమూ అయిన ఆయనకు ఆ ఆశ, ధ్యాసనిరంతరం మనశ్శాంతి లేకుండా చేస్తున్నాయి.

శారదమ్మ మాష్టారి అడుగులతో నడిచే అనుకూలవతి అయిన ఇల్లాలు. ఆవిడ అతిభక్తి, చాదస్తాలు తనకు నచ్చకపోయినా, వాటికి ఆయన అడ్డు చెప్పడు. అనునిత్యం పూజలు, ఉపవాసాలు చేసే శారదమ్మ ఏ కష్టమొచ్చినా కాపాడే భారం దేవుళ్లదేనని పేరుపేరునా మొక్కులూ, ముడుపులూ చెల్లిస్తుంటుంది. ప్రస్తుతం కూతురు వాగ్దేవికింకా కడుపు పండలేదని, కొడుకు నాని ఇంటికి దూరమై దారి తప్పాడని ఆమె బెంగ. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న అల్లుడు వ్యసనపరుడు కాదు కాని అనుమాన రోగంతో అర్ధాంగిని ఇంటి గోడలకే పరిమితం చేస్తాడు. తప్పనిసరి అయితే తప్ప పుట్టింటికి కూడా పంపించడు – అదీ ఒకరోజు పాటే! కొడుకు నానీకి తండ్రిపట్ల ద్వేషం– ఆయనతో గొడవ పడి, ఇల్లు విడిచి వెళ్లిపోయి చాలా కాలమైంది!

కూతురు తర్వాత వంశోద్ధారకుడి కోసం గుళ్ల చుట్టూ తిరిగి మొక్కుకున్న శారదమ్మకు ఆ కోరిక చాలా ఆలస్యంగా సిద్ధించింది. లేక లేక పుట్టిన పుత్ర రత్నానికి అన్నీ దేవుళ్ల పేర్లను కలిపి చాంతాడంత పేరు పెట్టి, పిలవడానికి కష్టమై 'నాని' అనే ముద్దుపేరు పెట్టుకొంది. అల్లారు ముద్దుగా పెరిగిన నానీకి మాటలు రావడం ఆలస్యం కావడంతో తల్లిదండ్రులేకాక చూసిన వాళ్లంతా ఆ కుర్రాడికి మాటలు రావనుకున్నారు. కాని మాట్లాడ్డం ప్రారంభించిన తర్వాత వాడి నోటికి అడ్డూ, అదుపూ లేకుండా పోయింది. ఎదుగుతున్నకొద్దీ అతనినోటి దురుసునూ, పెళుసునూ భరించలేని ఇరుగూ పొరుగూ చేస్తున్న ఫిర్యాదులు విని గురుమూర్తి అతని పెంపకంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అతగాడి తీరు మారలేదు. చదువులో చురుగ్గానే ఉన్నా, నానీకి వాగుడుతోపాటు తాగుడు కూడా అలవాటైందని విన్న గురుమూర్తి ఆగ్రహోదగ్రుడయ్యాడు. కొడుకు వల్ల కుటుంబ పరువు మర్యాదలు మంటగలుస్తున్నాయని కుమారుడిని తీవ్రంగా మందలించినా అతనిలో మార్పు రాలేదు. పైగా తండ్రి క్రమశిక్షణ నీడన ఉండడం తనవల్ల కాదని తల్లి ఎంతగా బతిమాలినా వినకుండా ఆ ఇంటితో తెగతెంపులు చేసుకొని హైదరాబాద్ వెళ్లిపోయాడు. మాటకారి కనుక సినీ పరిశ్రమను ఆశ్రయించి, చిన్నచితకా వేషాలు వేస్తూ, చిరుద్యోగాలు చేస్తూ తన ఒంటరి బతుక్కి లోటు లేకుండా బండి లాగిస్తూ కన్నవాళ్ల కష్టసుఖాల గురించి పట్టించుకోవడం మానేశాడు.

శారదమ్మ మాత్రం కడుపు తీపి చంపుకోలేక కూతురి ద్వారా కొడుకు యోగక్షేమాలు తెలుసుకొంటూ ఊరట పొందుతోంది. అలా కొడుకు యెక్కడో చోట సుఖంగా ఉన్నాడని సరిపెట్టుకొంటున్న ఆమెకు పదిరోజుల క్రితం ఓ పిడుగులాంటి వార్త తెలిసింది– నానీ 'డ్రగ్స్' కేసులో పట్టుబడి అరెస్టు అయ్యాడని! ఆ వార్త విని తల్లడిల్లిపోయిన శారదమ్మ కొడుకును ఆ ఆపద నుండి కాపాడమని సమీపంలో ఉన్న ప్రసన్న విఘ్నేశ్వర స్వామికి మొక్కుకొంది. స్వామి ఆమె మొరాలకించాడో ఏమో! రెండ్రోజుల్లోనే నానీ బెయిల్‌మీద విడుదలయ్యాడనే శుభవార్త చెవిని పడింది. దాంతో శారదమ్మ తల మునకలయిన ఆనందంతో 'అంతా ఆ స్వామి దయ' అని భావించి సంకటహరణ చతుర్థి అయిన ఆ రోజే స్వామి దర్శనానికి బయలుదేరుతూ తనతోపాటు భర్తను కూడా రమ్మని పట్టు బట్టింది. ఆమె ప్రతిపాదన విన్న గురుమూర్తి అది విద్యార్థులకు పరీక్షల సమయ

ప్రాయశ్చిత్తం

పైడిపాల

మని, రావడం వీలుపడదని కరాఖండిగా చెప్పాడు. ప్రయాణాన్ని మరో రోజుకు వాయిదా వెయ్యమని, తప్పదంటే ఒక్కతివే వెళ్లిరమ్మని సలహా ఇచ్చాడు. కాని శారదమ్మ ఆ ఒక్కసారికి తన 'సెంటిమెంటు'ను మన్నించమని భర్తను ప్రాధేయ పడింది. ఆమె కోర్కెను కాదనలేక అనిష్టంగానే గురుమూర్తి తలూపాడు. గుడి కంటే బడికే ప్రాధాన్యమిచ్చే భర్త తనతో దైవదర్శనానికి బయలుదేరడం స్వామి మహిమగా, తన అదృష్టంగా భావించిన శారదమ్మకు ఆదిలోనే దురదృష్టం ఎదురైంది. ఊరు పొలిమేర దాటుతుండగానే వాళ్లెక్కిన ఆటోను ఒక స్కూల్ బస్ ఢీకొట్టింది. ఆటోడ్రైవరూ, శారదమ్మా స్వల్పగాయాలతో ప్రమాదం నుంచి బయటపడగా గురుమూర్తికి తీవ్రమైన గాయాలయ్యాయి. రోడ్డుమీద బోర్లాపడి పోవటంతో తలకూ, ముఖానికి తగిలిన దెబ్బలతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. కొన్ని గంటలు గడిచిన తర్వాత కాని ఆయనకు ప్రాణాపాయం తప్పిందని వైద్యులు నిర్ధారించలేకపోయారు. శారద కన్నీరు మున్నీరుగా విలపిస్తూ భర్తను సమీపించి పలకరించే సరికి నెత్తురు స్రవిస్తున్న ఆయన నోట మాట రాలేదు! జరిగిందేమిటో ఆమెకు అర్థమయ్యే సరికి ప్రమాదంలో మాష్టారి నాలుక పూర్తిగా ఛిద్రమైన విషయం బయటపడింది. అధైర్య పడవద్దనీ, శస్త్ర చికిత్సతో నాలుక యథాస్థితికి వచ్చే ఆశ ఉందనీ వైద్యులు ఆమెను ఓదార్చారు.

రోజులు గడుస్తున్న కొలదీ శారీరకమైన గాయాలు తగ్గుముఖం పట్టినా, నాలుక పరిస్థితి మెరుగుకాకపోవడంవల్ల గురుమూర్తిని మానసిక వ్యథ కుంగదీస్తోంది. దగ్గరుండి సపర్యలు చేస్తున్న శారదమ్మ భర్త దుస్థితికి తనే కారకురాలినని అపరాధ భావంతో బాధపడుతోంది. పరిచయస్థులెందరు వచ్చి పరామర్శించి వెళుతున్నా కన్నపిల్లల ఉదాసీనత గురుమూర్తికి జీవితం మీద విరక్తిని కలిగిస్తోంది. కూతురు వాగ్దేవి వచ్చి చూసి కన్నీళ్లు పెట్టుకొంది తప్ప భర్త ఆజ్ఞకు లోబడి ఒక్కరోజు కూడా ఉండలేదు. పెద్ద పెద్ద వాళ్లతో పరిచయాలున్న నానీ వస్తే తండ్రికి మెరుగైన వైద్యం చేయిస్తాడనే ఆశతో శారదమ్మ ఫోన్లు చేయగా చేయగా అతగాడు రాలేననడమే కాకుండా తన నాలుక చీరేస్తాననే తండ్రికి దేవుడు తగిన శిక్ష విధించాడని కసిగా మాట్లాడ్డం చెవిని పడిన గురుమూర్తి మనసు కకావికలమైంది!

చూడ్డానికి వచ్చిన వాళ్ల ధైర్యవచనాలు, ఓదార్పులు గురుమూర్తికి ఉపశమనం కలిగించడం లేదు. అది కేవలం కంటి తుడుపుల్లా అనిపిస్తున్నాయి. అన్నింటి కంటే ఏకైక పుత్ర రత్నం తనను శత్రువులా చూస్తూ తగిన శాస్తి జరిగిందనడం కంటే దౌర్భాగ్యం ఏముంటుంది? నోరులేని తనింక పాఠాలు చెప్పడానికి పనికిరాదు. ఉద్యోగం కూడా ఉంటుందో, ఊడుతుందో తెలియదు. ఉత్తమ అధ్యాపకునిగా తను సంపాదించుకున్న పేరు ప్రఖ్యాతులు క్రమంగా మాసిపోతాయి. సమాజంలో ఎందుకూ కొరగాక తను చులకనైపోతాడు. 'పూలమ్మిన చోట కట్టెలమ్మే' సామెతగా జీవచ్ఛవంలా దయనీయమైన బతుకును సాగించడం కంటే చావే మేలు. శాపం లాంటి మూగతనాన్ని భరించడం తనవల్ల కాదు.... ఇలా ఈగల్లా ముసురుతున్న ఆలోచనలతో జీవితం మీద విరక్తి కలిగిన గురుమూర్తి శాశ్వత నిద్రకు సిద్ధపడి, చికిత్సలో భాగంగా సుఖనిద్ర కోసం వైద్యులిచ్చిన నిద్ర మాత్రలన్నిటినీ ఒకేసారి మింగి ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు. భర్తను అహర్నిశలూ కంటికి రెప్పలా కనిపెట్టుకొని చూస్తున్న శారదమ్మ ఆ ప్రయత్నాన్ని గమనించి అరచి గోల పెట్టడంతో సకాలంలో హాజరయిన డాక్టర్లు ఆయన ప్రాణాన్ని

నిలబెట్టగలిగారు. బతికించిన వైద్యులతో సహా విషయం తెలిసినవాళ్లంతా మాష్టారి అవివేకాన్ని, తొందరపాటును గర్హించారు. శారదమ్మ కన్నీటితో తడిసిన మాంగల్యాన్ని కళ్లకద్దుకొని, ఇంకెపుడూ అలాంటి అఘాయిత్యానికి పాల్పడనని ఆయన చేత ఒట్టేయించుకొంది.

మాష్టార్ని చూడ్డానికి పూర్వ విద్యార్థులెందరో వస్తున్నారు. ఆయన చెప్పిన పాఠాల్ని గుర్తుచేసి అలాంటి గురువు దగ్గర చదువుకోవడం తమ అదృష్టమని ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. వాళ్లలో చాలామందిని గురుమూర్తి గుర్తుపట్టలేక పోతే వాళ్లే ఆనాటి సంఘటనలను, అనుభవాలను జ్ఞాపకం చేసి ఆయనకు ఆనందాశ్చర్యాలను కలిగిస్తున్నారు. ఆనందాశ్రువులతో బతుకుమీద ఆశ చిగురిస్తున్న మాష్టార్ని "ఇది కలా? నిజమా?" అని నమ్మలేనంత విస్మయానికి గురిచేసింది–ఆ జిల్లా కలెక్టర్ ఆయనను చూడ్డానికి రావడం! ముందుగా పళ్లబుట్టతో వచ్చిన సిబ్బంది ఆయన రాకను తెలియజేస్తే గురుమూర్తితో పాటు శారద కూడా అప్రతిభురాలై, తర్వాత తేరుకొని క్షణాలమీద ఆ గదిని శుభ్రంగా సర్ది భర్త పక్కమీద దుప్పటిని సరిచేసింది. కలెక్టర్ వస్తూరాగానే శారదకు పాదాభి వందనం చేస్తే ఆమె విస్తుపోయింది. "నన్ను గుర్తుపట్టారా అమ్మా? నేను శీనుని. నాలాంటి అల్లరోడికి సార్ ట్యూషన్ చెప్పనంటే మీరు నచ్చజెప్పి వొప్పించారు. మీ ఆశీస్సులతోనే ఈ స్థితికి ఎదిగాను" అంటూ తనను పరిచయం చేసుకొని, తనకు నమస్కరించబోయిన మాష్టారి రెండు చేతులు పట్టుకొని ఆయనకు ప్రత్యభివాదం చేశాడు.

"మాష్టారూ, నాకు మీ గురించి ఆలస్యంగా తెలిసింది. మాలాంటి ఎందరికో విద్యాబుద్ధులు చెప్పిన జ్ఞానప్రదాత మీరు. మీకు తిరిగి పాఠం చెప్పేటంతటి వాణ్ణి కాదు. మీ పాఠాలే మీకు అప్పగిస్తున్నందుకు మన్నించాలి. జీవితం దేవుడిచ్చిన వరం. దానిని కడవరకు ఆస్వాదించాలే తప్ప

మాష్టారూ, నాకు మీ గురించి ఆలస్యంగా తెలిసింది. మాలాంటి ఎందరికో విద్యాబుద్ధులు చెప్పిన జ్ఞానప్రదాత మీరు. మీకు తిరిగి పాఠం చెప్పేటంతటి వాణ్ణి కాదు. మీ పాఠాలే మీకు అప్పగిస్తున్నందుకు మన్నించాలి. జీవితం దేవుడిచ్చిన వరం. దానిని కడవరకు ఆస్వాదించాలే తప్ప శరీరంలో ఏ భాగం లోపించినా జీవితాన్నే ముగించాలనుకోవడం విజ్ఞత కాదు.

శరీరంలో ఏ భాగం లోపించినా జీవితాన్నే ముగించాలను కోవడం విజ్ఞత కాదు. దృష్టి లోపాన్ని అధిగమించిన మిల్టన్, చిలకమర్తి మొదలైన కవుల గురించి, వాయులీన విద్వాంసుడు ద్వారం వెంకటస్వామి నాయుడు గురించి సందర్భవశాత్తు మీరే చెప్పారు. స్వరపేటికను తొలగించిన తర్వాత కూడా కృష్ణశాస్త్రి అద్భుతమైన పాటలు రాశారు. మన విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులుగా పనిచేస్తున్న అంధులెంతమంది లేరు? ఇటీవల మీరు కూడా పత్రికల్లో చదివే ఉంటారు– చూపు కోల్పోయిన ఓ స్త్రీ వంటను వృత్తిగా చేసుకొని లక్షలు సంపాదిస్తుందని! ఆ మాట కొస్తే 'మయూరి' చిత్ర కథానాయిక సుధ నృత్య ప్రతిభకు అవిటితనం అడ్డొచ్చిందా? ఇలా ఎన్ని ఉదాహరణలనైనా చెప్పొచ్చు. మనిషికి అన్ని అవయవాలు ముఖ్యమే కాని వాటిలో ఏదైనా లోపించినా ప్రతిభ, పట్టుదల ఉంటే ఆ లోపాన్ని పూడ్చుకునే శక్తి కూడా దేవుడే ఇచ్చాడు. మీ నాలుక స్వాధీనంలో లేనంత మాత్రాన మీ వృత్తికీ, మీ లక్ష్యమైన 'బెస్ట్ టీచర్ అవార్డు'కీ దూరమౌతున్నట్టుగా దిగులుపడుతున్నారని నాకు తెలిసింది. శాస్త్రవిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో మీరిలా ఆందోళనపడాల్సిన అవసరం లేదు. విద్యాబోధనకు డిజిటల్ పద్ధతి వచ్చింది కదా. ఇక నాలుక గురించి పెన్సిల్వేనియా యూనివర్శిటీకి చెందిన శాస్త్రవేత్తలు మామూలు నాలుకను మించిన కృత్రిమ ఎలక్ట్రానిక్ నాలుకను రూపొందించారట! అందువల్ల మీరు ఆశావహ దృక్పథంతో ఉండండి. ఈ ఉద్యోగం ఎక్కడికీ పోదు. అలాగే మీ లక్ష్యమైన 'ఉత్తమ అధ్యాపక పురస్కారానికి ఈ లోపం అనర్హత కాదు. నిజానికి నాలాంటి ఎందరో శిష్యులకు కొత్త జన్మలనిచ్చి మా హృదయాల్లో శాశ్వతంగా గురుదేవుడిలా కొలువు తీరడానికి మించిన గొప్ప అవార్డు ఏముంది? అయినా మీ న్యూనతాభావం పోవడానికి చంద్రునికో నూలుపోగు లాంటి ఆ పురస్కారం కూడా మీకు దక్కాలని ఆశిస్తూ, అందుకు నావంతు ప్రయత్నం చేస్తాను. నేను మీ మానసిక స్థితికి బాధపడుతూ ఎక్కువగా మాట్లాడినందుకు క్షమించండి. మీరేమీ అనుకోకుండా నాతో వస్తే కొసమెరుపుగా మీకో సృష్టిచిత్రాన్ని చూపిస్తాను..."

నివ్వెరపడి చూస్తున్న గురుమూర్తి సమాధానం కోసం ఎదురు చూడకుండా కలెక్టర్ చేయూతతో ఆయనను తన వాహనం ఎక్కించి పక్కన కూర్చోబెట్టుకోవడం ఆయన సిబ్బందినీ, చుట్టూ మూగిన జనాన్ని ఆశ్చర్యచకితుల్ని చేసింది. కలెక్టర్‌గారి వాహనం, అనుసరించిన సిబ్బంది వాహనాలు ఒక చెవిటి మూగ విద్యార్థుల పాఠశాల ముందు ఆగాయి. వాహనం దిగగానే శ్రీనివాస్ గురుమూర్తిని తన వెంట పెట్టుకొని పాఠశాల ఆవరణలోనికి తీసుకెళ్లాడు. మంత్రముగ్ధుడిలా శ్రీనివాస్‌ను అనుసరించిన గురుమూర్తి అక్కడ సీతాకోక చిలుకల్లా స్వేచ్ఛగా ఆనందంగా ఆడుకొంటున్న పిల్లల్ని చూసి, శ్రీనివాస్‌కేసి ప్రశ్నార్థకంగా చూశాడు.

"మాష్టారూ, వీళ్లను చూశారు కదా. వీళ్లంతా పుట్టుకతోనే చెవిటి మూగ వాళ్లయిన అనాథలు. వీళ్ల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పాఠశాల ఇది. పుట్టుకతోనే లోపాలున్న ఈ పిల్లలు ఏ చీకూచింతా లేకుండా ఎంత హాయిగా ఆడుకుంటున్నారో గమనించారా? మరి సగంపైగా జీవితాన్ని పరిపూర్ణంగా అనుభవించిన విజ్ఞులైన మీరు దురదృష్టవశాత్తు ఇప్పుడొచ్చిన చిరు లోపానికి ఇంతగా కుంగిపోవడం..."

శ్రీనివాస్ పాఠం పూర్తి కాకుండానే పశ్చాత్తాపానికి సంకేతాలైన సజల నయనాలతో తలదించుకున్నాడు గురుమూర్తి....! ★



ఐపీఎల్‌లో 'సూర్యవైభవం'..!

భారత క్రికెట్ అభిమానుల వేసవి వినోదం ఐపీఎల్-19 సీజన్ సమరంలో 15 ఏళ్ల బిహార్ కుర్రాడు వయసుకు మించిన ప్రతిభతో చెలరేగిపోతున్నాడు. తన వీరబాదుడు బ్యాటింగ్‌తో కొమ్ములు తిరిగిన బౌలర్ల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాడు.

భారత క్రికెట్...ప్రధానంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఓ నిరంతర ప్రవాహంలా సాగిపోతోంది. గత 19 సీజన్లుగా వెళ్లే ఆడగాళ్లు వెళుతుంటే వచ్చే వాళ్లు తమకంటూ ఓ చరిత్ర సృష్టించుకొంటూ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నారు. గత కొన్ని సీజన్లుగా క్రిస్ గేల్, ఏబీ డివిలియర్స్, షేన్ వాట్సన్, డేవిడ్ వార్నర్, జోస్ బట్లర్, మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కొహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజ బ్యాటర్లు నిలకడగా రాణిస్తూ రికార్డుల మోత మోగిస్తే..వారిని మించేలా తర్వాతి తరం బ్యాటర్లు సూర్యకుమార్ యాదవ్, సంజు శాంసన్, శుభ్ మన్ గిల్, యశస్వి జైశ్వాల్ ధూమ్ ధామ్ టీ-20 లీగ్ ను కొత్తపుంతలు తొక్కిస్తున్నారు.

ఒక్కో సీజన్లో ఒక్కో మెరుపు వీరుడు...

2008లో ప్రారంభమైన ఐపీఎల్ లీగ్‌లో ఏడాదికి ఓ ఆటగాడు మెరుపులా తెరమీదకు రావటం, ఒకటి లేదా రెండు సీజన్లలో మాత్రమే ప్రభావం చూపి తెరమరుగై పోతున్నారు. అయితే ప్రతిభావంతులైన విరాట్, రోహిత్ శర్మ, శుభ్ మన్ గిల్, సంజు శాంసన్ లాంటి కొందరు నిలకడగా రాణిస్తూ నీరాజనాలు అందుకొంటున్నారు. అయితే..ఆ ఘనాపాటీలందరినీ మించి అందరి దృష్టి తనపైనే పడేలా ఆడుతున్న నవతరం క్రికెటర్... బిహార్ కమ్ రాజస్థాన్ రాయల్స్ బుడతడు వైభవ్ సూర్యవంశీ అనే చెప్పాలి. కొద్దిరోజుల క్రితమే 15వ పుట్టినరోజు జరుపుకొన్న అతను 13 ఏళ్ల ప్రాయంలోనే జైపూర్ ఫ్రాంచైజీ కళ్లలో పడ్డాడు. ఈ చిన్నోడిలోని అపారప్రతిభా పాటవాలను ముందుగానే గుర్తించిన అప్పటి రాజస్థాన్ రాయల్స్ ప్రధాన శిక్షకుడు రాహుల్ ద్రావిడ్, ఇతర శిక్షకులు సానబెట్టి రాటుతేలేలా చేశారు..

సమస్తిపూర్ డైనమైట్.....

ఉత్తర బిహార్‌లోని సమస్తిపూర్‌కు చెందిన సూర్యవంశీ తన తండ్రి సంజీవ్ ప్రేరణ, ప్రోత్సాహంతో క్రికెట్ బ్యాట్ పట్టాడు. అందిన బంతిని అందినట్లుగా బాదడంలో మేటిగా నిలిచాడు. సబ్-జూనియర్, జూనియర్ స్థాయుల్లో వయసుకు మించిన ప్రతిభ కనబరచడం ద్వారా నేరుగా బిహార్ రంజీజట్టులోకి ప్రవేశించాడు. 14 సంవత్సరాల వయసులోనే రూ.1.10 కోట్ల ఐపీఎల్ కాంట్రాక్టు సాధించిన పిల్లక్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఎడమచేతి వాటం ఓపెనర్‌గా, బంతిని బలంగా, గ్రౌండ్ నలుమూలలకూ బాదగల బ్యాటర్‌గా అనతి కాలంలోనే గుర్తింపు పొందాడు. అండర్ -19 ఆసియా కప్, జూనియర్ (అండర్ -19) ప్రపంచకప్ టోర్నీలలో సత్తాచాటాడు. 2026 ఐపీఎల్ సీజన్ కోసం జైపూర్ ఫ్రాంచైజీ సూర్యవంశీకి రూ. 10 కోట్ల కాంట్రాక్టును అందచేసింది. గత 19 సీజన్ల ఐపీఎల్ చరిత్రలోనే కాదు.. టీ-20 లీగ్‌ల చరిత్రలోనే అతి భారీ (రూ.10 కోట్లు) కాంట్రాక్టు పొందిన పిల్లక్రికెటర్‌గా రికార్డుల్లో చేరాడు.

నాలుగు మ్యాచ్‌ల్లోనే 200 పరుగులు...

పదిహేనవ పుట్టినరోజు జరుపుకొన్న కొద్దిరోజులకే ప్రారంభమైన 2026 సీజన్ పోరులో విశ్వరూపమే ప్రదర్శించాడు. ముంబై ఇండియన్స్, బెంగళూరు రాయల్ చాలెంజర్స్..జట్లు ఏవైనా, జస్ ప్రీత్ బుమ్రా, హార్థిక్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్ వుడ్, ట్రెంట్ బౌల్ట్..బౌలర్ ఎవరన్నది చూడకుండా బౌండరీల జోరు, సిక్సర్ల హోరుతో పరుగుల సునామీ సృష్టించాడు. ప్రస్తుత సీజన్ మొదటి నాలుగుమ్యాచ్‌ల్లో రాజస్థాన్ రాయల్స్ విజయపరంపర కొనసాగించగలిగిందంటే అది కేవలం సూర్యవంశీ దూకుడైన బ్యాటింగే అని చెప్పక తప్పదు.

వరుస విజయాలతో జోరుమీదున్న చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన హైస్కోరింగ్ మ్యాచ్‌లో అతను కేవలం 26 బంతుల్లోనే 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 78 పరుగుల స్కోరుతో మ్యాచ్ విన్నర్‌గా నిలిచాడు. ఆతని ఆటతీరు, తొణుకుబెణుకు లేకుండా ఎదురుదాడికి దిగిన వైనం చూసి అపారఅనుభవం కలిగిన విరాట్ కొహ్లీనే అబ్బురపడిపోయాడు.

22 ఇన్నింగ్స్‌లో 215. 55 స్ట్రయిక్ రేట్..

ప్రస్తుత సీజన్ మొదటి నాలుగు రౌండ్లు ముగిసే వరకూ తన కెరియర్‌లో మొత్తం 22 ఇన్నింగ్స్ ఆడిన సూర్యవంశీ 42.90 సగటు, 215.55స్ట్రయిక్ రేట్‌తో 901 పరుగులు సాధించాడు. ఇందులో మూడేసి శతకాలు, అర్ధశతకాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ ఆడిన మొత్తం 11 ఐపీఎల్ ఇన్నింగ్స్‌లో 41 సగటుతో 452 పరుగులు సాధించాడు. 230 స్ట్రయిక్ రేట్ సైతం ఓ శతకం, 3 అర్ధశతకాలు సాధించాడు. 2019 సీజన్ మొదటి నాలుగుమ్యాచ్‌ల్లోనే రెండు అర్ధశతకాలు సహా 200 పరుగులతో ఆరెంజ్ క్యాప్ కైవసం చేసుకొన్నాడు.

సచిన్ రికార్డుకు సూర్యవంశీ గురి...

భారత సీనియర్ జట్టులో చోటు కోసం వైభవ్ సూర్యవంశీ ఎదురు చూస్తున్నాడు. 16 ఏళ్ల వయసులో భారతజట్టులో చోటు సంపాదించిన మాస్టర్ సచిన్ టెండుల్కర్ పేరుతో ఉన్న అత్యంత పిన్నవయస్కుడైన భారత క్రికెటర్ రికార్డును సూర్యవంశీ తెరమరుగు చేసే అవకాశం ఉంది. జింబాబ్వేతో త్వరలో జరిగే టీ-20 సిరీస్‌లో తలపడే భారతజట్టులో సూర్యవంశీకి చోటు కల్పించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అదే జరిగితే కేవలం 15 సంవత్సరాల వయసులోనే భారత సీనియర్ జట్టులో చేరిన తొలి ఆటగాడిగా సూర్యవంశీ సరికొత్త రికార్డు నెలకొల్పగలుగుతాడు. ఐపీఎల్ ప్రస్తుత సీజన్ మిగిలిన రౌండ్ల పోటీలలోనూ సూర్యవంశీ ఇదే జోరు కొనసాగించగలిగితే రాజస్థాన్ రాయల్స్ రెండోసారి విజేతగా నిలవడం ఏమంత కష్టం కాబోదు.

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

వికారాబాద్: ఏప్రిల్ 8న జరిగిన ఎన్నెపల్లిబస్తీ హిందూసమ్మేళనంలో శ్రీశ్రీశ్రీ స్వామిప్రథమేశానంద, క్షేత్రప్రచారక్ భరత్‌కుమార్, రాష్ట్రీయ సేవికాసమితి తెలంగాణ ప్రాంత సహకార్యవాహిక భాస్కరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో 2758మంది (పురుషులు 502,మహిళలు1256) హిందు బంధువులు హాజరయ్యారు.

తాండూరు : ఏప్రిల్ 5న తాండూరులోని సాయిపూర్ బస్తీ హిందూసమ్మేళనంలో ప్రసంగిస్తున్నవారు ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేశ్. ఈ కార్యక్రమంలో వివేకానంద సామాజిక సేవాసంస్థ ప్రచారకులు పూజ్యశ్రీ కృష్ణస్వామి, విశ్వహిందూపరిషత్ అనంతగిరి జిల్లా కార్యదర్శి తూర్పుశ్రీలతా రెడ్డి పాల్గొన్నారు. ఇందులో 3291మంది (పురుషులు 1704, మహిళలు1587) హిందు బంధువులు హాజరయ్యారు.

ఇందూరు : సుభాష్‌నగర్ బస్తీ హిందూసమ్మేళనం ఏప్రిల్ 4న జరిగింది. ఈ సమ్మేళనంలో వనవాసి కల్యాణాశ్రమం దక్షిణమధ్యక్షేత్ర సంఘటన కార్యదర్శి తాడేపల్లి శివరామకృష్ణ, సోమయప్ప స్వామిజీ ప్రసంగించారు.

తిరుపతి : ఏప్రిల్ 12న తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో జరిగిన 'వైభవం భారతం' కార్యక్రమంలో అఖిల భారతీయ ధర్మజాగరణ సహ సంయోజక్ శ్యాంకుమార్ ప్రసంగించారు. ఈ సమావేశంలో జిల్లా సహసంఘచాలక్ డాక్టర్ దత్తాత్రేయ, నగర సంఘచాలక్ బాలకృష్ణారెడ్డి తదితరులతోపాటు 525 మంది పురప్రముఖులు పాల్గొన్నారు.

నెల్లూరు : సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏప్రిల్ 12న నెల్లూరు నగర పురవీధులగుండా బాల స్వయంసేవకుల పథసంచలన్ కనులవీందుగా జరిగింది. ఈ సంచలన్‌లో 112 మంది పాల్గొన్నారు.



భాగ్యనగర్ : దిల్‌సుఖ్‌నగర్ భాగ్ బడంగపేట బస్తీ హిందూ సమ్మేళనం ఏప్రిల్ 12న జరిగింది. ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథి శ్రీ గురుదత్త గీతాజ్ఞాన పీఠం శ్రీశ్రీశ్రీ జగద్గురు కళ గోపాలస్వామి మహారాజ్, విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ అధికారప్రతినిధి డాక్టర్ రావినూతల శశిధర్, గో సంరక్షకురాలు శ్రీశ్రీశ్రీ శివపార్వతి మాతాజీ పాల్గొన్నారు. ఇందులో 2300 మంది హిందు బంధువులు హాజరయ్యారు.

రాజు తెలివి! | కథ

రాజు తెలివైన కుర్రాడు. ఒకరోజు సెలయేటి దగ్గర నడుస్తూ వెళ్తున్నాడు. హఠాత్తుగా అతనికో గొంతు వినిపించింది. అది పక్కనే ఉన్న చెట్టు కింద నుంచి వస్తోందని గమనించాడు.

అక్కడికి వెళ్లి చూస్తే ఒక సీసా కనిపించింది. ఆ సీసాలో ఒక చిన్న జీవి ఉంది. మూత తీసి తనను విడిపించమని ఆ జీవి రాజును అర్థించింది. ఆ చిన్న జీవిపై ఏ మాత్రం అనుమానం రాని రాజు సీసామూత తీశాడు. వెంటనే అందులో నుంచి దట్టమైన పొగ, మధ్య నుంచి ఒక భయంకరమైన భూతం బయటకు వచ్చింది. దానిని చూసి రాజు భయంతో "ఎవరు నువ్వు?" అని అడిగాడు. "నేను భూతాన్ని. ఒక మంత్రగాడు నన్ను ఈ సీసాలో బంధించాడు. నేనిప్పుడు స్వేచ్ఛ ఉన్నాను. నిన్ను తినేస్తాను" అని పెద్దగా అరిచింది ఆ భూతం. తెలివైన రాజు, "నేను నిన్ను నమ్మను. ఇంత పెద్దగా ఉన్నావు, నువ్వు ఈ చిన్న సీసాలో ఎలా ప్రవేశించావు?" అని అడిగాడు. దానికి ఆ భూతం "ఎందుకు ప్రవేశించలేను. కావాలంటే చూపిస్తాను" అంటూ సీసాలోకి ప్రవేశించింది.

ఏ మాత్రం ఆలస్యం చెయకుండా రాజు వెంటనే ఆ సీసా మూత బిగించేశాడు. అది చూసిన భూతం "దయచేసి నన్ను విముక్తుడిని చేయి. నేను నీకు ఏ మాత్రం హాని చేయను" అని బతిమాలసాగింది.

"నేను నిన్ను ఎలా నమ్ముతాను? నిన్ను బయటకు వదిలిన వెంటనే నన్నే తినాలని అనుకున్నావు" అన్నాడు రాజు. "నేను నీకు అపకారం చెయ్యను. అంతేకాకుండా నీకొక అద్భుతమైన మంత్రదండం కూడా ఇస్తాను. దానిని ముట్టుకున్న వెంటనే రోగాలు మాయమైపోతాయి. హాయిగా ఆరోగ్యంగా ఉంటారు. అలాగే ముందుగా నువ్వు ఏ వస్తువును తాకితే అది బంగారంగా మారుతుంది" అని చెప్పింది, భూతం. దాని మాటలు నమ్మిన రాజు భూతాన్ని సీసాలో నుంచి విడిపించాడు. భూతం ఇచ్చిన అద్భుతమైన మంత్రదండం సహాయంతో.. అది చెప్పిన సంగతి కూడా గుర్తుంచుకుని మరి దేనినీ ముట్టుకోకుండా నేరుగా వెళ్లి పెద్ద చెట్టును తాకాడు. అది బంగారంగా మారింది. అనతి కాలంలోనే సంపన్నుడయ్యాడు రాజు. ★

మంచిమాట

కత్తి చేసే గాయం కన్నా, మాట చేసే గాయానికి లోతు ఎక్కువ.

మెదడుకు మేత

ఆకాశాన వేలాడే
వెన్నముద్దలు.. ఏమిటవి?

ర్లుంర్ల ర్ఘఱ్లె : ఱుఘ్లుజ

పద్యం

శ్రీగల భాగ్యశాలిగడజేరగవత్తురు తారుదారె దూ
రాగమన ప్రయాసమున కాదట నోర్చియునైన నిల్వ ను
ద్యోగముచేసి; రత్ననిలయుండని కాదె సమస్త
వాహినుల్
సాగరు జేరుటెల్ల ముని సన్నుత సద్గురుమూర్తి భాస్కరా!

భావం : సముద్రం రత్నాలకు నిలయం కాబట్టే సమస్త నదులు ఎన్నో ప్రయాసలకు ఓర్చి ఎంతో దూరం నుంచి వచ్చి దానిని చేరతాయి. అలాగే సంపన్నుల వద్దకు జనులు చుట్టాల మాదిరిగా వస్తారు. ధనం లేనివారిని పట్టించుకోరు.

శ్లోకం

సుజీర్ణమన్నం సువిచక్షణ స్సుతః
సుశాసితా స్త్రీ నృపతిః సుసేవితః
సుచింత్య చోక్తం సు విచార్య యత్ కృతం
సుదీర్ఘకాలేపి నయాతి విక్రియాం

భావం : బాగా జీర్ణమైన ఆహారం, విచక్షణా జ్ఞానం కల కుమారుడు, మంచి కుటుంబానికి చెందిన స్త్రీ, బాగా సేవలందుకునే రాజు, బాగా ఆలోచించి పలికిన మాట, ముందు వెనుకలు గమనించి చేసే పనులు-ఎన్నటికి చెడిపోవు.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

భాస్కరాచార్య	ఆర్యభట్టీయం
బ్రహ్మగుప్త	గణితసార సంగ్రహం
ఆర్యభట్ట	సిద్ధాంత శిరోమణి
మహావీరాచార్య	బృహత్ సంహిత
వరాహమిహిరుడు	బ్రహ్మస్ఫుట సిద్ధాంతం

ఖ్లుంర్ల ఖ్లుఁడె
– ర్ఘర్ఘుఱ్ఘుఱ్ఘుఱ్ఘుర్ల ఁంర్ల్ఘుంర్ల ర్ఘుర్లుర్ఘుర్ఘు
– ర్ఘిఱుఱ్ఘిర్ఘుర్ల ఁంర్ఘుర్ఘిర్ఘుర్ఘి–ర్ఘిర్ఘుర్ఘి
ఁంర్ఘుంర్ఘి ర్ఘుర్ల్ఘుర్ఘి–ర్ల్ఘుర్ఘుర్ఘి ఁర్ఘుర్ల్ఘుర్ఘి
ర్ఘుంర్ఘిర్ఘి–ర్ఘిఱుఱ్ఘిర్ఘుఱ్ఘి : ఱుఘ్లుజ్ఘుర్ల

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు

బ్రహ్మగుప్తుడు

(సా.శ. 598-668)

ప్రాచీన భారతీయ గణితవేత్త, ఖగోళవేత్త. గణిత, ఖగోళ శాస్త్రాలకు చెందిన అనేక రచనలు చేసాడు. వాటిల్లో ప్రముఖమైనది బ్రాహ్మస్ఫుట సిద్ధాంతం. సున్నాని ఒక సంఖ్యగా వాడిన మొట్టమొదటి శాస్త్రవేత్త. సున్నాని గణించడానికి నియమాలని నిర్దేశించారు. రెండు రుణసంఖ్యల గుణకారం ధనాత్మకం అవుతుందని ఆధునిక గణితం చెప్పుకుంటున్న నియమం మొదటగా కనిపించేది, బ్రాహ్మస్ఫుట సిద్ధాంతంలోనే.

జనరల్ నాలెడ్జ్

1. రాజా రవివర్మ ఏ రంగానికి చెందిన ప్రముఖ వ్యక్తి?
2. SEBIని విస్తరించండి?
3. భారత సైన్యం నూతన వైస్ చీఫ్‌గా ఎవరు బాధ్యతలు స్వీకరించారు?

సమాధానాలు : 1. చిత్రకళ; 2. Securities and Exchange Board of India 3. లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్.

భక్తాగ్రేసరులు

గంగాబాయి

ఆర్కాట్ సంస్థానాధీశుడు రాజా నారాయణరావు కుమార్తె గంగాబాయి. అతి చిన్నతనంలోనే సంస్కృతం అభ్యసించి ఏడవ ఏటనే 'లఘు కౌముది' అనే వ్యాకరణ గ్రంథాన్ని మథించి, 'రఘువంశం' లాంటి కావ్యాలను పఠించారు. యుక్త వయస్సు నాటికి ఆధ్యాత్మిక చింతన మొదలైంది. రాకుమారి అయినప్పటికీ అంతఃపుర విలాసాల కంటే తపోమయ జీవితం పట్ల ఆసక్తి పెరిగింది. ఒకసారి అడవికి వెళ్లి 41 రోజులు పంచాగ్ని తపస్సు చేసారు. తండ్రి మరణానంతరం సంస్థానాన్ని చాకచక్యంగా పాలిస్తూ, ఆధ్యాత్మికవేత్తగా, పాలనాదక్షురాలిగా మన్ననలు అందుకున్నారు. వీరనారి ఝాన్సీలక్ష్మీ బాయి సాగించిన యుద్ధాలలో పాలు పంచుకున్నారు. ఆమె కార్యకుశలతకు భీతిల్లిన ఆంగ్లేయులు ఆమెను తిరుచిరాపల్లి దుర్గంలో బంధించారు. విడుదల అనంతరం గంగాబాయి నైమిశారణ్యంలో తపస్సు చేస్తూ, అక్కడ గౌరీశంకర ఆలయం నిర్మించారు. నేపాల్‌లో గంగామాత మందిరం నిర్మించి అక్కడ కొంత కాలం గడిపారు. హిందూ ధర్మం, నడవడి, నైతిక విలువలు, దేశభక్తి, స్త్రీ ధర్మం ప్రధానాంశాలుగా కలకత్తాలో 'మహాకాళి పాఠశాల' నెలకొల్పారు. స్వామి వివేకానంద తొలి విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే గంగాబాయి ఆహ్వానం మేరకు పాఠశాలను సందర్శించారు. ★

వారఫలాలు

20-26 ఏప్రిల్ 2026

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ముఖ్యమైన కార్యక్రమాలలో స్వల్ప ఆటంకాలు. ఆస్తి వివాదాలు కొంత చికాకు పరుస్తాయి. ఆదాయం కొంత తగ్గి అప్పులు చేస్తారు. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపారులకు సామాన్య లాభాలు ఉంటాయి. ఉద్యోగులకు విధి నిర్వహణలో ఒత్తిడులు పెరుగుతాయి. కళాకారులు, పరిశోధకులు, రాజకీయవేత్తలకు గందరగోళంగా ఉంటుంది. 23,24 తేదీల్లో విందులు, వినోదాలు. భూలాభాలు. వాహనసౌఖ్యం. రాఘవేంద్ర స్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

రాబడి ఆశించినంతగా ఉంటుంది. సన్నిహితులు, సోదరుల సూచనలు పాటిస్తారు. కొన్ని వివాదాలు పరిష్కారమవుతాయి. కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు ఆశించినంతగా లాభాలు దక్కుతాయి. ఉద్యోగులకు ఒక కీలక సమాచారం అందుతుంది. కళాకారులు, రాజకీయవేత్తలకు సంతోషకరమైన సమాచారం. 25,26 తేదీల్లో దూరప్రయాణాలు. కుటుంబంలో సమస్యలు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఆదాయం కొంత పెరిగి అవసరాలు తీరతాయి. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. విద్యార్థులకు శుభవార్తలు అందు తాయి. వాహనాలు, ఆభరణాలు కొంటారు. ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారులకు లాభాలు, పెట్టుబడులు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగులు విధుల్లో ప్రశంసలు. రాజకీయ వేత్తలు, కళాకారులకు విశేష ఆదరణ. 20,21 తేదీల్లో వివాదాలు. గణపతి స్తోత్రాలు పఠించండి.



కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

విద్యార్థులకు అనూహ్యమైన అవకాశాలు. బంధువులతో ఉత్తరప్రత్యుత్తరాలు కొనసాగిస్తారు. రాబడి మరింత పెరుగుతుంది. కాంట్రాక్టర్లకు మరింతగా లాభసాటిగా ఉంటుంది. గృహ నిర్మాణ యత్నాలు కలసివస్తాయి. ఉద్యోగులకు విధుల్లో అవాంతరాలు తొలగుతాయి. రచయితలు, పారిశ్రామికవేత్తలకు ఆకస్మిక విదేశీయానం. 24,25 తేదీల్లో శారీరక రుగ్మతలు. స్నేహితులతో తగాదాలు. హనుమాన్ ఛాలీసా పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

రాబడి మరింత సంతృప్తినిస్తుంది. కొన్ని సమస్యల నుంచి గట్టెక్కుతారు. విద్యార్థులు ప్రతిభ చాటుకుంటారు. వాహనాలు, ఆభరణాలు కొంటారు. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారులు కొత్త పెట్టుబడులు అందుకుంటారు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు. రచయితలు, పారిశ్రామికవేత్తలకు సమస్యల నుంచి విముక్తి. 23,24 తేదీల్లో ఒత్తిళ్లు. మానసిక అశాంతి. కుటుంబసమస్యలు. శ్రీరారక్షాస్తోత్రాలు పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ప్రముఖులతో పరిచయాలు. ఆస్తి వివాదాలు కొలిక్కి తెస్తారు. వాహనాలు కొంటారు. ప్రత్యర్థులను ఆకట్టుకుంటారు. వ్యాపారులు అనుకున్న లాభాలు అర్జిస్తారు. ఉద్యోగులకు విధి నిర్వహణ ప్రశాంతంగా సాగిపోతుంది. రచయితలు, కళాకారులు, రాజకీయ వేత్తలకు అంచనాలు నిజమవుతాయి. 21,22 తేదీల్లో శారీరక రుగ్మతలు. స్నేహితులతో కలహాలు. కనకధారాస్తోత్రాలు పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

చిత్రమైన సంఘటనలు ఎదురవుతాయి. అనుకున్న కార్యక్రమాలలో విజయం. ఇంటి నిర్మాణాలు చేపడతారు. శుభకార్యాలకు డబ్బు ఖర్చు చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులకు భాగస్వాములతో వివాదాలు తీరతాయి. ఉద్యోగులకు ప్రమోషన్లు. రచయితలు, క్రీడాకారులు, కళాకారులకు పురస్కారాలు. 20,21 తేదీల్లో వృథా ఖర్చులు. అంగారక స్తోత్రాలు పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ప్రత్యర్థులు స్నేహితులుగా మారతారు. ఆస్తి వివాదాల నుంచి గట్టెక్కుతారు. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. పాత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు. వ్యాపారులకు లాభాలు ఉత్సాహపరుస్తాయి. రచయితలు, పరిశోధకులు, కళాకారులకు పురస్కారాలు అందుతాయి. 23,24 తేదీల్లో అనుకోని ఖర్చులు. మానసిక ఆందోళన. శివాష్టకం పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

సకాలంలో వ్యవహారాలు చక్కదిద్దుతారు. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో మరింత ఉత్సాహంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉద్యోగలాభం. ఉద్యోగులు అనుకున్న హోదాలు పొందుతారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు ఆహ్వానాలు రాగలవు. 25,26 తేదీల్లో వృథా ఖర్చులు. సోదరులతో కలహాలు. ఆదిత్య హృదయం పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

కుటుంబంలో ఆదరణ పెరుగుతుంది. సన్నిహితులతో వివాదాలు సర్దుబాటు కాగలవు. విద్యార్థుల యత్నాలలో పురోగతి. వ్యాపారులు కొత్త పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు మరింత గుర్తింపు లభిస్తుంది. పరిశోధకులు, క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలకు ఆకస్మిక విదేశీ పర్యటనలు. 21,22 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు, శారీరక రుగ్మతలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకుంటారు. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు మరింతగా లాభాలు. ఉద్యోగుల సేవలకు తగిన గుర్తింపు రాగలదు. రాజకీయవేత్తలు, రచయితలకు ఊహించని ఆహ్వానాలు. 20,21 తేదీల్లో శారీరక రుగ్మతలు. బంధువిరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. వేంకటేశ్వరస్వామి స్తోత్రాలు పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆకస్మిక ధనలాభాలు కలుగుతాయి. అనుకున్న కార్యక్రమాలు సకాలంలో పూర్తి. కొత్త వ్యక్తులతో పరిచయాలు సంతోషం కలిగిస్తాయి. సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. కాంట్రాక్టర్లకు కొత్త అవకాశాలు. వ్యాపారుల శ్రమ ఫలిస్తుంది, లాభాలు అందుతాయి. ఉద్యోగులకు ప్రమోషన్లు దక్కవచ్చు. రచయితలు, క్రీడాకారులు, కళాకారులకు సత్కారాలు. 23,24 తేదీల్లో అనుకోని ఖర్చులు. మానసిక అశాంతి. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

పదరసం-560



ఆధారాలు

అడ్డం

1. వనిత....ఒక సాహిత్య ప్రక్రియ (3)
3. ఆలోచన, అంచనా (2)
5. మజ్జిగకు పూర్వ రూపం (3)
7. కోట, దుర్గం (2)
8. రాత్రి, తెలుగు సంవత్సరం (3)
9. శిఖరం...దిశ మారింది (3)
10. సత్యవంతుని సతి (3)
12. సర్వాలే...పర్యాయపదం (3)
13. పశ్చిమం నుంచి ప్రవహించేది (2)
14. సఖులు... (3)
15. వదిన భర్త (2)
16. నాటి సింహళం. నేటి... (3)
18. నడిచే యుగం...తారుమారు (2)
19. ఇందులో 'బాలజాగృతి' నిర్వహణ కర్త (4)
21. నిర్మలమైన (3)
24. లోకం, జగం (3)
25. సప్తస్వరాల్లో వరుసగా ఐదు (5)
28. స్తుతి, కీర్తి (3)
29. దిక్కు, గమనం (2)
30. లెక్కలశాస్త్రం (3)
31. పందెం (2)
32. ప్రజలు.. (2)

నిలువు

1. నవ్వు, హాసం (3)
2. వేగం (2)
3. ఒక అప్సరస (3)
4. విష్ణువు (2)
5. పేదవాని కోపం దీనికి చేటట (3)
6. రహస్యం, దాపరికం (2)
8. కొమ్మలు, విభాగాలు (3)
9. వర్ణాలు (3)
10. తమిళ అన్నం (2)
11. హరుడి ఆయుధం (3)
12. రుచిని చెప్పేది, జిహ్వ (3)
13. కవిత్రయంలో మొదటి వాడు (3)
14. స్నేహం, మైత్రి (3)
15. అగ్ని, కృత్తికా నక్షత్రం (3)
16. మహాప్రస్థానం కర్త (2)
17. కరవాలం (2)
20. నగరం, అంతఃపురం (3)
21. కందకం (3)
22. బుద్ధి, మనసు (2)
23. మణితో స్త్రీ (3)
24. తగాదా, గొడవ (3)
25. పతివ్రత, భార్య (2)
26. ఆకాశం (3)
27. గాలిపటం (3)
29. సమూహం (2)

పదరసం - 559 సమాధానాలు

1 హ	2 రి	వి	3 ల్లు		4 ఉ	5 ర	గం		6 పా
	వా		7	8 ల		జు		9 తా	వు
10 కు	జు	డు		వు		11 తం	12 గే	డు	
శ			13 అ	డు	14 సు		లి		15 వె
	16 మే		ప్ప		17 గా	రె		18 క	న్నె
19 మీ	నా	ఖి		20 మం	త్రి		21 వి	మ	ల
రు			22 వ్య	థ		23 ప	ది	లం	
	24 క	ల	వ	రం		25 గ	య		26 చి
27 చ	ల్ల		సా		28 మొ	ర		29 స	త్రం
30 వి	లు		యం		క్క		31 వి	రి	వి

'క్షణం', 'గూఢచారి', 'మేజర్', 'హిట్ 2' వంటి విజయవంతమైన సినిమాలు చేసిన అడివి శేష్... తాజా చిత్రం 'డెకాయిట్' ఏప్రిల్ 10న విడుదలైంది. నాలుగేళ్ల విరామం తర్వాత ఆతని మూవీ రావడం, దానిని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మించడతో సహజంగానే అంచనాలు పెరిగాయి. అయితే... విడుదలకు ముందు మేకర్స్ క్రియేట్ చేసిన హైప్... ఓపెనింగ్స్‌కు ఓ మేరకు ఉపయోగపడి ఉండొచ్చు కానీ అడివి శేష్ గత చిత్రాలకు దీటుగా 'డెకాయిట్' నిలువలేక పోయింది.

నిరాశపర్చిన 'డెకాయిట్'

రొటీన్ కథలను జనాలు ఇష్టపడటం లేదన్నది సినిమా వాళ్లు చెప్పే రొటీన్ మాట. అయితే పాత కథను కూడా కొత్తగా చూపించిన సందర్భాలలో ప్రేక్షకులు వాటిని ఆదరించారు. అలానే కాస్తంత కొత్తదనం ఉన్న కథలను కూడా సరైన రీతిలో ప్రెజెంట్ చేసినప్పుడూ వాటినీ ఎంకరేజ్ చేశారు. అయితే 'డెకాయిట్' కథలోనూ, కథనంలోనూ చెప్పుకోదగ్గ కొత్తదనం కొరవడింది. దాంతో అడివి శేష్ మూవీ ఇలా ఉందేమిటీ? అని చాలామంది పెదవి విరవడమే థియేటర్లలో కనిపించింది.

ఇంతకూ 'డెకాయిట్' కథేమిటంటే... హరి (అడివి శేష్) ఓ అనాథ. బాగా డబ్బున్న సరస్వతి ఉర్ఫ్ జూలియట్ (మృణాళ్ ఠాకూర్) ను ప్రేమిస్తాడు. ఆమె కూడా పెద్దల అంగీకారంతో హరిని పెళ్లి చేసుకోవాలని అనుకుంటుంది. ఇంతలో హరి కులానికే చెందిన అతని చెల్లిలాంటి అమ్మాయిని హీరోయిన్ అన్న, అతని స్నేహితులు సామూహిక మానభంగం చేస్తారు. దాన్ని చూసి తట్టు కోలేక హరి.. హీరోయిన్ అన్నయ్యను చంపేస్తాడు. సరస్వతి చెప్పిన సాక్ష్యంతో హరికి కఠిన కారాగార శిక్షపడు తుంది. హరి జైలు జీవితాన్ని గడుపుతుండగానే.. సరస్వతి పెళ్లి చేసుకుని, ఓ పాపకు జన్మనిస్తుంది. ఇలా కొన్నేళ్లు గడిచిపోయిన తర్వాత హరి జైలు నుండి తప్పించు కొంటాడు. దుబాయ్ వెళ్లి కొత్త జీవితం ప్రారంభించ డానికి ముందు... తన మాజీ ప్రియురాలు సరస్వతి మీద పగ తీర్చుకోవాలని అనుకుంటాడు. అందు కోసం ఆమెను వెతుక్కుంటూ ఇంటికి వెళ్లిన హరి ఆమె ఉన్న దుర్భరస్థితిని చూసి చలించిపోతాడు. తాను చేయాలనుకున్న దోపిడిలో ఆమెనూ భాగ స్వామినిచేసి, ఆర్థికంగా సాయం చేయాలని భావిస్తాడు. మాజీ ప్రియురాలిపై పగ తీర్చుకోవాలని అనుకున్న హరి జీవితం ఎలాంటి మలుపు తిరిగింది? సరస్వతి జీవితం ఊహించని విధంగా మారిపోవడానికి కారణం ఏమిటీ? మనసు మార్చుకున్న హరి తిరిగి సరస్వతిని కష్టాల నుంచి గట్టెక్కించగలిగాడా? అనే ప్రశ్నలకు సమాధానం మిగతా సినిమా.

సహజంగా అడివి శేష్ తన చిత్రాల రూపకల్ప నలో బాగానే ఇన్వాల్వ్ అవుతాడు. కథ దశ నుంచి అది తెరకెక్కే వరకూ తన వంతుగా మెరుగులు దిద్దడానికి ప్రయత్నిస్తుంటాడు. ఈ సినిమా కథ, కథనం, రచనలో అతని హస్తం కూడా ఉంది. గతంలో శేష్ సినిమాలకు సినిమాటోగ్రాఫర్‌గా చేసిన షానీల్ డియో ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. నిజం చెప్పాలంటే ఈ కథలో కొత్తదనం లేదు. అయితే ప్రతి సన్నివేశానికీ బ్యాక్ ఎండ్ స్టోరీని తెలియచేస్తూ... సాగిన కథనం కొంతలో కొత్త ఆసక్తికరంగా ఉంది. కానీ అది కూడా ఒకానొక స్టేజ్‌కు వచ్చే సరికీ విసుగు కలిగిస్తుంది. హీరో, హీరోయిన్ల క్యారెక్టరైజేషనే కాదు... మిగిలిన పాత్రల క్యారెక్టరైజేషన్ కూడా దర్శకుడు బలంగా రాసుకోలేక పోయాడు. దాంతో ఏ సన్నివేశమూ గ్రిప్పింగ్‌గా అనిపించదు. పైగా ఈ కథ కరోనా సెకండ్ స్టేజ్‌కు సంబంధించింది. దాంతో అవుట్ డేటెడ్‌గా అనిపి స్తుంది. ఒకవైపు మనస్పర్థల కారణంగా విడిపోయిన జంట, మరోవైపు కార్పొరేట్ హాస్పిటల్స్ దాష్టీకం, ఇంకోవైపు పారిపోయిన ఖైదీని వేటాడే పోలీసు బృందం... ఈ అంశాల చుట్టూనే కథంతా తిరుగు తుంది. తీరా చూస్తే... కొండను తవ్వి ఎలుకను పట్టిన చందాన సినిమా ముగుస్తుంది.

నటీనటుల విషయానికి వస్తే... అడివి శేష్ తన పాత్రకు సంపూర్ణ న్యాయం చేశాడు. తన ప్రతి సినిమాలానే దీని కోసమూ మేకోవర్ అయ్యాడు. మృణాల్ ఠాకూర్ సైతం ఎంతో కష్టపడి నటించింది. నిజానికి ఇది శ్రుతీహాసన్ చేయాల్సిన పాత్ర. ఆమె తప్పుకోవడంతో మృణాల్ ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చి చేరింది. అయితే వీరిద్దరి కష్టానికి తగ్గ ఫలితం మాత్రం దక్కలేదు. మరో కీలక పాత్రను ప్రకాశ్ రాజ్ చేశాడు. అతన్నీ సరిగా ఉపయోగించుకోలేదు. బాలీవుడ్ నటీనటులు జైన్ మారీ ఖాన్, అనురాగ్ కశ్యప్ ఈ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. అయ్యప్పమాల వేసుకున్న పోలీస్ అధికారిగా అనురాగ్ కశ్యప్ చేశాడు కానీ ఆ పాత్రను సరైన రీతిలో దర్శకుడు తీర్చిదిద్దలేదు. అలానే జైన్ మారీ ఖాన్ పాత్ర కూడా ఏమంత గొప్పగా లేదు. ఈ మాత్రం దానికి ఉత్తరాది నుంచి తీసుకు రావాలా? అనే సందేహం కలగక మానదు. అయితే ఈ సినిమాను హిందీలోనూ తీయడం వల్ల... వీళ్లను తీసుకున్నారని భావించాలి. నాగార్జున 'హలో బ్రదర్' మూవీలోని 'కన్నెపిట్టరో... కన్నుకొట్టరో' సాంగ్‌ను రీమిక్స్ చేశారు కానీ దాని ప్లేస్ మెంట్ సరిగాలేదు. ప్రథమార్ధంలోని స్పెషల్ సాంగ్‌లో గాయని జోనితా గాంధీ నర్తించింది. అదే పాటలో భోజ్‌పూరి నటుడు పవన్ సింగ్ గెస్ట్ అప్పీయరెన్స్ ఇచ్చాడు. మిగిలిన పాత్రలను కామాక్షి భాస్కర్ల, సునీల్, అతుల్ కులకర్ణి, జరీనా వాహెబ్, ఝాన్సీ, వైభవ్ తత్త్వవాది, సునైనా, వంశీ ఆలూర్, బేబీ అనమ్ కౌర్, రైటర్ అబ్బూరి రవి తదితరులు ఇందులో ఇతర ప్రధాన పాత్రలు చేశారు. అయితే వీరెవరినీ దర్శకుడు పూర్తి స్థాయిలో వినియోగించుకోలేదు. సాంకేతిక నిపుణులలో చెప్పుకోదగ్గది నేపథ్య సంగీతం అందించిన జ్ఞానీ గురించే. ప్రతి సన్నివేశాన్ని తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో పైకి లేపాడు. సినిమాటోగ్రఫీ కూడా బాగానే ఉంది. నిర్మాతలు సుప్రియా, సునీల్ నారంగ్ రాజీ పడకుండా ఈ సినిమా కోసం ఖర్చు పెట్టారు కానీ దానికి తగ్గ ప్రతిఫలం కమర్షియల్‌గా దక్కడం కష్టమే.

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.80/-

వెల : ₹.60/-

వెల : ₹.270/-

వెల : ₹.80/-



వెల : ₹.54/-

వెల : ₹.800/900 : 999/1200



వెల : ₹.250/-

వెల : ₹.130/-

వెల : ₹.200/-



వెల:₹.999/- సెట్



వెల:₹.450/-



వెల :₹.699/-



వెల : ₹.400/-



వెల : ₹.145/-

పై పుస్తకములకు మరియు కొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి..

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠి, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ – 2. 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 27

GPRCH

G. PULLA REDDY DENTAL COLLEGE & HOSPITAL

(Sponsored & Managed by GUNAMPALLI PULLA REDDY CHARITIES TRUST)

Recognized by Dental Council of India & Govt. of India
Affiliated to Dr. N.T.R. University of Health Sciences, A.P.
Accredited by NAAC-B+ Grade of UGC

D.No. 4-181/2, G.P.R.Nagar, Nandyal Road, Kurnool - 518 007.
Ph: 08518 - 274074, 273360 & Fax No. 08518 - 273360

- The college offers under Graduation (BDS) & Post Graduation Programmes

Annual Intake in Post Graduation :

Dept. of Orthodontics and Dentofacial Orthopaedics : 3
Dept. of Conservative Dentistry & Endodontics : 6
Dept. of Prosthodontics and Crown & Bridge : 3
Dept. of Periodontology : 3
Dept. of Oral Pathology & Microbiology : 3
Dept. of Oral Medicine and Radiology : 2
Dept. of Pediatric & Preventive Dentistry : 3

- Highly experienced full time faculty
- Well equipped ultra modern sophisticated laboratories
- Separate Hostel Blocks for Boys & Girls

Sri P. SUBBA REDDY
Chairman / Secretary
G. Pulla Reddy Educational Institutions

Dr. Y. MURALIDHAR REDDY
Principal
G. Pulla Reddy Dental College & Hospital